అక్షర విజేత
Email: vijethatelugudaily@gmail.com
రిపోర్టర్స్ కావలెను
కరీంనగర్ జిల్లాలో : కరీంనగర్ కలెక్టరేట్, కరీంనగర్ క్రైం, కరీంనగర్ సిటీ, శాతవాహన యూనివర్సిటీ, కరీంనగర్ రూరల్, కొత్తపల్లి, గంగధర, చొప్పదండి, ఇల్లందకుంట, జమ్మికుంట టౌన్, జమ్మికుంట రూరల్, సైదాపూర్,
సిరిసిల్ల జిల్లాలో : సిరిసిల్ల, సిరిసిల్ల టౌన్, సిరిసిల్ల రూరల్, సిరిసిల్ల కలెక్టరేట్, సిరిసిల్ల క్రైం, తంగళ్ళపల్లి, గంభీర్‌రావుపేట, ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి, బోయిన్‌పల్లి,
పెద్దపల్లి జిల్లాలో : పెద్దపల్లి క్రైం, ఎలిగేడు, కమాన్‌పూర్, యైటిన్‌క్లయిన్‌కాలనీ, మంథని టౌన్, మంథని రూరల్, గోదావరిఖని, గోదావరిఖని టౌన్, గోదావరిఖని క్రైం, గోదావరిఖని రూరల్,
జగిత్యాల జిల్లాలో : జగిత్యాల రూరల్, జగిత్యాల క్రైం, ధర్మపురి రూరల్, బుగ్గారం, వెల్గటూర్, మెట్‌పల్లి టౌన్, మేడిపల్లి,
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885



తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక



B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231



హైదరాబాద్ సంపుటి:05 సంచిక :71 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజీలు : 12, వెల. 6రూ/ సోమవారం- 03 - నవంబర్- 2025


## హైడ్రాపై మాజీ మంత్రి కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు



పేదోళ్ల ఇండ్లు తప్ప పెద్దోళ్ల భవంతులు కూల్చే ధైర్యం లేదన్న కేటీఆర్

పెద్దలకో న్యాయం పేదోళ్లకో న్యాయమని ఆరోపణ

పదేళ్ల కేసీఆర్ పాలనలో నిర్మాణాలు.. కాంగ్రెస్ పాలనలో కూల్చివేతలు

కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకో న్యాయం, పెద్దోళ్లకో న్యాయమనే రీతిలో పని చేస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ఆరోపించారు. ప్రభుత్వ భూముల పరిరక్షణ పేరుతో మిగతా..2లో

# ప్రతిష్ఠాత్మక పోరు

## : జూబ్లీహిల్స్‌లో విజయం కోసం సీఎం రేవంత్ రెడ్డి యుద్ధ వ్యూహం

- జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర ఉద్రిక్తతను పెంచుతోంది.
- గెలుపు కోసం మూడు పార్టీలు పోటీ పడుతున్న నేపథ్యంలో, సీఎం రేవంత్ రెడ్డి స్పెషల్ ఫోకస్ పెట్టారు.
- సీఎం క్యాంపు కార్యాలయంలో మంత్రులు, ఇన్‌చార్జిలతో లంచ్ మీట్ అనంతరం సమీక్ష నిర్వహించారు.
- ఎట్టి పరిస్థితుల్లోనూ ఈ స్థానాన్ని గెలిచి తీరాల్సిందేనని నేతలకు స్పష్టం చేశారు.

2లో



ప్రస్తుత తెలంగాణ రాజకీయాల్లో అత్యంత వేడిగా మారిన అంశం ఏదైనా ఉందంటే అది నిస్సందేహంగా జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక. ఈ స్థానం రాష్ట్రంలో అధికార పార్టీకి, ప్రతిపక్షాలకు ప్రతిష్ఠాత్మక పరీక్షగా మారింది. ముఖ్యంగా, మూడు ప్రధాన రాజకీయ పార్టీలు ఈ పోరులో తమ అధికార బలాన్ని, ప్రజాదరణను నిరూపించుకోవడానికి సర్వశక్తులూ ఒడ్డుతున్నాయి.

## మంత్రివర్గంలో మన వాటా మనకు దక్కాల్సిందే



2

- బీసీ జేఏసీ నాయకత్వంపై ఎంపీ ఈటల సంచలన వ్యాఖ్యలు
- డబ్బులతో సీట్లు కొనుక్కున్న వారి వల్ల నాణ్యత కోల్పోతున్నాం తప్ప రిజర్వేషన్ల వల్ల కాదని ఈటల
- 30 ఏళ్లుగా జరుగుతున్న ప్రజాస్వామ్య ఉద్యమం అణిచి వేసే అధికారం ఎవరికీ లేదు
- రిజర్వేషన్ల సాధనతో పాటు బీసీ జేఏసీ మరో పని చేయాలని ఈటల

: బీసీ జేఏసీ పొలిటికల్ లీడర్ నాయకత్వంలో ఉండకూడదని, నిక్కచ్చిగా నడిపేవారు నాయకత్వం వహించాలని మల్కాజిగిరి ఎంపీ మిగతా..2లో

## భారత్ 'త్రిశూల్' విన్యాసాలకు పోటీగా పాక్ ఫైరింగ్ డ్రిల్!



2

భారత సరిహద్దుల్లో మరోసారి ఉద్రిక్త వాతావరణం నెలకొంది. భారత్ త్రివిధ దళాలతో కలిసి నిర్వహిస్తున్న 'త్రిశూల్' సైనిక విన్యాసాలకు పోటీగా పాకిస్థాన్ కూడా అదే ప్రాంతంలో ఫైరింగ్ ఎక్సర్‌సైజ్ కోసం నావికాదళ హెచ్చరిక జారీ చేసింది. సర్ క్రీక్ సమీపంలో భారత్ ఎంచుకున్న సముద్ర ప్రాంతంలోనే పాక్ ఈ హెచ్చరికలు మిగతా..2లో

# ఆపరేషన్ సిందూర్ షాక్ నుంచి పాక్, కాంగ్రెస్ కోలుకోలేకపోయాయి

## జంగిల్ రాజ్ వాళ్లకు దారుణమైన ఫలితం రాబోతోంది'

- అర్రా అసెంబ్లీ స్థానంలో జరిగిన బహిరంగ సభలో ప్రధానమంత్రి ఈ వ్యాఖ్యలు

రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్‌నూ కాంగ్రెస్ పార్టీ అవమానించిందని మోదీ ధ్వజమెత్తారు.

తేజస్వి యాదవ్‌ను ప్రతిపక్ష కూటమి సీఎం అభ్యర్థిగా గుర్తించేందుకు కాంగ్రెస్ అస్సలు అంగీకరించలేదు

వికసిత బిహార్ సాకారం దిశగా అడుగులు పడతాయనే నమ్మకం నాకుంది

దేశ భద్రతకు మా ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తుంది

పాక్ గడ్డపై ఉన్న ఉగ్రవాదులను అంతం చేస్తామని ఇచ్చిన మాట ప్రకారమే ఆపరేషన్ సిందూర్‌ను నిర్వహించాం

2లో



: ఆపరేషన్ సిందూర్ షాక్ నుంచి పాకిస్థాన్, కాంగ్రెస్ రెండూ ఇప్పటిదాకా కోలుకోలేక పోయాయని ప్రధానమంత్రి నరేంద్రమోదీ ధ్వజమెత్తారు. పాకిస్థాన్‌లో ఆపరేషన్ సిందూర్ జరుగుతున్న వేళ, భారత్‌లో కాంగ్రెస్‌ను నడిపే కుటుంబీకులు నిద్రలేని రాత్రులను గడిపారని ఆయన ఆరోపించారు.

## కరూర్ ఘటనకు విజయే బాధ్యుడు.. ఉదయనిధి స్టాలిన్ సంచలన ఆరోపణలు!




- తమిళనాడులో తీవ్రమవుతున్న రాజకీయ వివాదం
- కరూర్ తొక్కిసలాట ఘటనపై నటుడు విజయ్‌పై ఉదయనిధి ఫైర్
- 41 మంది మృతికి విజయే ప్రధాన బాధ్యుడంటూ పరోక్ష ఆరోపణలు
- ఈ ఘటనపై ఇప్పటికే కొనసాగుతున్న సీబీఐ విచారణ
- విజయ్‌ను నియంత్రించేందుకే బీజేపీ కుట్ర అని డీఎంకే విమర్శ

## ముమ్మాటికీ ఇది అక్రమ అరెస్టు : జోగి రమేశ్ అరెస్టుపై జగన్ స్పందన



- నకిలీ మద్యం కేసులో మాజీ మంత్రి జోగి రమేశ్ అరెస్ట్
- చంద్రబాబుపై ధ్వజమెత్తిన జగన్
- ప్రజల దృష్టి మళ్లించేందుకే కుట్రలకు పాల్పడుతున్నారంటూ విమర్శలు
- సిట్ విచారణ ఒక బూటకం అని ఆరోపణ

## మైక్రోసాఫ్ట్ లో కొత్త ఉద్యోగాలు... సత్య నాదెళ్ల కీలక ప్రకటన




2

గతేడాది భారీగా ఉద్యోగులను తొలగించిన మైక్రోసాఫ్ట్

మళ్లీ నియామకాలు చేపట్టేందుకు సిద్ధమవుతున్న సంస్థ

ఈసారి పూర్తిగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌పైనే ఫోకస్

తమ ఉద్యోగుల సంఖ్య పెంచుతామని ప్రకటించిన సీఈవో సత్య నాదెళ్ల

ఏఐతో తక్కువ మందితో ఎక్కువ పని సాధిస్తామని వెల్లడి

## ఇస్రో మరో భారీ ప్రయోగం.. నింగిలోకి 'బాహుబలి' రాకెట్!



2

శ్రీహరికోట నుంచి నేడు ఇస్రో కీలక ప్రయోగం

భారత గడ్డపై నుంచి అత్యంత బరువైన ఉపగ్రహ ప్రయోగమిది

'బాహుబలి' ఎల్వీఎమ్3-ఎమ్5 రాకెట్ ద్వారా ప్రయోగం

సాయంత్రం 5.26 గంటలకు నింగిలోకి దూసుకెళ్లనున్న రాకెట్

4,410 కిలోల బరువున్న కమ్యూనికేషన్ ఉపగ్రహం సీఎమ్ఎస్-03

## మెక్సికో సూపర్ మార్కెట్లో పేలుడు.. 23 మంది మృతి



2

మృతుల్లో 8 మంది మైనర్లు, ఇద్దరు గర్భిణీలు.. మరో 12 మందికి తీవ్ర గాయాలు

హెర్మోసిల్లోలోని వాల్డో సూపర్ మార్కెట్లో ఘోరం

పేలుడు ధాటికి ఎగిసిపడ్డ మంటలు.. ఒక కారు దగ్ధం

## లండన్ చేరుకున్న సీఎం చంద్రబాబు దంపతులు



వ్యక్తిగత పర్యటన కోసం లండన్ వెళ్లిన సీఎం చంద్రబాబు దంపతులు

లండన్‌లో తెలుగు కుటుంబాల నుంచి ఘన స్వాగతం

నారా భువనేశ్వరికి ఒకే వేదికపై రెండు ప్రతిష్ఠాత్మక పురస్కారాలు

సామాజిక సేవకుగాను 'డిస్టింగ్విష్డ్ ఫెలోషిప్' అవార్డు

హెరిటేజ్ ఫుడ్స్‌కు 'గోల్డెన్ పీకాక్' పురస్కారం

ఎల్లుండి ఐఓడీ సంస్థ నుంచి అవార్డులు అందుకోనున్న భువనేశ్వరి

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు, ఆయన అర్ధాంగి నారా భువనేశ్వరి లండన్ చేరుకున్నారు. వ్యక్తిగత పర్యటన నిమిత్తం లండన్ వెళ్లిన చంద్రబాబు దంపతులకు మిగతా..2లో

# వైసీపీ డ్రగ్ దొంగలు మరోసారి దొరికారు

- విశాఖలో వెలుగు చూసిన ఎల్ఎస్‌డీ డ్రగ్స్ రాకెట్
- దురంతో ఎక్స్‌ప్రెస్‌లో 36 ఎల్ఎస్‌డీ స్ట్రిప్స్‌తో పట్టుబడ్డ యువకుడు
- వైసీపీ విద్యార్థి విభాగం నేత కొండారెడ్డి కోసం డ్రగ్స్ సరఫరా
- కొండారెడ్డిని అదుపులోకి తీసుకున్న ఈగల్ టీం, టాస్క్ ఫోర్స్
- యువతను డ్రగ్స్‌కు బానిసలుగా చేస్తున్నారంటూ వైసీపీపై మంత్రి అచ్చెన్న ఫైర్
- వైసీపీ సమాజానికి ప్రమాదకరమన్న మంత్రి అచ్చెన్నాయుడు

బెంగళూరు నుంచి విశాఖపట్నానికి అక్రమంగా తరలిస్తున్న ఎల్ఎస్‌డీ (లైసెర్జిక్ యాసిడ్ డైఇథైలమైడ్) డ్రగ్స్‌ను ఈగల్ టీం, సిటీ టాస్క్ ఫోర్స్ పోలీసులు సంయుక్తంగా పట్టుకున్నారు. ఈ ఘటనపై రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తీవ్రంగా స్పందిస్తూ వైసీపీపై తీవ్ర విమర్శలు చేశారు. వైసీపీ డ్రగ్స్ దొంగలు మరోసారి దొరికారంటూ ధ్వజమెత్తారు. "ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో డ్రగ్స్ వద్దు బ్రో అంటూ, రాష్ట్ర ప్రభుత్వం క్యాంపెయిన్ ఉద్యమంలా చేపట్టి యువతని రక్షిస్తుంటే, వైసీపీ పార్టీ మాత్రం, యువతని డ్రగ్స్‌కి బానిసలుగా మార్చటానికి, అన్ని ప్రయత్నాలు చేస్తోంది.. కానీ ఈగల్ టీం వాళ్ళకు చెక్ పెడుతోంది. బెంగళూరు నుంచి దురంతో ఎక్స్‌ప్రెస్ రైలులో విశాఖపట్నానికి వస్తుండగా, చరణ్ అనే వ్యక్తిని ఈగల్ టీం, సిటీ టాస్క్ ఫోర్స్ కలిసి పట్టుకున్నాయి. అతని వద్ద నుంచి 36 ఎల్ఎస్‌డీ స్ట్రిప్స్ స్వాధీనం చేసుకున్నారు. విచారణలో, ఈ స్ట్రిప్స్‌ను వైసీపీ స్టూడెంట్ విం?గ్ అధ్యక్షుడు కొండారెడ్డి కోసం తీసుకు వస్తున్నట్టు వెల్లడైంది. అనంతరం కొండారెడ్డిని కూడా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. యువతని డ్రగ్స్ బానిసలుగా మార్చటానికి, వైసీపీ విద్యార్థి విభాగం నేతలే రంగంలోకి దిగటంతో, ఆ పార్టీ సమాజానికి ఎంత ప్రమాదకరమో అర్థమవుతుంది" అంటూ అచ్చెన్నాయుడు మండిపడ్డారు.



2లో




## పన్నులు తగ్గినా పెరిగిన ఏపీ జీఎస్టీ ఆదాయం.. అక్టోబర్‌లో 8.77శాతం వృద్ధి

- నికరంగా రూ.3,021 కోట్లకు చేరిన ఆదాయం
- డేటా అనలిటిక్స్, కృత్రిమ మేధస్సుతో పన్ను ఎగవేతలకు చెక్
- అన్ని విభాగాల్లో కలిపి ప్రభుత్వానికి రూ.4,458 కోట్ల రాబడి
- ప్రభుత్వ సమర్థ పాలనే కారణమన్న పన్నుల శాఖ కమిషనర్ బాబు ఏ

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జీఎస్టీ వసూళ్లు ఆశాజనకమైన వృద్ధిని నమోదు చేశాయి. 2025 అక్టోబర్ నెలకు గాను నికర జీఎస్టీ వసూళ్లలో 8.77 శాతం పెరుగుదల కనిపించింది. వినియోగ వస్తువులు మిగతా..2లో

## మైక్రోసాఫ్ట్ లో కొత్త ఉద్యోగాలు... సత్య నాదెళ్ల కీలక ప్రకటన

గతేడాది వేలాది ఉద్యోగాల కోతలు చేపట్టిన టెక్ దిగ్గజం మైక్రోసాఫ్ట్, ఇప్పుడు మళ్లీ నియామకాలకు సిద్ధమవుతోంది. అయితే ఈసారి నియామక ప్రక్రియలో కీలక మార్పులు చోటుచేసుకోనున్నాయి. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) నైపుణ్యాలు ఉన్నవారికే పెద్దపీట వేయనున్నట్లు కంపెనీ స్పష్టం చేసింది. ఇన్వెస్టర్ బ్రాడ్ గెర్స్ట్‌నర్‌తో జరిగిన బీజీ2 పాడ్‌కాస్ట్‌లో మైక్రోసాఫ్ట్ సీఈవో సత్య నాదెళ్ల ఈ విషయాలను వెల్లడించారు. భవిష్యత్తులో తమ ఉద్యోగుల సంఖ్యను పెంచుతామని ఆయన స్పష్టం చేశారు. అయితే, ఈ నియామకాలు 'స్మార్టర్, మోర్ లెవరేజ్డ్' పద్ధతిలో ఉంటాయని, ఏఐ సాంకేతికతే దీనికి చోదకశక్తిగా నిలుస్తుందని తెలిపారు. 2025 జూన్ చివరి నాటికి మైక్రోసాఫ్ట్‌లో సుమారు 2.28 లక్షల మంది ఉద్యోగులు ఉన్నారు. గతంలో దాదాపు 15,000 మందికి పైగా ఉద్యోగులను తొలగించినప్పటికీ, ఉద్యోగుల సంఖ్య దాదాపు స్థిరంగా ఉంది. దీనికి భిన్నంగా, ఏఐ బూమ్ రాకముందు 2022లో కంపెనీ తన ఉద్యోగుల సంఖ్యను 22 శాతం పెంచుకుంది. మైక్రోసాఫ్ట్ తన దృష్టిని ఏఐ మౌలిక సదుపాయాలు, భాగస్వామ్యాలు, మైక్రోసాఫ్ట్ 365 కోపైలట్, గిట్‌హబ్ కోపైలట్ వంటి టూల్స్‌పై పెట్టుబడులు పెట్టడం వల్లే నియామకాల వేగం తగ్గింది. ఇకపై భారీగా నియామకాలు చేపట్టే దశ ముగిసిందని, 'టార్గెటెడ్ స్కేలింగ్' దశ ప్రారంభమైందని నాదెళ్ల వివరించారు. ఏఐ సహాయంతో చిన్న బృందాలు కూడా అద్భుతమైన ఫలితాలు సాధించగలవని ఆయన అభిప్రాయపడ్డారు. ఉద్యోగులు చేసే ప్రతీ పనిలో ఏఐ వినియోగం తప్పనిసరి అని, ఇది ఒక 'అన్‌లెర్నింగ్, లెర్నింగ్' ప్రక్రియ అని ఆయన పేర్కొన్నారు. డిమాండ్‌కు తగినట్లు నియామకాలు చేపట్టలేని పరిస్థితుల్లో, తమ కంపెనీ ఫైబర్ నెట్‌వర్క్ కార్యకలాపాలను నిర్వహించడానికి ఎగ్జిక్యూటివ్ ఏఐ ఏజెంట్లను ఎలా ఉపయోగించారో ఆయన ఉదాహరణగా చెప్పారు. ఇదిలా ఉండగా, ఈ ఏడాది కూడా మైక్రోసాఫ్ట్ తన ఉద్యోగులలో 4 శాతం, అంటే సుమారు 9,000 మందిని తొలగించిందని పలు నివేదికలు వచ్చాయి. ఈ కోతలు ముఖ్యంగా మైక్రోసాఫ్ట్ గేమింగ్ (ఎక్స్‌బాక్స్) విభాగంపై తీవ్ర ప్రభావం చూపాయి. వ్యూహాత్మక వృద్ధి రంగాలపై దృష్టి సారించేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఎక్స్‌బాక్స్ హెడ్ ఫిల్ స్పెన్సర్ తెలిపారు.

## ఇస్రో మరో భారీ ప్రయోగం.. నింగిలోకి 'బాహుబలి' రాకెట్!

భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) మరో చారిత్రక ప్రయోగానికి సిద్ధమైంది. శ్రీహరికోటలోని సతీశ్ ధావన్ స్పేస్ సెంటర్ నుంచి నేటి సాయంత్రం అత్యంత బరువైన కమ్యూనికేషన్ ఉపగ్రహం సీఎమ్ఎస్-03ను ప్రయోగించనుంది. భారత గడ్డపై నుంచి ప్రయోగిస్తున్న ఉపగ్రహాల్లో ఇదే అత్యంత బరువైనది కావడం విశేషం. ఈ ప్రయోగానికి సంబంధించిన కౌంట్‌డౌన్ సజావుగా కొనసాగుతోంది. మొత్తం 4,410 కిలోల బరువున్న ఈ ఉపగ్రహాన్ని 'బాహుబలి' అనే పేరున్న ఎల్వీఎమ్3-ఎమ్5 రాకెట్ ద్వారా భూస్థిర బదిలీ కక్ష్య లోకి ప్రవేశపెట్టనున్నారు. నేటి సాయంత్రం సరిగ్గా 5.26 గంటలకు రెండో ప్రయోగ వేదిక నుంచి ఈ రాకెట్ నింగిలోకి దూసుకెళ్లనుంది. ఇస్రో శాస్త్రవేత్తలు ఈ రాకెట్‌ను జీఎస్ఎల్వీ మార్క్-3గా కూడా పిలుస్తారు. సీఎమ్ఎస్-03 ఒక మల్టీ-బ్యాండ్ కమ్యూనికేషన్ ఉపగ్రహం. ఇది భారత భూభాగంతో పాటు విస్తారమైన సముద్ర ప్రాంతాలకు కమ్యూనికేషన్ సేవలను అందిస్తుంది. అయితే, దీనిని సైనిక నిఘా అవసరాల కోసం కూడా ఉపయోగించవచ్చనే అంచనాలున్నప్పటికీ, ఇస్రో ఈ విషయంపై అధికారికంగా స్పందించలేదు. ఇప్పటివరకు ఇస్రో ప్రయోగించిన అత్యంత బరువైన ఉపగ్రహం 5,854 కిలోల జీశాట్-11. అయితే, దానిని 2018లో ఫ్రెంచ్ గయానా నుంచి విదేశీ రాకెట్ ద్వారా ప్రయోగించారు. కానీ, పూర్తిగా స్వదేశీ గడ్డపై నుంచి ప్రయోగిస్తున్న వాటిలో మాత్రం సీఎమ్ఎస్-03నే అత్యంత బరువైనది. 4,000 కిలోల బరువైన ఉపగ్రహాలను సైతం మోసుకెళ్లే సామర్థ్యమున్న ఎల్వీఎమ్3 రాకెట్‌తో ఇస్రో పూర్తి స్వయంసమృద్ధి సాధించింది. గతేడాది చంద్రయాన్-3 మిషన్‌ను విజయవంతంగా నింగిలోకి మోసుకెళ్లింది కూడా ఇదే ఎల్వీఎమ్3 రాకెట్. ఈ రాకెట్ ద్వారా చేపడుతున్న ఐదో ఆపరేషనల్ ఫ్లైట్ ఇది. ప్రస్తుతం రాకెట్‌ను ప్రయోగ వేదికపైకి చేర్చి, అన్ని ఏర్పాట్లను పూర్తి చేసినట్లు ఇస్రో వర్గాలు తెలిపాయి.

## మెక్సికో సూపర్ మార్కెట్లో పేలుడు.. 23 మంది మృతి

మెక్సికోలోని హెర్మోసిల్లో సిటీలో ఘోర విషాదం చోటుచేసుకుంది. స్థానిక సూపర్ మార్కెట్లో శనివారం బాంబు పేలింది. దీంతో సూపర్ మార్కెట్ భవనంలో భారీగా మంటలు ఎగిసిపడ్డాయి. ఈ దుర్ఘటనలో 23 మంది ప్రాణాలు కోల్పోయారని స్థానిక అధికారులు తెలిపారు. మృతుల్లో ఎనిమిది మంది మైనర్లు, ఇద్దరు గర్భిణీలు సహా పలువురు వృద్ధులు ఉన్నట్లు పేర్కొన్నారు. మరో పన్నెండు మందికి తీవ్ర గాయాలయ్యాయని వివరించారు. సూపర్ మార్కెట్లో ఎగిసిపడ్డ మంటలు విస్తరించడంతో బిల్డింగ్ ముందున్న పార్కింగ్ ప్లేస్ లోని ఓ కారు దగ్ధమైంది. స్థానికుల సమాచారంతో ఫైర్ సిబ్బంది వెంటనే అక్కడికి చేరుకుని మంటలను అదుపు చేశారు. గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించారు. ఈ దుర్ఘటనపై సోనోరా రాష్ట్ర గవర్నర్ అల్ఫోన్సో దురాజో స్పందించారు. ప్రమాద ఘటనపై అల్ఫోన్సో ఓ వీడియోలో మాట్లాడుతూ.. ఇది అత్యంత బాధాకరమైన ఘటన అని పేర్కొన్నారు. ఆత్మీయులను కోల్పోయిన కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. బాధిత కుటుంబాలను ఆదుకునేందుకు తాము అన్ని చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ ప్రమాద ఘటన తనను కలచివేసిందని మెక్సికో అధ్యక్షురాలు క్లాడియా షేన్‌బామ్ ట్వీట్ చేశారు. మృతుల కుటుంబాలకు ఆమె తన సానుభూతిని వ్యక్తం చేశారు.

## పన్నులు తగ్గినా పెరిగిన ఏపీ జీఎస్టీ ఆదాయం.. అక్టోబర్‌లో 8.77శాతం వృద్ధి

మొదటి పేజి తరువాయి

ఔషధాలు, సిమెంట్ వంటి పలు కీలక వస్తువులపై పన్ను రేట్లు తగ్గించినప్పటికీ ఈ స్థాయిలో వృద్ధి సాధించడం గమనార్హం.రాష్ట్ర పన్నుల ప్రధాన కమిషనర్ బాబు ఏ విడుదల చేసిన ప్రకటన ప్రకారం.. అక్టోబర్ నెలలో నికర జీఎస్టీ వసూళ్లు రూ.3,021 కోట్లుగా నమోదయ్యాయి. ఇది అక్టోబర్ నెల వసూళ్లలో ఇప్పటివరకు రెండో అత్యధికం. ఇక స్థూల జీఎస్టీ వసూళ్లు రూ.3,490 కోట్లకు చేరాయి. రాష్ట్ర వస్తు సేవల పన్ను (ఎస్జీఎస్టీ) రూపంలో రూ.1,247 కోట్లు (6.2 శాతం వృద్ధి), ఐజీఎస్టీ సెటిల్‌మెంట్ ద్వారా రూ.1,773 కోట్లు (10.65 శాతం వృద్ధి) సమకూరాయి. వీటితో పాటు పెట్రోలియం వ్యాట్ ద్వారా రూ.1,282 కోట్లు, వృత్తిపన్ను ద్వారా 18.26 శాతం వృద్ధి నమోదైనట్లు అధికారులు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న జీఎస్టీ 2.0 సంస్కరణలు, పటిష్టమైన పన్నుల అమలు విధానాల వల్లే ఈ వృద్ధి సాధ్యమైందని అధికారులు విశ్లేషిస్తున్నారు. పన్ను ఎగవేతలను గుర్తించేందుకు డేటా అనలిటిక్స్, కృత్రిమ మేధ (ఏఐ) వంటి ఆధునిక టెక్నాలజీని వినియోగిస్తున్నట్లు పేర్కొన్నారు. తప్పుడు ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ (ఐటీసీ) క్లెయిమ్‌లను అరికట్టడం, బకాయిదారులపై ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించడం, వారి ఆస్తులు, బ్యాంకు ఖాతాల నుంచి పన్నులు వసూలు చేయడం వంటి చర్యలు సత్ఫలితాలనిచ్చాయి. ఈ క్రమంలోనే రూ.279 కోట్ల తప్పుడు ఐజీఎస్టీ క్రెడిట్లను రద్దు చేసినట్లు వెల్లడించారు. అక్టోబర్ నెలలో అన్ని పన్నుల రూపంలో ప్రభుత్వానికి మొత్తం రూ.4,458 కోట్ల ఆదాయం వచ్చింది. గత ఏడాది ఇదే నెలలో వసూలైన రూ.4,126 కోట్లతో పోలిస్తే ఇది 8.03 శాతం అధికం. ఈ ఆర్థిక సంవత్సరంలో ఏప్రిల్ నుంచి అక్టోబర్ వరకు ప్రతినెలా వసూళ్లు గతేడాది కంటే మెరుగ్గా ఉన్నాయని కమిషనర్ తెలిపారు. సమర్థవంతమైన పన్నుల పరిపాలన, డేటా ఆధారిత పర్యవేక్షణ, పన్ను చెల్లింపుదారుల సంఖ్య పెరగడం వల్లే ఈ సానుకూల ఫలితాలు వస్తున్నాయని ఆయన వివరించారు.

## లండన్ చేరుకున్న సీఎం చంద్రబాబు దంపతులు

మొదటి పేజి తరువాయి

విమానాశ్రయంలో తెలుగు కుటుంబాలు ఆత్మీయ స్వాగతం పలికాయి. ఈ సందర్భంగా చంద్రబాబు అక్కడి తెలుగువారితో ఆప్యాయంగా మాట్లాడి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ పర్యటనలో భాగంగా నారా భువనేశ్వరి రెండు ప్రతిష్ఠాత్మక అంతర్జాతీయ పురస్కారాలను అందుకోనున్నారు. లండన్‌కు చెందిన ప్రఖ్యాత ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డైరెక్టర్స్ (ఐఓడీ) సంస్థ ఈ అవార్డులను ప్రకటించింది. సామాజిక సేవా రంగంలో నారా భువనేశ్వరి అందిస్తున్న విశేష కృషికి గుర్తింపుగా 'డిస్టింగ్విష్డ్ ఫెలోషిప్' అవార్డును ఆమెకు ప్రదానం చేయనున్నారు. అదేవిధంగా, కార్పొరేట్ పాలనలో అత్యుత్తమ ప్రమాణాలను పాటించినందుకు గాను హెరిటేజ్ ఫుడ్స్ సంస్థకు 'గోల్డెన్ పీకాక్' అవార్డు లభించింది. హెరిటేజ్ ఫుడ్స్ అధినేతగా ఈ పురస్కారాన్ని కూడా నారా భువనేశ్వరి అందుకోనున్నారు. ఎల్లుండి జరగనున్న కార్యక్రమంలో ఆమె ఈ రెండు అవార్డులను స్వీకరిస్తారు.

## హైడ్రాపై మాజీ మంత్రి కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు

మొదటి పేజి తరువాయి



హైడ్రా విధ్వంసం సృష్టిస్తోందని మండిపడ్డారు. హైడ్రా చర్యలపై ఆదివారం ఆయన తెలంగాణ భవన్‌లో పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో రాష్ట్రంలో నిర్మాణాలు మాత్రమే కనిపిస్తాయి.. కానీ కాంగ్రెస్ పాలనలో కూల్చివేతలే కనిపిస్తున్నాయని విమర్శించారు. కేసీఆర్ పాలనలో సచివాలయం, టీహబ్, వీహబ్, పోలీసు కమాండ్ కంట్రోల్ సెంటర్ నిర్మించామని ఆయన గుర్తుచేశారు. హైదరాబాద్ నగరంలో 42 ఫ్లైఓవర్లు, అండర్ పాస్‌లు నిర్మించామని మాజీ మంత్రి చెప్పారు.

పేదల పైనే హైడ్రా ప్రతాపం..

ప్రభుత్వ భూముల పరిరక్షణ పేరుతో హైడ్రా పేదవాళ్ల ఇళ్లను కూల్చేస్తోందని కేటీఆర్ ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వల్ల అన్యాయం జరిగిన వారికి బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే న్యాయం చేస్తామని కేటీఆర్ హామీ ఇచ్చారు. ప్రభుత్వ భూములను, చెరువులను ఆక్రమించిన పెద్దోళ్ల విషయంలో హైడ్రా చూసీచూడనట్లు వ్యవహరిస్తోందని మండిపడ్డారు. మంత్రి పొంగులేటి చెరువును పూడ్చి ఇల్లు కడితే ఆ ఇంటిని ఎందుకు కూల్చలేదని కేటీఆర్ హైడ్రా చీఫ్ ను నిలదీశారు. ఎఫ్‌టీఎల్ పరిధిలో నిర్మించిన మంత్రి వివేక్ ఇల్లు కూల్చే ధైర్యం ఉందా అని ప్రశ్నించారు. దుర్గం చెరువు ఎఫ్‌టీఎల్‌లో ఉన్న ముఖ్యమంత్రి సోదరుడు తిరుపతిరెడ్డి ఇంటిని కూల్చకుండా, ఆయన కోర్టుకు వెళ్లి స్టే తెచ్చుకునే సమయం ఇచ్చిందని విమర్శించారు. గాజులరామారంలో ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ స్థలం జోలికి వెళ్లలేదు కానీ అదే గాజులరామారంలో పేదల ఇళ్లపైకి హైడ్రా బుల్డోజర్లను పంపిందని కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ప్రతిష్ఠాత్మక పోరు: జూబ్లీహిల్స్‌లో విజయం కోసం సీఎం రేవంత్ రెడ్డి యుద్ధ వ్యూహం

మొదటి పేజి తరువాయి



నువ్వా-నేనా అన్నట్లుగా సాగుతున్న ఈ పొలిటికల్ వార్‌లో, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా రంగంలోకి దిగి, ఈ సెగ్మెంట్‌పై ప్రత్యేక దృష్టి సారించడం ఈ ఎన్నిక ప్రాధాన్యతను మరింత పెంచింది. జూబ్లీహిల్స్ విజయం తన ప్రభుత్వానికి, పార్టీకి కీలకమైన మైలురాయిగా భావిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఈ రోజు ఒక ముఖ్యమైన వ్యూహాత్మక సమీక్షను నిర్వహించారు. జూబ్లీహిల్స్‌లోని ఆయన క్యాంపు కార్యాలయం ఈ కీలక మంతనానికి వేదికైంది. ఈ సమావేశానికి మంత్రులు సహా, జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచార బాధ్యతలు చూస్తున్న ముఖ్య ఇన్‌చార్జిలందరూ హాజరయ్యారు. ఈ సమీక్షా సమావేశానికి ముందు నాయకులకు ఆతిథ్యమిస్తూ ఒక లంచ్ మీటింగ్ ఏర్పాటు చేశారు. తద్వారా, అనధికారిక వాతావరణంలో, పూర్తి స్వేచ్ఛాయుతమైన చర్చల ద్వారా లోతైన రాజకీయ అంశాలను చర్చించడానికి మార్గం సుగమమైంది. భోజనం అనంతరం ప్రారంభమైన సమీక్ష సుదీర్ఘంగా కొనసాగింది. ఈ చర్చలో జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో అనుసరించాల్సిన ప్రచార వ్యూహాలపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. క్షేత్రస్థాయి పరిస్థితులపై సమగ్ర నివేదికను ఇన్‌చార్జిలు సీఎంకు అందించారు.

ఏయే ప్రాంతాల్లో పార్టీ బలంగా ఉంది, ఎక్కడ బలహీనతలను అధిగమించాలి, ఓటర్లను ఎలా కలుసుకోవాలి, ప్రధానంగా ఏయే అంశాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి వంటి విషయాలపై విస్తృతమైన ప్రణాళికను సిద్ధం చేశారు. ముఖ్యంగా, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, హామీలు మరియు నియోజకవర్గానికి చేయబోయే అభివృద్ధి పనులు గురించి ప్రజలకు స్పష్టంగా వివరించడానికి అవసరమైన కార్యాచరణను ఖరారు చేశారు. ?సమావేశం చివర్లో, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన అంతిమ సందేశాన్ని స్పష్టం చేశారు. ఈ ఎన్నికను పార్టీకి జీవన్మరణ సమస్యగా తీసుకోవాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ ఈ స్థానాన్ని గెలిచి తీరాల్సిందేనని ఆయన నేతలకు స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. నాయకులు అందరూ తమ వ్యక్తిగత విభేదాలు పక్కన పెట్టి, సమన్వయంతో, అంకితభావంతో పని చేయాలని, ప్రతి ఒక్కరూ ఈ విజయ లక్ష్యం కోసం తమ వంతు పాత్ర సమర్థవంతంగా పోషించాలని ఆయన ఆదేశించారు. ముఖ్యమంత్రి ఇచ్చిన ఈ ప్రేరణాత్మక సందేశం, పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపి, రాబోయే ఉప ఎన్నిక ప్రచారానికి పూర్తి స్థాయిలో సన్నద్ధం కావడానికి సంకేతంగా నిలిచింది.

## ఆపరేషన్ సిందూర్ షాక్ నుంచి పాక్, కాంగ్రెస్ కోలుకోలేకపోయాయి

మొదటి పేజి తరువాయి



పాక్ గడ్డపై ఉన్న ఉగ్రవాదులను అంతం చేస్తామని ఇచ్చిన మాట ప్రకారమే ఆపరేషన్ సిందూర్‌ను నిర్వహించామని ప్రధాని తెలిపారు. ఆ సైనిక చర్యను చూసి యావత్ భారతావని గర్వించిందని చెప్పారు. జమ్మూకశ్మీరుకు సంబంధించిన ఆర్టికల్ 370ని రద్దు చేసే ధైర్యాన్ని గత ప్రభుత్వాలు చేయలేకపోయాయని, తాను ఇచ్చిన మాట ప్రకారం అది చేసి చూపించానని మోదీ తెలిపారు. ఆదివారం బిహార్‌లోని అర్రా అసెంబ్లీ స్థానంలో జరిగిన బహిరంగ సభలో ప్రధానమంత్రి ఈ వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్‌ను నడిపే కుటుంబీకుల కంటే ఎక్కువ జనాదరణ పొందుతున్నారనే అక్కసుతో రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్‌నూ కాంగ్రెస్ పార్టీ అవమానించిందని మోదీ ధ్వజమెత్తారు.

ఆర్‌జేడీ- జంగిల్ రాజ్, కాంగ్రెస్ - సిక్కుల ఊచకోత

'జంగిల్ రాజ్ అనగానే బిహార్‌లో సాగిన ఆర్‌జేడీ పాలన గుర్తుకొస్తుంది. అప్పట్లో 37వేల మంది కిడ్నాప్‌కు గురయ్యారు. ప్రజల ప్రాణాలు కాపాడే డాక్టర్లు కూడా ఆనాడు బిక్కుబిక్కుమంటూ బతకాల్సి వచ్చింది. బుజ్జగింపు రాజకీయాలకు ఆర్‌జేడీ పెద్దపీట వేసింది. సిక్కుల నరమేధం అనగానే కాంగ్రెస్ పార్టీ గుర్తుకొస్తుంది. 1984 సంవత్సరంలో నవంబరు 1, 2 తేదీల్లోనే ఆ నరమేధం జరిగింది. ఈరోజు నవంబరు 2వ తేదీనే. కొందరు కాంగ్రెస్ పార్టీ నేతలే దిల్లీ సహా పలు ప్రాంతాల్లో 1984లో సిక్కుల ఊచకోతకు పాల్పడ్డారు. ఆ నరమేధంలో భాగమైన వాళ్లకు ఇప్పటికీ కాంగ్రెస్ పార్టీ కొత్తకొత్త పదవులు ఇస్తోంది, పూర్తిస్థాయిలో గౌరవిస్తోంది. అలాంటి వాళ్లను ప్రోత్సహిస్తోంది. ఈ పాపాలకు పాల్పడినందుకు కాంగ్రెస్, ఆర్‌జేడీలకు అస్సలు పశ్చాత్తాపం లేదు' అని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు.

'తుపాకీని గురిపెట్టి సీఎం అభ్యర్థిత్వాన్ని ఆర్‌జేడీ పొందింది'

'ఆర్‌జేడీ నేత తేజస్వి యాదవ్‌ను ప్రతిపక్ష కూటమి సీఎం అభ్యర్థిగా గుర్తించేందుకు కాంగ్రెస్ అస్సలు అంగీకరించలేదు. చివరకు కాంగ్రెస్ తలకు నాటు తుపాకీని గురిపెట్టి మరీ బిహార్ సీఎం అభ్యర్థిత్వాన్ని ఆర్‌జేడీ దక్కించుకుంది. ఈ ఎన్నికల తర్వాత కాంగ్రెస్, ఆర్‌జేడీ పార్టీలు పరస్పరం తలలను పగలగొట్టుకుంటాయి. ఇలాంటి పార్టీలు బిహార్‌కు మేలును చేయలేవు. ఎన్‌డీఏ కూటమి రికార్డు స్థాయి విజయాన్ని అందుకోబోతోంది. వికసిత బిహార్ సాకారం దిశగా అడుగులు పడతాయనే నమ్మకం నాకుంది. ఈ ఎన్నికల ఫలితాలు ఎలా ఉంటాయనే దానిపై దిల్లీలో ఉన్న రాజకీయ విశ్లేషకులు ఎంతో మేధోమథనం చేస్తున్నారు. వారంతా బిహార్‌కు వస్తే నిజం తెలుస్తుంది. ఇక్కడ గాలి ఎటువైపు వీస్తోందో అర్థమవుతుంది. జంగిల్ రాజ్ వాళ్లకు దారుణమైన ఫలితం రాబోతోంది' అని ప్రధాని మోదీ విమర్శలు గుప్పించారు.

చొరబాటుదారులను బిహార్ నుంచి తరిమికొట్టాల్సిందే

'బిహార్‌లోని భోజ్‌పూర్, దాని పరిసర జిల్లాల నుంచి భారీసంఖ్యలో యువత భారత సైన్యంలో చేరుతుంటారు. దేశ భద్రతకు మా ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తుంది. 'వన్ ర్యాంక్ వన్ పెన్షన్' స్కీం ద్వారా ఇప్పటిదాకా రూ.1 లక్ష కోట్లను మాజీ సైనికుల కుటుంబాలకు పంపిణీ చేశాం. బిహార్‌లో దాక్కున్న చొరబాటుదారులను కాపాడేందుకే రాహుల్ గాంధీ రాష్ట్రంలో యాత్రను నిర్వహించారు. చొరబాటుదారులను బిహార్ నుంచి తరిమికొట్టాల్సిందే. లేదంటే బిహారీల వనరులను వాళ్లు కబళిస్తారు. బిహార్‌లోని వీర్ కున్వర్ సింగ్ జన్మస్థలం జగదీశ్‌పూర్‌ను డెవలప్ చేయాలని మా కూటమి భావిస్తోంది. 1857 సిపాయిల తిరుగుబాటులో పాల్గొన్న భారత విప్లవ యోధుల్లో వీర్ కున్వర్ సింగ్ ముఖ్యులు. భారతదేశ సాంస్కృతిక వారసత్వాన్ని నిలపాలనే ధ్యాస కానీ, ఆసక్తి కానీ ఆర్‌జేడీ, కాంగ్రెస్‌లకు ఉండదు. మేం ప్రయాగ్ రాజ్‌లో అట్టహాసంగా మహాకుంభ మేళా నిర్వహించాం. ఇటీవలే కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఛట్ పూజను అపహాస్యం చేసేలా తప్పుడు వ్యాఖ్యలు చేశారు. ఇలాంటి వాళ్లకు బిహార్ ప్రజలు గుణపాఠం చెప్పాలి. ఛట్ పూజ కోసం బిహార్‌కు వచ్చిన వాళ్లంతా ఓటింగ్ ప్రక్రియ పూర్తయ్యే దాకా రాష్ట్రంలోనే ఉండండి" అని ప్రధాని మోదీ తెలిపారు.

## భారత్ 'త్రిశూల్' విన్యాసాలకు పోటీగా పాక్ ఫైరింగ్ డ్రిల్!

మొదటి పేజి తరువాయి

జారీ చేయడం చర్చనీయాంశంగా మారింది. ఈ పరిణామాలను ఓపెన్ సోర్స్ ఇంటెలిజెన్స్ విశ్లేషకుడు డామియన్ సైమన్ మొదట వెలుగులోకి తెచ్చారు.భారత్ అక్టోబర్ 30 నుంచి నవంబర్ 10 వరకు పాకిస్థాన్ సరిహద్దు సమీపంలోని సర్ క్రీక్ ప్రాంతంలో 'త్రిశూల్' పేరుతో భారీ సైనిక విన్యాసాలు చేపట్టింది. ఇటీవలి కాలంలో దేశంలో జరిగిన అతిపెద్ద సైనిక ఆపరేషన్లలో ఇది ఒకటని రక్షణ మంత్రిత్వ శాఖ పేర్కొంది. త్రివిధ దళాల సమష్టి సామర్థ్యాలు, ఆత్మనిర్భరత, సాంకేతిక ఆవిష్కరణలను ప్రదర్శించడమే ఈ విన్యాసాల లక్ష్యమని తెలిపింది. ఇందుకోసం 28,000 అడుగుల ఎత్తు వరకు గగనతలాన్ని రిజర్వ్ చేసినట్లు ఉపగ్రహ చిత్రాలు సూచిస్తున్నాయి. సౌరాష్ట్ర తీరంలో ఉభయచర ఆపరేషన్లు, క్రీక్, ఎడారి ప్రాంతాల్లో సైనిక విన్యాసాలు దీనిలో భాగంగా ఉన్నాయి. దీనికి కౌంటర్‌గా పాకిస్థాన్ వ్యూహాత్మక చర్యలు చేపట్టింది. అక్టోబర్ 28-29 తేదీల్లో తన గగనతలంలో కొన్ని మార్గాలను మూసివేస్తూ పాకిస్థాన్ 'నోటీస్ టు ఎయిర్‌మెన్' (నోటమ్) జారీ చేసింది. తాజాగా భారత విన్యాసాలు జరుగుతున్న ప్రాంతంలోనే ఫైరింగ్ కోసం నావికాదళ హెచ్చరికలు జారీ చేసింది. భారత్ సరిహద్దు విన్యాసాలను తాము నిశితంగా గమనిస్తున్నామనే సంకేతాలను పాక్ పంపుతున్నట్లు తెలుస్తోంది. పహల్గామ్ దాడికి ప్రతిస్పందనగా భారత్ 'ఆపరేషన్ సిందూర్' చేపట్టినప్పటి నుంచి ఇరు దేశాల మధ్య ఇలాంటి పోటీ విన్యాసాలు, హెచ్చరికలు సాధారణమైపోయాయి. ఇవి ప్రత్యక్ష ఘర్షణకు దారితీయకపోయినా, పరస్పరం తమ సన్నద్ధతను ప్రదర్శించుకునే వ్యూహాత్మక సంకేతాలని రక్షణ రంగ నిపుణులు విశ్లేషిస్తున్నారు. అయితే, ఒకే ప్రాంతంలో ఇరు దేశాల సైనిక కార్యకలాపాలు జరగడం వల్ల అపార్థాలకు, ప్రమాదాలకు ఆస్కారం పెరుగుతుందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## కరూర్ ఘటనకు విజయే బాధ్యుడు.. ఉదయనిధి స్టాలిన్ సంచలన ఆరోపణలు!

తమిళనాడులో రాజకీయాలు వేడెక్కాయి. కరూర్‌లో 41 మంది మరణానికి కారణమైన తొక్కిసలాట ఘటనపై ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్, నటుడు, తమిళగ వెట్రి కళగం (టీవీకే) అధినేత విజయ్‌ను లక్ష్యంగా చేసుకుని తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ దుర్ఘటనకు విజయే ప్రధాన బాధ్యుడని ఆయన పరోక్షంగా వ్యాఖ్యానించారు.ఈ ఘటనపై ఉదయనిధి స్టాలిన్ మాట్లాడుతూ "కరూర్‌లో జరిగిన దానికి అందరూ బాధ్యులే, కానీ ఒకరు మాత్రం అత్యంత ప్రధాన బాధ్యులుగా ఉన్నారు" అని వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలతో ఆయన నేరుగా విజయ్‌ను ఉద్దేశించారని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. విజయ్ ఏర్పాటు చేసిన రాజకీయ ర్యాలీలోనే ఈ విషాదం చోటుచేసుకున్న సంగతి తెలిసిందే.ప్రస్తుతం ఈ కేసును సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సీబీఐ) విచారిస్తోంది. అయితే, విజయ్‌ను రాజకీయంగా నియంత్రించేందుకే బీజేపీ ప్రభుత్వం సీబీఐని రంగంలోకి దించిందని డీఎంకే ఆరోపిస్తోంది. ఈ దుర్ఘటన జరిగినప్పటి నుంచి డీఎంకే నేతలు విజయ్, ఆయన పార్టీ టీవీకేను బాధ్యులను చేస్తూ విమర్శలు గుప్పిస్తున్నారు. తాజాగా ఉదయనిధి చేసిన వ్యాఖ్యలతో అధికార డీఎంకే, కొత్తగా ఏర్పాటైన టీవీకే మధ్య రాజకీయ ఉద్రిక్తతలు మరింత తీవ్రమయ్యాయి. ఈ ఆరోపణలు తమిళనాడు రాజకీయాల్లో పెను దుమారం రేపుతున్నాయి.

## ముమ్మాటికీ ఇది అక్రమ అరెస్టు: జోగి రమేశ్ అరెస్టుపై జగన్ స్పందన

నకిలీ మద్యం కేసులో మాజీ మంత్రి, వైసీపీ నేత జోగి రమేశ్ ను అరెస్టు చేయడంపై ఆ పార్టీ అధినేత జగన్ తీవ్రంగా స్పందించారు. ఇది ముమ్మాటికీ అక్రమ అరెస్టు అని పేర్కొంటూ, ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. నకిలీ మద్యం కుంభకోణంలో అడ్డంగా దొరికిపోయి, దాని నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకే నిస్సిగ్గుగా ఇలాంటి కుట్రలకు పాల్పడుతున్నారని ఆయన ఆరోపించారు. "చంద్రబాబు గారూ... మీ నకిలీ మద్యం ఫ్యాక్టరీలు బయటపడ్డ వ్యవహారంలో అడ్డంగా మీరు దొరికిపోయి, దీని నుంచి తప్పించుకోవడానికి నిస్సిగ్గుగా కుట్రలకు పాల్పడుతూ మా పార్టీకి చెందిన బీసీ నాయకుడు, మాజీ మంత్రి జోగిరమేశ్ ను అన్యాయంగా అరెస్టు చేశారు. ముమ్మాటికీ ఇది అక్రమ అరెస్టు. జోగి రమేశ్ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నాను. గత 18 నెలలుగా ప్రభుత్వం మీది, పాలన మీది. పట్టుబడ్డ నకిలీ మద్యం మీ హయాంలోనిది. పట్టుబడ్డవారిలో మీ పార్టీనుంచి ఎన్నికల్లో పోటీచేసిన ఎమ్మెల్యే అభ్యర్థి మొదలు, మీతోనూ, మీ కొడుకుతోనూ, మీ మంత్రులతోనూ, మీ ఎమ్మెల్యేలతోనూ, అత్యంత సన్నిహిత సంబంధాలు కలిగినవారే ఉన్నారు. మీరు తయారు చేసిన మీ నకిలీ మద్యాన్ని అంతా అమ్మేది, మీరు తీసుకు వచ్చిన మీ ప్రైవేటు లిక్కర్ షాపుల్లోనే, మీ కార్యకర్తలు, నాయకులు నడిపే బెల్టుషాపుల్లోనే, పర్మిట్ రూముల్లోనే. మరి తయారీ మీది, చేసిన వారు మీవారు, అమ్మేదీ మీరే, కాని బురదజల్లేది, అక్రమ అరెస్టులు చేసేది మాత్రం మావాళ్లని. నిన్న కాశీబుగ్గ ఆలయంలో తొక్కిసలాటకు కారణమైన ప్రభుత్వ వైఫల్యాల నుంచి దృష్టిమళ్లించడానికి, మొంథా తుపాను కారణంగా కుదేలైన రైతు గోడును పక్కదోవపట్టించడానికి ఈ అక్రమ అరెస్టుకు పాల్పడి, దుర్మార్గానికి ఒడిగట్టారు. నకిలీ మద్యం వ్యవహారంపై సీబీఐ విచారణ జరిపించాలంటూ జోగి రమేశ్ హైకోర్టులో పిటిషన్ వేసిన మరుసటిరోజే అరెస్టుకు దిగారంటే చంద్రబాబుగారూ.. మీరు ఎంతగా భయపడుతున్నారో అర్థం అవుతోంది. నకిలీ మద్యం వ్యవహారంలో మీ ప్రమేయం, మీ మనుషుల ప్రమేయం లేకపోతే సీబీఐ చేత విచారణకు భయమెందుకు చంద్రబాబు గారూ? ఎందుకు వెనకడుగు వేస్తున్నారు? మీ జేబులో ఉన్న సిట్ మీరు ఏం చెబితే అది చేస్తుంది. మీరు సిట్ అంటే సిట్.. స్టాండ్ అంటే స్టాండ్. మీ మాఫియా వ్యవహారాల మీద మీరే విచారణ చేయించడం హాస్యాస్పదం కాదా? ఇలాంటి రాక్షస పాలనలో మీ నుంచి ఏమి ఆశించగలం?" అంటూ జగన్ ట్వీట్ చేశారు.

## మంత్రివర్గంలో మన వాటా మనకు దక్కాల్సిందే

మొదటి పేజి తరువాయి

ఈటల రాజేందర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. అదే సమయంలో రాజకీయ పార్టీలు ఇన్వాల్వ్ కాకపోతే ఉద్యమం సక్సెస్ కాదనే విషయం గుర్తుపెట్టుకోవాలన్నారు. అందుకే అన్ని పార్టీలను భాగస్వాములను చేసి జేఏసీ అందరిదిగా ఉండాలని సూచించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై భవిష్యత్తు కార్యాచరణ ప్రణాళిక కోసం ఇవాళ బంజారాహిల్స్ లోని కళింగ భవన్?లో జరిగిన బీసీ జేఏసీ రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న ఈటల రాజేందర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ.. బీసీలకు కేవలం స్థానిక సంస్థల్లో మాత్రమే కాదు చట్టసభల్లో రిజర్వేషన్లు కావాలన్నారు. మంత్రివర్గంలో మన వాటా మనకు దక్కాల్సిందేనన్నారు. ఉద్యమ సమయంలో తెలంగాణ జేఏసీ కూడా వందల సార్లు ఇచ్చుక పోయేదని కానీ ఓపిక పట్టి కలిపి ఉంచామని ఈటల చెప్పారు. బీసీ జేఏసీ వేదిక ఎవరికి వారు పార్టీ ఉపన్యాసాలు ఇచ్చుకునేందుకు, ఎవరి సిద్ధాంతం వారు చెప్పడానికి కాదన్నారు. మనదంతా రాజ్యాధికారం అనే ఒకటే సిద్ధాంతం ఉండాలన్నారు. స్వాతంత్రం వచ్చి 78 ఏళ్ళు అయినా తెలంగాణలో బీసీ సీఎం ఎందుకు కాలేదని ప్రశ్నించారు. బీసీ జనాభా ఎక్కువ ఉన్నా బీసీ సీఎం ఎందుకు కాలేదో మనల్ని మనం ప్రశ్నించుకోవాలి తప్ప వేరే వారిని దూషణలు అవసరం లేదన్నారు. రిజర్వేషన్ల సాధనతో పాటు బీసీ జేఏసీ మరో పని చేయాలని ఈటల సూచించారు. డబ్బులతో ఓట్లు కొనుక్కొనే వ్యవస్థను ధ్వంసం చేయాలని పెట్టుబడి దారులు, డబ్బులు ఎరవేసి వారు ఉన్నంత కాలం మనం గెలవలేమన్నారు. ఈ ఉద్యమానికి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నామని అన్నారు. ఉద్యమాలకు పుట్టినిల్లు తెలంగాణ అని మన సమాజం ఎప్పుడు యాక్టివ్ గా ఉంటుందన్నారు. చైతన్యం మన లక్షణం. తెలంగాణ మట్టి ప్రజలు అన్యాయంను సహించరని చెప్పారు. మనది గొంతెమ్మ కోరిక కాదని న్యాయమైన కోరిక అన్నారు.ఈ దేశంలో బ్రాహ్మణ, వైశ్యులతో సహా అన్ని కులాలకు రిజర్వేషన్లు అందుతున్నాయని మనం న్యూనత భావనతో ఉండాల్సిన అవసరం లేదన్నారు. అంబేద్కర్ ప్రపంచ మేధావిగా గుర్తు పొందారని కులం మతం పేదరికం విజ్ఞానికి అడ్డం కాదని గుర్తు చేశారు. డబ్బులతో సీట్లు కొనుక్కున్న వారి వల్ల నాణ్యత కోల్పోతున్నాం తప్ప రిజర్వేషన్ల వల్ల కాదని ఈటల అన్నారు. బీసీ రిజర్వేషన్లు ఇప్పుడు కాకపోతే ఇంకెప్పుడూ రాదు అనే ఆలోచన తెలంగాణ సమాజం, బీసీ జాతుల్లో వచ్చింది. తొందర పడకండి ఈ రిజర్వేషన్లు ఎక్కడికి పోవని అందుకే మొన్న బంద్ విజయవంతం అయ్యిందని చెప్పారు. మీలాంటి సంఘాల పుణ్యమే బీసీ లీడర్ల గెలుపు అన్నారు. జేఏసీ అంటేనే ఒక్కటే జెండా ఒక్కటే ఎజెండా అని చ్నెప్పారు. రిజర్వేషన్ల అంశం కోట్ల మంది భవిష్యత్తుకు సంబంధించినదని మనం ఇక్కడ పిడికెడు మందిమే ఉన్నాము. ప్రజల ఆశయాలకి అనుగుణంగా మనం పని చెయ్యాలన్నారు. మంద కృష్ణ ఉద్యమం చూసి మోడీ ఒక మాట అన్నారు. 30 ఏళ్లుగా జరుగుతున్న ప్రజాస్వామ్య ఉద్యమం అణిచి వేసే అధికారం ఎవరికీ లేదు అని చెప్పారని గుర్తు చేశారు. మనకు అసాధ్యమైంది ఏమీ లేదాని కావాల్సింది కమిట్మెంట్ మాత్రమేనన్నారు. ఆశయాన్ని ముద్దాడే వరకు ఆగవద్దని చెప్పారు.

## దమ్ముంటే ఆ పథకం ఆపండి... సీఎం రేవంత్ రెడ్డికి కిషన్ రెడ్డి సవాల్



జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ ఓటర్లను బెదిరింపులకు గురిచేస్తోందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మండిపడ్డారు. సన్నబియ్యం పథకాన్ని ఆపేస్తామని ముఖ్యమంత్రి ప్రజలను భయపెడుతున్నారని, దమ్ముంటే ఆ పథకాన్ని ఆపి చూడాలని సవాల్ విసిరారు. హైదరాబాద్‌లో ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. "సన్నబియ్యం పథకం కాంగ్రెస్‌ది కాదు. ఇది ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దేశవ్యాప్తంగా అమలు చేస్తున్న ఉచిత బియ్యం పథకంలో భాగం. ఈ పథకంలో కేంద్రం కిలో బియ్యానికి రూ.42 భరిస్తుంటే, రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్నది కేవలం రూ.15 మాత్రమే. ఈ వాస్తవాన్ని దాచిపెట్టి, పథకాన్ని ఆపేస్తామని బెదిరించడం ఎన్నికల నియమావళిని ఉల్లంఘించడమే" అని స్పష్టం చేశారు. ఓటు వేయకపోతే పథకాలు ఆపేస్తామని బెదిరిం చడంపై ఇప్పటికే బీజేపీ తరఫున ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో మజ్లిస్ ఓట్లను దక్కించుకోవడానికే కాంగ్రెస్ పార్టీ బీజేపీపై విమర్శలు చేస్తోందని కిషన్ రెడ్డి ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం సొంతంగా అమలు చేస్తున్న ఏకైక పథకం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం మాత్రమేనని ఆయన ఎద్దేవా చేశారు. సీఎం హోదాలో ఉన్న వ్యక్తి ప్రజలను బెదిరించేలా మాట్లాడటం సరికాదని హితవు పలికారు. కిషన్ రెడ్డి చేసిన ఈ వ్యాఖ్యలతో ఉప ఎన్నికల ప్రచారం మరింత వేడెక్కింది.

# హనుమాన్ దేవాలయం అభివృద్ధికి సంపూర్ణ సహకారం





**పటాన్చెరు అక్షర విజేత :** పటాన్చెరు డివిజన్ పరిధిలోని నర్ర బస్తిలో గల హనుమాన్ దేవాలయం అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. ఆదివారం ఉదయం స్థానికులతో కలిసి హనుమాన్ దేవాలయాన్ని దర్శించుకున్నారు. అనంతరం కాలనీవాసులతో సమావేశమయ్యారు. పురాతన ఆలయాలను జీర్ణోద్ధరణ చేసేందుకు ప్రణాళిక బద్ధంగా కృషి చేస్తున్నామని తెలిపారు. హనుమాన్ దేవాలయం ఆధీనంలో గల భూమిలో భవనాన్ని నిర్మించి, ఆదాయం సమకూర్చేలా కృషి చేస్తామని తెలిపారు. శాశ్వత ప్రాతిపదికన ధూప దీప నైవేద్యాలకు ఆర్థిక ఇబ్బందులు లేకుండా భవనాన్ని నిర్మిస్తామని తెలిపారు. మున్నూరు కాపు సంఘం స్మశాన వాటికకు ప్రహరీ గోడ నిర్మాణానికి ప్రతిపాదనలు తయారు చేయాలని జిహెచ్ఎంసి అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో సంగం సీనియర్ నాయకులు నాయికోటి రాజు, కాసాల సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో మాగంటి సునీత భారీ మెజార్టీతో గెలవడం ఖాయం

### ప్రజలకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను మర్చిపోయిన కాంగ్రెస్ ప్రభుత్వం
### జూబ్లీహిల్స్ నియోజకవర్గ ప్రజలు కేసీఆర్ వైపే
### మాగంటి సునీతపై కాంగ్రెస్, బిజెపిలు యుద్ధం చేయడం అవసరమా?
### గతంలో ఎమ్మెల్యే అభ్యర్థి మరణిస్తే ఏకగ్రీవం చేయడం ఆనవాయితీ
### ధరూర్ మండలం మాజీ వైస్ ఎంపీపీ విజయ్ కుమార్



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో మాగంటి సునీత భారీ మెజార్టీతో గెలవడం ఖాయమని ధారూర్ మండల మాజీ వైస్ ఎంపీపీ విజయ్ కుమార్ అన్నారు. ఆదివారం ధారూరు మండలం మాజీ వైస్ ఎంపీపీ విజయ్ కుమార్ విలేకరులతో మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను మర్చిపోయిందని అన్నారు. మహిళలకు ప్రతినెల 2500 రూపాయలు ఇస్తామని చెప్పి మోసం చేసిందని అన్నారు. విద్యార్థినిలకు స్కూటీలు, తులం బంగారం, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన 420 హామీలను మర్చిపోయిందని అన్నారు.జూబ్లీహిల్స్ నియోజకవర్గం ప్రజలు కేసీఆర్ వైపే ఉన్నారని అన్నారు. మాగంటి గోపీనాథ్ చేసిన సేవలు ప్రజల్లో ఎప్పటికీ మరువలేరని కొనియాడారు. ప్రస్తుత ఉప ఎన్నికల్లో మాగంటి సున్నితను భారీ మెజార్టీతో గెలిపించడానికి అన్ని వర్గాల ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం పై విరక్తి చెందారని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చలేని అసమర్థ ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని మండిపడ్డారు. ప్రస్తుత ఉప ఎన్నికల్లో మాగంటి సునీత పై కాంగ్రెస్, బిజెపిలు ఉన్న మంత్రుల చే ప్రచారం చేయించడం అవసరమా అని ప్రశ్నించారు. భర్త చనిపోయిన బాధలో ఉన్న మాగంటి సునీతకు అన్ని వర్గాల ప్రజలు మద్దతు తెలుపుతున్నారని అన్నారు. ఎట్టకేలకు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో మాగంటి సునీత భారీ మెజార్టీతో గెలవడం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు. వికారాబాద్ జిల్లా ధరూర్ మండలం నుండి బిఆర్ఎస్ పార్టీ నాయకులం అందరం కలిసి మాగంటి సునీత గెలుపు కోసం ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నామని అన్నారు. ఏది ఏమైనా జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి విజయ ఢంకా మోగించడం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేగా ఉన్న మాగంటి గోపీనాథ్ ఆకస్మిక మృతి వల్ల ఏర్పడిన ఉప ఎన్నికల్లో ఆ పార్టీ తరఫున ఆయన భార్యకు సానుభూతి ఓట్లు ఎక్కువగా వచ్చే అవకాశాలు మెండుగా ఉన్న సమయంలో కాంగ్రెస్ బిజెపి పార్టీలు కలిసి యుద్ధం అవసరమా అని ప్రశ్నించారు. గతంలో ఎమ్మెల్యేగా ఉన్న వ్యక్తి మరణిస్తే వారి కుటుంబ సభ్యులకు ఏకగ్రీవం చేసే సంప్రదాయం మర్చిపోయారా అని ప్రశ్నించారు. ఏదేమైనా జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి భారీ మెజార్టీతో గెలవడం ఖాయమని అన్నారు.

# వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి పట్లోళ్ల రఘువీరా రెడ్డికే కేటాయించాలి

### 25 సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీ ఎదుగుదల కోసం కృషిచేసిన మహోన్నత వ్యక్తి రఘువీరారెడ్డి
### కష్టకాలంలో కాంగ్రెస్ పార్టీని ఆదుకున్న నాయకుడు
### జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవిని సమర్థవంతంగా నిర్వహించే సత్తా ఉన్న నాయకుడు
### యూత్ కాంగ్రెస్ వికారాబాద్ నియోజకవర్గ వైస్ ప్రెసిడెంట్ పట్లోళ్ల అవినాష్ రెడ్డి



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవిని పట్లోళ్ల రఘువీరా రెడ్డికే కేటాయించాలని యూత్ కాంగ్రెస్ వికారాబాద్ నియోజకవర్గ వైస్ ప్రెసిడెంట్ పట్ల అవినాష్ రెడ్డి అన్నారు. ఆదివారం యూత్ కాంగ్రెస్ వికారాబాద్ నియోజకవర్గం వైస్ ప్రెసిడెంట్ పట్ల అవినాష్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ, సుమారు 25 సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీ ఎదుగుదల కోసం కృషిచేసిన మహోన్నత వ్యక్తి పట్లోళ్ల రఘువీరా రెడ్డి అని కొనియాడారు. కష్ట కాలంలో పార్టీని విడవకుండా ఆదుకున్న నాయకుడని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఎన్ని ఆఫర్లు వచ్చినా పార్టీ మారని మహోన్నత వ్యక్తి అని అన్నారు. ధరూర్ మండలంలో రఘువీరా రెడ్డి వల్లనే కాంగ్రెస్ పార్టీ క్యాడర్ ఎక్కువగా ఉందని అన్నారు. వికారాబాద్ ఎమ్మెల్యే, అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ గెలుపు కోసం కృషి చేసిన పట్లోళ్ల రఘువీరా రెడ్డికి వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి ఇవ్వాలని అన్నారు.

# ప్రిన్సిపల్ వేధింపులపై అధికారుల సుదీర్ఘ విచారణ

### విద్యార్థులను విచారించిన సాంఘిక సంక్షేమ శాఖ జోనల్ చైర్మన్ నిర్మల
### రెసిడెన్షియల్ కళాశాలను సందర్శించిన షాద్ నగర్ ఏసిపి లక్ష్మీనారాయణ
### రెసిడెన్షియల్ కళాశాల ప్రిన్సిపల్ శైలజ తీరుపై సర్వత్ర విమర్శలు
### విచారణ కమిటీ వేసి వాస్తవాలను విచారించి చర్యలు చేపడతామని ప్రకటించిన అధికారులు




**అక్షర విజేత షాద్నగర్ :** షాద్ నగర్ పట్టణ కేంద్రంలోని సాంఘిక సంక్షేమ శాఖ నాగర్ కర్నూల్ గురుకుల కళాశాల విద్యార్థుల పట్ల ప్రిన్సిపల్ శైలజ అవలంబిస్తున్న తీరుపై సర్వత్ర విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఆదివారం కళాశాల విద్యార్థినిలు పెద్ద ఎత్తున షాద్ నగర్ చౌరస్తా, 44 నెంబర్ జాతీయ రహదారిపై ఆందోళనలు గంటల పాటు నిర్వహించిన సంగతి విధితమే. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ శైలజ వ్యవహార తీరును తప్పుపడుతూ విద్యార్థులు చర్యలు చేపట్టాలంటూ న్యాయం కోసం రోడ్డు ఎక్కారు. ఈ నేపథ్యంలో సాంఘిక సంక్షేమ శాఖ జోనల్ చైర్మన్ నిర్మల అదేవిధంగా స్థానిక ఏసిపి లక్ష్మీనారాయణ పట్టణ సిఐ విజయ్ కుమార్ తదితరుల సహకారంతో విద్యార్థులను ఆందోళన శాంతింపజేసి వారి సమస్యలను వేరువేరుగా అడిగి తెలుసుకున్నారు. ఈ క్రమంలో కళాశాల భవనానికి చేరుకున్న సాంఘిక సంక్షేమ శాఖ అధికారులతో పాటు ఏసిపి లక్ష్మీనారాయణ సిఐ విజయకుమార్ తదితరులు అక్కడికి చేరుకొని విద్యార్థుల సమస్యలను వారితో అడిగి తెలుసుకున్నారు. గురుకులంలో ప్రిన్సిపల్ శైలజ విద్యార్థుల పట్ల వ్యవహరిస్తున్న వేధింపులకు చర్యలు తీసుకోవాలని విద్యార్థులు సంక్షేమ శాఖ అధికారులతో పాటు స్థానిక పోలీసులకు దృష్టికి తీసుకోవచ్చారు. విద్యార్థుల దగ్గర ఫీజులు అనైతికంగా వసూలు చేయడం, వంట సరుకులు దొంగతనంగా బయటకి తరలించడం, అదేవిధంగా భోజనాలకు సంబంధించి తమకు ఇబ్బందులకు గురి చేయడం అనేక అక్రమాలతో పాటు బెదిరింపులు వసూళ్లకు పాల్పడుతున్న ప్రిన్సిపల్ శైలజ పై చర్యలు తీసుకోవాలని దీనికి సంబంధించిన అనేక ఆధారాలు కూడా విద్యార్థుల వద్ద ఉన్నట్లు ఈ విచారణలో పేర్కొన్నారు. పోలీసులతోపాటు సాంఘిక సంక్షేమ అధికారులు కూడా విద్యార్థులను వేర్వేరుగా అనేక విషయాలు అడిగి తెలుసుకున్నారు. వివాదాస్పదంగా మారిన ఈ సంఘటన పట్ల పోలీస్ శాఖ కూడా ప్రిన్సిపల్ వ్యవహరిస్తున్న తీరును పరిశీలించారు. విద్యార్థులతో పాటు రెసిడెన్షియల్ సిబ్బందితో ఏసిపి లక్ష్మీనారాయణ, సీఐ విజయ్ కుమార్ సైతం మాట్లాడి వాస్తవాలను విచారించారు. విద్యార్థులు రోడ్లపైకి రావడం మంచి పరిణామం కాదని ఏవైనా సమస్యలు ఉంటే ఉన్నతాధికారులు వెంటనే శాఖ పరంగా చర్యలు తీసుకోవాలని విద్యార్థులు రోడ్లపైకి వచ్చి శాంతిభద్రతలకు భంగం కల్పిస్తే ఇలా అని పోలీసులు తమదైన శైలిలోనే సాంఘిక సంక్షేమ శాఖ సిబ్బందిని మందలించారు. విద్యార్థుల సమస్యల పట్ల ఉన్నతాధికారులు సానుకూలంగా స్పందించాలని అదేవిధంగా వాస్తవాలు ఏమిటో తెలుసుకోవాలని విద్యార్థులు రోడ్లపైకి రావడం మంచి పరిణామం కాదని పోలీసులు సంబంధిత శాఖ అధికారులకు తెలియజేశారు. ఉదయం నుండి సాయంత్రం వరకు జరిగిన పరిణామాలను ఈ సందర్భంగా విచారించారు. ఉదయం నుండి విద్యార్థులు ఎలాంటి అన్నపానీయాలు ముట్టుకోకుండా న్యాయం కోసం కళాశాల ముందు కూడా బిస్మించుకో కూర్చున్నారు. పోలీస్ స్టేషన్ నుండి ప్రత్యేక వాహనాల్లో కళాశాలకు తరలించిన విద్యార్థులు ఆ తర్వాత కళాశాల లోపటికి వెళ్లకుండా బయట బైఠాయించారు. ఈ సందర్భంగా మరోసారి సంబంధిత శాఖ అధికారులు అదేవిధంగా పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని విద్యార్థులతో మాట్లాడారు. ఈ సంఘటనపై విచారణ కమిటీ నియమించి ఉన్నతాధికారులకు వాస్తవాలు తెలియజేస్తామని విద్యార్థులు శాంతించాలని యధావిధిగా చదువులు కొనసాగించాలని అధికారులు కోరుతున్నారు..

# మెదక్ జిల్లాలో నేడు విద్యుత్ వినియోగదారుల దినోత్సవం

### జిల్లా విద్యుత్ శాఖ అధికారి నారాయణ నాయక్






**అక్షర విజేత మెదక్ :** మెదక్ జిల్లా పరిధి లోని విద్యుత్ వినియోగదారుల సమస్యలను పరిష్కరించేందుకు విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో నేడు సోమవారం రోజున విద్యుత్ వినియోగదారుల దినోత్సవం కన్జ్యూమర్ డే నిర్వహించనున్నారు. జిల్లా విద్యుత్ శాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్ (ఎస్ఈ) నారాయణ నాయక్ తెలిపారు ఈ కార్యక్రమం ద్వారా విద్యుత్ వినియోగదారులు తమ సమస్యలను నేరుగా అధికారులకు తెలియజేసి సమస్యలను పరిష్కారం పొందే అవకాశం కలుగుతుందని పేర్కొన్నారు. జిల్లాలోని తూప్రాన్ మెదక్ డివిజన్లో – సబ్ డివిజన్లో మరియు సెక్షన్ కార్యాలయాల్లో ప్రత్యేక ఫిర్యాదు స్వీకరణ కేంద్రాలు ఏర్పాటు చేయబడ్డాయి. వినియోగదారులు తమ ప్రాంతంలోని ఏఈ, లతో నేరుగా సమావేశమై ఫిర్యాదులు ఇవ్వవచ్చు. అని జిల్లావిద్యుత్ శాఖ అధికారి నారాయణ నాయక్ తెలిపారు

# ప్రీ ప్రైమరీ విద్యా బోధించుటకు దరఖాస్తుల స్వీకరణ

### చివరి తేదీ 7- 11- 25



**అక్షర విజేత నర్సింహుల పేట :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రయోగాత్మకంగా ప్రవేశపెడుతున్న విద్యా పథకం ప్రీ ప్రైమరీ ( కిండర్ గార్డెన్) విద్య, ఈ విద్య లో చిన్నారి యొక్క అభ్యాస ప్రయాణంలో మొదటి దశ. ఈ దశలో సాధారణంగా3 నుండి 6 సంవత్సరాల వయసుగల పిల్లల కొరకు ఉద్దేశించిన పథకం, ప్రీ ప్రైమరీ విద్య ముఖ్య ఉద్దేశం.

1) చిన్నారిని అధికారిక పాఠశాలకు విద్యకు సిద్ధం చేయడం

2) చిన్నారిలో అక్షరాస్యత, సంఖ్యా పరిజ్ఞానం, నైపుణ్యాలు అభివృద్ధి చేయడం

3) ఈ విద్యలో పిల్లలకు ఆట, పాట, సంగీతం, డ్రాయింగ్, నేర్పిస్తారు పిల్లల అభిరుచులు, సామర్థ్యాలు, దృష్టిలో పెట్టుకొని చక్కటి కోర్సులు నేర్పిస్తారు. నర్సింహులపేట మండలంలోని బొడ్కా తండా మండల పరిషత్ ప్రైమరీ స్కూల్ నందు, ప్రీ ప్రైమరీ విద్య,పై నైపుణ్యాలను బోధించుటకు గాను, రెండు ఖాళీలు కలవు, ఒక ఉపాధ్యాయ పోస్ట్, ఒక ఆయా పోస్టు ఖాళీలు ఉన్నాయని,ఉపాధ్యాయ పోస్టుకు దరఖాస్తూ చేసుకొనే అభ్యర్థులు ఇంటర్మీడియట్ లేదా సమానమైన విద్యార్హతలు కల్గి ఉండాలని, ఆయా పోస్టుకు 7వ,తరగతి ఉత్తీర్ణత కలిగి ఉండాలని, బోధకులకు నెలకు గౌరవ వేతనం 8000/ రూపాయలు, ఆయాకు నెలకు 6000/ రూపాయలు గౌరవ వేతనం ఇవ్వబడుతుందని, అభ్యర్థులు నోటిఫికేషన్ తేదీ1-11-2025 నాటికి 18-44 సంవత్సరాల వయసులోపు కలిగి ఉండాలని, ఎస్సీ,ఎస్టీ,బీసీ, ఈ. డబ్ల్యూ.ఎస్, 5. సంవత్సరాలు, మాజీ సైనికులకు 3. సంవత్సరాలు, వికలాంగులకు 10. సంవత్సరాల వయోసడలింపు వర్తిస్తుందని, ఆసక్తి కలిగిన అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరడమైనది. దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు స్థానిక జిల్లా నివాసై ఉండాలి స్థానిక మండలనివాసై అదే గ్రామ పంచాయతీకి సంబంధించిన వ్యక్తులై స్థానిక నివాసం కలిగి ఉండాలి, ఆసక్తి కలిగిన అభ్యర్థులు 7-11-2025 సాయంత్రం ఐదు గంటల లోపు మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించవలసిందిగా మండల విద్యాశాఖ అధికారి బి రామ్మోహన్రావు పత్రికా ప్రకటనలో తెలిపారు.

# మధుమేహం నియంత్రణలో ఉంచుకోవాలి లయన్ పల్లెర్ల రవీందర్ గుప్త

### తూప్రాన్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత షుగర్ పరీక్షా శిబిరం ప్రారంభం



**అక్షర విజేత మాసాయిపేట :** మెదక్ జిల్లా తూప్రాన్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత షుగర్ పరీక్షా శిబిరం ఆదివారం ఉదయం లాంఛనంగా ప్రారంభమైంది. లయన్స్ క్లబ్ అధ్యక్షులు, నాచారం దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ లయన్ పల్లెర్ల రవీందర్ గుప్త శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడుతూ, మధుమేహం మన ఆరోగ్యానికి సైలెంట్ కిల్లర్ లాంటిదే. దానిని క్రమం తప్పకుండా పరీక్షించుకోవడం, నియంత్రణలో ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. సుష్మా హాస్పిటల్ ఆవరణలో ప్రతి రోజు సాధారణ షుగర్ స్క్రీనింగ్ క్యాంప్ కొనసాగుతుండగా, ప్రతి ఆదివారం ప్రత్యేక "మేఘా క్యాంప్" నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రోగ్రామ్ చైర్మన్ లయన్ బుడ్డ భాగ్యరాజ్ మాట్లాడుతూ, మధుమేహం అనేది రక్తంలో గ్లూకోజ్ స్థాయిలు అధికంగా ఉండే వ్యాధి. ఇది శరీరం తగినంత ఇన్సులిన్ ఉత్పత్తి చేయకపోవడం లేదా దానిని సరిగా వినియోగించకపోవడం వల్ల ఏర్పడుతుంది అని వివరించారు. డాక్టర్ ప్రదీప్ సింహ మాట్లాడుతూ, అధిక దాహం, తరచుగా మూత్రవిసర్జన, అకస్మాత్తుగా బరువు తగ్గడం, అలసట వంటి లక్షణాలు మధుమేహ సూచనలు కావచ్చు. గ్లూకోజ్ మన కండరాలకు ప్రధాన ఇంధనం అని అన్నారు. లయన్ లేడీ డాక్టర్ సుష్మాదేవి మాట్లాడుతూ, ఇన్సులిన్ హార్మోన్ మనం తీసుకునే ఆహారంలోని గ్లూకోజ్ను కణాలలోకి చేర్చడానికి సహాయపడుతుంది. అందువల్ల దాని సక్రమ ఉత్పత్తి అత్యంత కీలకం అన్నారు. లయన్ డాక్టర్ జానకిరామ్ సి.ఆర్ మాట్లాడుతూ, మధుమేహం కనిపించని వ్యాధి అయినా దాని ప్రభావం విస్తారమైనది. మానసిక ప్రశాంతత, వ్యాయామం, సమయపాలన ద్వారా దీనిని నియంత్రించవచ్చు. ఉచిత షుగర్ స్క్రీనింగ్ ద్వారా ప్రజలు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో లయన్ మహమ్మద్ హమ్మద్, లయన్ డాక్టర్ అప్సర్ భాయ్, లయన్ తాడూరు కృష్ణా రెడ్డి, లయన్ జగ్గన్నగారి దామోదర్ రెడ్డి, డాక్టర్ సింధు, కొక్కొండ లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అనుచిత వ్యాఖ్యలు చేసిన సీఎం రేవంత్ దిష్టిబొమ్మను దహనం చేసిన బీజేపీ నాయకులు



**అక్షర విజేత నర్సింహులపేట :** జూబ్లిహిల్స్ ఉపఎన్నిక ప్రచారంలో భాగంగా సీ.ఎం, రేవంత్ రెడ్డి, దేశ సైన్యంపై, కేంద్రప్రభుత్వం, బీజేపీ పార్టీపై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ ముఖ్యమంత్రి దిష్టిబొమ్మను బి. జె. పి, మండలపార్టీ నాయకులు ఆదివారంరోజున అంబేద్కర్ సెంటర్ లో దహనం చేశారు. ఈ సందర్భంగా పార్టీ . మండల అధ్యక్షులు సూరబోయిన సతీష్ మాట్లాడుతూ సీ.ఎం, చేసిన వ్యాఖ్యలను వెనుకకు తీసుకొని క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. అధికార దుర్వినియోగంతో జూబ్లిహిల్స్ఉప ఎన్నికల్లో ప్రజలకు మాయమాటలు చెప్పి గెలిచేందుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని ఆరోపించారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శులు ఏరానాగి కుమారస్వామి, అలకుంట్ల జంపయ్య, మండల ఉపాధ్యక్షులు మేరుగు యాకయ్యగౌడ్, నేలకుర్తి సత్యనారాయణ రెడ్డి, సీనియర్ నాయకులు దాసరి వీరన్న, కాలు నాయక్ తదితరులు పాల్గొన్నారు

# ముద్దేం గూడెం గ్రామంలో కరెంటు సమస్యలు పట్టించుకోని అధికారులు





**అక్షర విజేత, రంగారెడ్డి జిల్లా ప్రతినిధి :** రంగారెడ్డి జిల్లా, చేవెళ్ల నియోజకవర్గం,షాబాద్ మండలం, ముద్దెంగూడెం గ్రామంలో,ఓల్డ్ గ్రామపంచాయతీ దగ్గర,రెండు సంవత్సరాల నుంచి కరెంటు ప్రాబ్లం ఉందని కరెంటు ఆఫీసర్లకు గ్రామస్తులు ఎంత మెర పెట్టుకున్న పట్టించుకోవడం లేదు, కరెంటు వైరు పూర్తిగా తెగ్గిపోయి ఒకటే పురి మీద ఉందని లైన్మెన్ ఫీల్డ్ ఆఫీసర్ పరశురాం, కు ఎంత చెప్పినా పట్టించుకోవడం లేదు. అడిగితే డబ్బులు ఇవ్వండి, చేయిస్తా లేదంటే ఊరుకోండి, అని అంటున్నాడు, అదేవిధంగా ఊర్లో ప్రైవేట్ పండ్ల పైన ఆసక్తి ఎక్కువ చూపిస్తాడు పబ్లిక్ సమస్యలు ఉంటే పట్టించుకోని పట్టించుకోడు, గట్టిగా అడిగితే డబ్బులు ఇయ్యండి చేస్తాను అని అంటాడు,అలాగే మా విలేజ్లో కరెంట్ సమస్యలు చాలా ఉన్నందువలన విద్యుత్ అధికారుల్ని బాగు చేయించాలని, అలాగే పరుశు రాం అనే వ్యక్తి పైన చర్య తీసుకోవాలని ముద్దెంగూడెం గ్రామస్తులు కోరుతున్నారు,

# కార్తీక దీపోత్సవానికి నూనె క్యాన్ల వితరణ




**అక్షర విజేత,గణపురం :** గణపురం మండల కేంద్రంలోని కాకతీయుల కళాక్షేత్రం గా ప్రసిద్ధిగాంచిన చారిత్రక సంపద శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో నవంబర్ 5వ తేదీన నిర్వహించే కార్తీక దీపోత్సవానికి జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని వంద పడకల ఆసుపత్రి శానిటేషన్ సూపర్వైజర్ జీడి రాజుకుమార్ సంధ్య దంపతులు, తెలంగాణ డయాగ్నొస్టిక్స్ లోని రేడియోగ్రాఫర్ జాన్ మనీషా ఆదివారం నూనె క్యాన్లను అందజేశారు. ఈ సందర్భంగా వారు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం అర్చకులు నాగరాజు ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు. ఆలయానికి నూనె క్యాన్లను అందజేసిన వారికి కోటగుళ్లు పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.

# యాదవ సంఘాలు ఐక్య కార్యాచరణతో యాదవ రాజు కాటమరాజు

# రాజనీతిజ్ఞుడు బిపి మండల్ విగ్రహాలను ప్రతి నియోజకవర్గ కేంద్రాల్లో ఏర్పాటు చేయాలి



సమాజ గౌరవానికి, ఐక్యతకు సంకేతంగా విగ్రహాల ప్రతిష్ఠ







**అక్షర విజేత,ములుగు జిల్లా ప్రతినిధి:-** దేశంలో సామాజిక న్యాయం, సమానత్వం కోసం అనేక గొప్ప నాయకులు, చరిత్రలో చిరస్థాయిగా నిలిచారు. అలాంటి వారిలో యాదవ రాజు కాటమరాజు మరియు రాజనీతిజ్ఞుడు బిపి మండల్ పేర్లు ప్రత్యేక స్థానం పొందాయి. వీరి సేవలు, త్యాగాలు, దార్శనికత యాదవ సమాజానికే కాకుండా, మొత్తం భారత దేశానికీ మార్గదర్శకాలు. ఇప్పుడు సమాజం ఎదుర్కొంటున్న సవాళ్లను దృష్టిలో ఉంచుకుని, ప్రతి యాదవ నియోజకవర్గ కేంద్రంలో ఈ ఇద్దరు మహానుభావుల విగ్రహాలను ప్రతిష్ఠించడం అత్యంత అవసరమని యాదవ సంఘాలు భావిస్తున్నాయి.

**కాటమరాజు ధైర్యం, స్వాభిమానానికి ప్రతీక**

కాటమరాజు భారత చరిత్రలో ఒక గర్వకారణం. ఆయన యాదవ వంశానికి చెందిన వీరరాజు. సమానత్వం, న్యాయం, ప్రజాహితం ఆయన పాలనలో ప్రధానంగా నిలిచాయి. ఆయన ధైర్యసాహసాలు, సాంఘిక చైతన్యం యుగయుగాల పాటు స్ఫూర్తిగా నిలుస్తున్నాయి. కాటమరాజు కేవలం రాజు మాత్రమే కాదు ప్రజల రాజు. సమాజంలో ఉన్న వర్గ విభజనలకు వ్యతిరేకంగా పోరాడిన ప్రజానాయకుడు. ఈ విగ్రహాల ద్వారా ఆయన వారసత్వాన్ని యువతకు పరిచయం చేయడం సమాజం బాధ్యత.

**బిపి మండల్ రాజకీయ చైతన్యానికి మూర్తిరూపం**

బిందేశ్వరి ప్రసాద్ మండల్ (బిపి మండల్) భారత రాజ్యాంగ స్ఫూర్తిని జీవింపచేసిన నాయకుడు. ఆయన రూపొందించిన మండల్ కమిషన్ నివేదిక బీసీలకు సామాజిక, విద్యా, ఆర్థిక న్యాయం అందించే పునాది వేసింది. ఆయన ధైర్యం వల్లే బీసీ వర్గాలు ప్రభుత్వ సేవల్లో, విద్యలో, రాజకీయాల్లో తమ హక్కులను పొందగలిగాయి. బిపి మండల్ విగ్రహాలు ప్రతి నియోజకవర్గంలో ప్రతిష్ఠించబడితే, ఆ సమాజ చైతన్యానికి ప్రేరణగా నిలుస్తాయి.

**విగ్రహాల ప్రతిష్ఠ సమాజ ఐక్యతకు పునాది**

విగ్రహాల ప్రతిష్ఠ అనేది కేవలం సాంప్రదాయ కార్యక్రమం కాదు. అది ఒక ఆత్మగౌరవ యజ్ఞం. ప్రతి నియోజకవర్గ కేంద్రంలో కాటమరాజు, బిపి మండల్ విగ్రహాలు ఏర్పాటు చేయడం ద్వారా యాదవ సమాజం తన గౌరవాన్ని, చరిత్రను తిరిగి గుర్తించుకుంటుంది. ఈ విగ్రహాలు యువతకు స్ఫూర్తి స్థావరాలు అవుతాయి. ప్రతి ఒక్కరు సమాజ చరిత్ర, మహానుభావుల సేవల గురించి తెలుసుకునేలా అవగాహన సదస్సులు, సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహించాలి.

**ఐక్య కార్యాచరణ అవసరం**

యాదవ సమాజం వివిధ ప్రాంతాల్లో ఉన్నప్పటికీ, లక్ష్యం ఒక్కటే %-% సమాజ అభివృద్ధి. కాబట్టి, అన్ని యాదవ సంఘాలు, జేఏసీలు, విద్యార్థి సంఘాలు, సేవా సంస్థలు కలిసి ఒకే వేదికపై ఐక్య కార్యాచరణ చేపట్టాలి. విగ్రహాల ప్రతిష్ఠ కోసం నిధుల సమకూర్చడం, స్థలాలను గుర్తించడం, ప్రభుత్వ సహకారం తీసుకోవడం వంటి చర్యలు సమిష్టిగా సాగాలి. ఐక్యతే సమాజ బలం. విభజనలతో కాకుండా కలసికట్టుగా నడిస్తేనే సమాజ గౌరవం పెరుగుతుంది.

**భవిష్యత్ తరాలకు స్ఫూర్తి**

ఇలాంటి విగ్రహాలు, స్మారకాలు కేవలం రాతి రూపాలుగా కాకుండా, చైతన్య చిహ్నాలుగా నిలుస్తాయి. యువతలో చరిత్ర పట్ల గౌరవం పెరుగుతుంది. కాటమరాజు ధైర్యం, బిపి మండల్ దార్శనికత %-% ఈ రెండింటి సమ్మేళనం యాదవ సమాజానికి దారిచూపే దీపమంతమైన దిశగా మారుతుంది. సమాజ గౌరవం నిలుపుకోవాలంటే చరిత్రను సజీవంగా ఉంచాలి. కాటమరాజు, బిపి మండల్ విగ్రహాల ప్రతిష్ఠతో యాదవ సమాజం తన ఐక్యతను, బలం, చరిత్రను ప్రపంచానికి తెలియజేయగలదు. ఇది కేవలం విగ్రహ ప్రతిష్ఠ కాదు ఎ యాదవ ఆత్మగౌరవ పునరుద్ధరణ. యాదవుల ఐక్యత, శక్తి, గౌరవం ప్రజల్లో స్పష్టంగా ప్రతిఫలిస్తుంది. యాదవ సమాజం యొక్క పూర్వ చరిత్ర, ఆత్మగౌరవానికి అంకితమైన మహత్తర యజ్ఞం అవుతుంది.

సిద్ది రమేష్ యాదవ్ యాదవ జేఏసీ సెల్:9866050874

# బస్తీలల్లో తీవ్రంగా వరద ముప్పు పెరగడంతో అనేక ఇబ్బందులు పడుతున్న స్థానిక ప్రజలు








జవహర్ నగర్ నా గుండె కాయ అన్న ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి,స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు,మున్సిపల్ కమిషనర్ కూడా అటూ వైపు చూడకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ప్రజలు..

**అక్షర విజేత, కాప్రా జవహర్ నగర్ :** మేడ్చల్ జిల్లా కాప్రా మండలం జవహర్ నగర్ మున్సిపల్ పరిధిలోని అనేక కాలనీలు ఈ మధ్య రెండు తెలుగు రాష్ట్రాల్లో కురిసిన భారీ వర్షాలు,తుపాన్ ల కారణంగా జయశంకర్ నగర్,కె.సి.ఆర్ నగర్,న్యూ దేవేందర్ నగర్ వంటి బస్తీలలో వరద ముప్పు తీవ్రంగా పెరగడంతో స్థానిక ప్రజలు పడుతున్న సమస్యల పరిష్కారంపై నడుం బిగించిన బిజెపి నాయకులు.ఈ ప్రాంతాలలోని రోడ్లు ఇప్పుడు చెరువులు,వాగులను తలపిస్తున్నాయి.రోడ్ల పై పెద్ద పెద్ద కయ్యలు కోసుకుపోవడంతో వాహనాలరాకపోకలుఆగిపోయాయి.పిల్లలు,వృద్ధులు నడవటానికి అనేక ఇబ్బందులకు గురౌతున్నారు.డెంటల్ కాలేజ్,రాజీవ్ గాంధీ నగర్,గబ్బిలాల పేట నుండి వచ్చే మురుగునీరు డ్రైనేజ వర్షపు నీటితో కలిసి రోడ్ల మీదుగా ప్రవహిస్తూ ఈ ప్రాంతాలను కలుషితం చేస్తోంది. ఈకారణంగామలేరియా,డెంగ్యూ,టైఫాయిడ్ లాంటి ప్రాణాంతక వ్యాధులతో పాటు చర్మ వ్యాధులు,డైరియా,శ్వాస కోశ వ్యాధులతో స్థానిక ప్రజలు నరకయాతన అనుభవిస్తున్నారు. కాలినాలో చేసుకుని బతుకీడ్చే నిరుపేదలు వారి ఆదాయంలో సగానికి పైగా రోగాలకే ఖర్చు చేస్తూ అప్పులపాలౌతున్నారు. పదేళ్ల కెసిఆర్ పాలనలో ఎమ్మెల్యేగా మంత్రిగా ఉన్న మల్లారెడ్డి గాని,రెండేండ్ల ఇందిరమ్మ పాలనలో అధికార పార్టీ నాయకులు గాని ఈ కాలనీల లోని ఏ ఒక్క సమస్యను గూడా పరిష్కరించకపోవడం పాలనా వైఫల్యానికి నిలువెత్తు నిదర్శనం. ఇంత జరుగుతున్న ఈ ప్రాంతాలను స్థానిక ఎమ్మెల్యే గాని,అధికార పార్టీకి సంబంధించిననాయకులు ,మున్సిపల్ కమిషనర్ గాని పరిశీలించకపోవడంపై ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.వందలాది కుటుంబాలు మురికినీటి మధ్య జీవనాన్ని కొనసాగిస్తూ ప్రభుత్వ సహాయం కోసం ఎదురు చూస్తున్నాయి. ప్రజలు అత్యవసర ప్రాధాన్యతతో డ్రైనేజ్ శుభ్రపరచడం,ఫ్రాగింగ్ పరీక్షలు చేయించడం,తాత్కాలిక వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలని,గబ్బిలాల పేట,శాంతి నగర్,గిరి ప్రసాద్ నగర్,నందమూరి నగర్, కేసీఆర్ నగర్,జయ శంకర్ నగర్,కార్మిక నగర్,తదితర మురికి వాడల్లో వీధుల్లో భూగర్భ డ్రైనేజీలు,సిమెంట్ రోడ్లు,వేయాలని వరద నీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో జవహర్ నగర్ తూర్పు శాఖ బీజేపీ అధ్యక్షులు కర్రపుడి జోగారావు,రాష్ట్ర నాయకులు మహిపాల్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి డాక్టర్ యాదగిరి,సీనియర్ నాయకులు గిరి కత్తుల,వెంకన్న,జర్నలిస్ట్ శంకరాచారి,బాలు నాయక్,శ్రీధర్,మహేందర్,వంశీ తో పాటు కాలనీవాసులు ప్రజలు పాల్గొన్నారు.

# ఎన్కతలలో రుద్ర మైసమ్మ తల్లిని కూల్చివేస్తే ఇక ఉద్యమమే

మైసమ్మ ఆలయాన్ని రక్షించుకుందాం

ఇండస్ట్రియల్ పార్క్ కోసం ప్రభుత్వం రైతుల భూములను స్వాధీనం

ఎన్కతల గ్రామ రైతులను నమ్మించి మోసం చేసిన అధికారులు

బజరంగ్దళ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు శివరాం





**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** వికారాబాద్ జిల్లా మోమిన్ పెట్ మండల పరిధిలోని ఎన్కతల గ్రామంలో మాదిగోని గుట్ట ప్రాచీన మైన గుడి చరిత్ర పరిసర ప్రాంత ప్రజలు కార్యకర్తలు హిందూ బంధువులు బజరంగ్దళ్ రాష్ట్ర అధ్యక్షులు శివరాంతో కలిసి వచ్చి గుడి చరిత్ర వివరంగా వారికి జరిగిన అన్యాయాలను వివరించారు. సమాజానికి న్యాయం చేసే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.కార్యకర్తలతో వారు మాట్లాడుతూ మాదిగోనీ గుట్టలో రుద్ర మైసమ్మ ఉట్టికి చాలా పవిత్రమైన దేవస్థానం కూల్చడం కుట్ర చేస్తే ఇక ఉద్యమమే అని అన్నారు.అభివృద్ధి పేరుతో మైసమ్మ ఆలయాన్ని కూల్చివేస్తామనడం సరైనది కాదని టీజీఐఐసీ అధికారులు కూల్చివేతకు గురి చేస్తే బజరంగ్దళ్ ఎట్టి పరిస్థితుల్లోనైనా పోరాడటానికి సిద్ధంగా ఉన్నాం అని హెచ్చరించారు. 198 సర్వే నెంబర్ ప్రభుత్వ భూమిలో అనాదిగా మైసమ్మ గుడి ఉంటున్నారు.ఇక్కడ కొలువైన మైసమ్మ తల్లిని తరాలుగా కొలుస్తున్నట్లు తెలిపారు. ఇక్కడి భూమిని రైతులకు కేటాయించడంతో దశాబ్దాలుగా గ్రామ రైతులు సాగు చేసుకుంటున్నట్లు తెలిపారు. ఇటీవల పారిశ్రామిక అభివృద్ధి కోసం ఈ భూమిని ఆనాటి బిఆర్ఎస్ ప్రభుత్వం సేకరించి టీజీఐఐసీకి అప్పగించిందన్నారు. కాగా పరిశ్రమల అభివృద్ధి కోసం పనులు చేపట్టారన్నారు. ఇందులో భాగంగా మైసమ్మ గుడిని తొలగించేందుకు ఐఐసి అధికారులు సిద్ధమయ్యారని అన్నారు. తరాలుగా తాము కొలుస్తున్న అమ్మవారి గుడిని తొలగించడం సరైనది కాదని ఐఐసీ అధికారులకు పనులు నిలిపివేయవలసిందిగా డిమాండ్ చేశారు. ఆదేవిధంగా గుడికి కేటాయించిన 11 ఎకరాల భూమిని భూమి పోయిన రైతులకు ప్రతి ఇంట్లో ఒక జాబు ఇవ్వాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా బిజెపి మాజీ అధ్యక్షులు కొప్పుల రాజశేఖర్ రెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు జి శివరాజ్ ప్రధాన కార్యదర్శి మాధవి కార్యదర్శి లక్ష్మయ్య సోషల్ మీడియా ఇన్చార్జి రాఘవేందర్ మీడియా ఇన్చార్జి మోహన్ రెడ్డి విజయలక్ష్మి పట్టణ ప్రధాన కార్యదర్శి డి శ్రీనివాస్ సీనియర్ నాయకులు సుధాకర్ ఆనార్ కొండల్ రెడ్డి శ్రీనివాస్ శ్రీకాంత్ ఎన్కతల గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ప్రభావవంతుల ముందు విధేయత బలహీనులపై దౌర్జన్యం ఎల్పీ విప్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**అక్షర విజేత, కుత్బుల్లాపూర్ :-** బిఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఆదేశాల మేరకు బిఆర్ఎస్ పార్టీకి చెందిన ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు కుత్బుల్లాపూర్ మండలంలోని గాజులరామారం గ్రామం సర్వే నంబర్ 307 లో శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ తన కుటుంబ సభ్యుల పేరు మీద ఆక్రమించిన 11 ఎకరాల ప్రభుత్వ భూమిని సందర్శించారు. ఈ సందర్భంగా అక్రమ నిర్మాణాల కూల్చివేతల విషయంలో పేదలకు, పెద్దలకు మధ్య హైడ్రా అనుసరిస్తున్న తీరును ఎండగట్టారు.అనంతరం వారు మాట్లాడుతూ..పేదల ఒక న్యాయం%?%పెద్దలకు ఒక న్యాయమా?%?%హైడ్రా తీరు సిగ్గుచేటు ప్రభుత్వ భూములను ఖబ్జా చేసిన భూబాబులను రక్షిస్తున్న హైడ్రా పేదల ఇళ్లపై మాత్రం ప్రతాపం చూపడం సిగ్గుచేటన్నారు. 307 సర్వే నంబర్ లో పేదలకు చెందిన 270 ఇళ్లను కూల్చిన హైడ్రా అధికారులు అరికెపూడి గాంధీ 11 ఎకరాల స్థలానికి వేసిన బారికేడ్లను కూల్చిన వెంటనే తిరిగి మళ్లీ నిర్మిస్తే మాత్రం చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు కాంగ్రెస్ ప్రభుత్వంలో పేదలకు ఒకనీతి పెద్దలకు ఒక నీతి అన్నట్లుగా ఉందన్నారు. హైడ్రా పేరుతో ప్రభుత్వ భూముల్లోని పేదలు బయటకు వెళ్లగొట్టి పెద్దలకు కట్టబెడుతున్నారు.పెద్దల పాలిట రక్షకులుగా.పేదల పాలిట భక్షకులుగా..హైడ్రా అధికారులు వ్యవహరిస్తున్నారు.బిఆర్ఎస్ పార్టీలో గెలిచి కాంగ్రెస్ లో చేరిన అరికెపూడి గాంధీ కుటుంబంలో 1100 కోట్ల విలువ చేసే ప్రభుత్వ భూములను పార్టీ మారినందుకు నజరానాగా కట్టబెడుతున్నారని ఆరోపించారు. ప్రభుత్వం వెంటనే గాంధీ కుటుంబానికి చెందిన 11 ఎకరాల ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకోవాలని పేదలకు ఇల్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు.జూబ్లీహిల్స్ నియోజకవర్గం ప్రజలు కూడా కాంగ్రెస్ పార్టీ పేదల వ్యతిరేక నిర్ణయాలను గమనించాలి ప్రభుత్వ భూములను పెద్దలకు దోచి పెడుతున్న విధానాలను ఎండగట్టి ఓటు ద్వారా కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.ప్రభుత్వం ఆర్కేపూడి గాంధీ ఆక్రమించిన 11 ఎకరాల భూమును స్వాధీనం చేసుకోవాలి. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్, శాసన మండలి ప్రతిపక్ష నాయకుడు మధుసూదనచారి, పార్టీ రాష్ట్ర నాయకులు మాజీమంత్రులు, శాసన సభ్యులు జగదీశ్వర్రెడ్డి , శ్రీనివాస్ గౌడ్, పల్లా రాజేశ్వర్ రెడ్డి, మాధవరం కృష్ణారావు, సునీత లక్ష్మారెడ్డి, బండారి లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీలు శంభీపూర్ రాజు, సీనియర్ నాయకులు పార్లమెంట్ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డితో పాటు కూకట్పల్లి నియోజకవర్గం, శేరిలింగంపల్లి నియోజకవర్గం, కుతుబుల్లాపూర్ నియోజకవర్గం బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాలనీ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తా

ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి..





**అక్షర విజేత, కాప్రా :** మేడ్చల్ జిల్లా ఉప్పల్ నియోజకవర్గ కాప్రా మండల పరిధిలోని అన్ని కాలనీ ల అభివృద్ధి కి అన్ని విధాల కృషి చేస్తా అని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు.ఆదివారం కాప్రా డివిజన్ పరిధిలోని కాప్రా చెరువు అలుగు టూ ఎల్లారెడ్డి గూడ సీసీ రోడ్డు అలాగే శ్రీ సాయి శివ నగర్ ఆర్టీసీ కాలనీ కాప్రా ప్రారంభానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.డ్రైనేజీ వ్యవస్థ మరియు సీసీ రోడ్డు నిర్మాణానికి తగిన ప్రణాళికలు సిద్ధం చేసినట్లు తెలిపారు.అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు బైరీ నవీన్ గౌడ్ పలు కాలనీ అధ్యక్షులు , కాలనీ వాసులు బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కోట గుళ్ళు కార్తీక దీపోత్సవానికి ఆలయ నిర్వాహకులకు ఆహ్వానం





**అక్షర విజేత, గణపురం :** గణపురం మండల కేంద్రంలోని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో ఈనెల 5 న బుధవారం సాయంత్రం కార్తీకమాస ఉత్సవాల్లో భాగంగా ఆలయ ప్రాంగణంలో నిర్వహించే కార్తీక దీపోత్సవానికి కోటగుళ్ళ ఆలయ నిర్వాహకులు పరకాల లలిత నర్సింగ్ హోమ్ నిర్వాహకులు, రంగారెడ్డి జిల్లా డిఎంహెచ్ఓ డాక్టర్ లలితాదేవి రాజేశ్వర్ప్రసాద్ దంపతులను కోట గుళ్ళు గోశాల నిర్వాహకులు డాక్టర్ కోదారు నవీన్ కుమార్ సుమతి దంపతులను కోటగుళ్ళ పరిరక్షణ కమిటీ గౌరవ అధ్యక్షులు మామిండ్ల మల్లికార్జున్ ఆధ్వర్యంలో ఆదివారం ఆహ్వానించింది.గత 13 సంవత్సరాలుగా ఆలయంలో నిర్వహించే దీపోత్సవానికి డాక్టర్ దంపతులు తమ సహాయ సహకారాలు అందజేస్తున్నారు. 21 వేల దీపాలతో నిర్వహించే దీపోత్సవానికి హాజరుకావాలని కోటగుళ్ళ పరిరక్షణ కమిటీ ఆహ్వానించింది. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని ఘనంగా సన్మానించి ఆశీర్వచనాలు అందజేశారు.

# మండలంలో మొట్టమొదటి ఇందిరమ్మ ఇల్లును ప్రారంభించిన ఆవుల రాజిరెడ్డి

మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు.!!





**అక్షర విజేత, శివంపేట :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇల్లును శివంపేట మండల కేంద్రంలోని సికింద్లా పూర్ గ్రామంలో మొట్టమొదటిగా ఇందిరమ్మ ఇల్లును రా తోటి రాములమ్మ లక్ష్మయ్య గౌడ్ దంపతులు నిర్మించుకున్న ఇందిరమ్మ ఇల్లును రిబ్బన్ కట్ చేసి మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో నూతన గృహాన్ని నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో శివంపేట మండల పిఏసీఎస్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాధవరెడ్డి, పులిమామిడి నవీన్ గుప్త, గోమారం మాజీ ఉప సర్పంచ్ శ్రీనివాస్, గ్రామస్తులు ఆంజనేయులు మల్లేష్ యాదవ్ లస్కరి ఆంజనేయులు, రాజశేఖర్ మండలంలోని వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఐక్యమత్యంగా వనభోజనం మహోత్సవం

శెట్టి బలిజ గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా వనభోజన మహోత్సవ కార్యక్రమం



**అమీన్ పూర్ అక్షర విజేత :** కార్తీక మాసం పురస్కరించుకొని అమీన్ పూర్ మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున దేవస్థానం ఆలయ ప్రాంగణంలో శెట్టి బలిజ గౌడ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వనభోజనం కార్యక్రమంలో శెట్టిబలిజ గౌడ సోదరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు గౌడ సంఘం నాయకులు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా ఈ యొక్క ఆలయ ప్రాంగణంలో వనభోజనం నిర్వహించుకోవడం ఎంతో సంతోషకరమని అదే విధంగా ఈ ఏడాది కూడా ఈ యొక్క వన మహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించుకోవడం ఎంతో సంతోషకరమైన పలువురు గౌడ సంఘం నాయకులు అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో శెట్టిబలిజ గౌడ సంఘం నాయకులు అమీన్పూర్ గౌడ సంఘం నాయకులు వివిధ కాలనీల వాసులు మహిళలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. శెట్టి బలిజ గౌడ సంఘం ఆధ్వర్యంలో ముఖ్య అతిథులుగా వచ్చిన పలువురిని వారు ఘనంగా సత్కరించారు.

# ఏకగ్రీవంగా రాజ్ గోండ్ సేవా సమితి నూతన జిల్లా కమిటీ ఎన్నిక





**అక్షరవిజేత,అదిలాబాద్ జిల్లా బ్యూరో :** ఆదిలాబాద్ జిల్లా కొమరం భీం భవన్, లో రాజ్ గోండ్ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు సోయం బాపూరావు ఆదేశాల మేరకు, ఆదిలాబాద్ జిల్లా కొమరం భీం భవన్ పిట్టలవాడ యందు, సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో ఆదిలాబాద్ జిల్లా రాజ్ గోండ్ సేవా సమితి నూతన జిల్లా కమిటీ నీ రాష్ట్ర, జిల్లా, నాయకుల ఆధ్వర్యం లో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.జిల్లా గౌరవ అధ్యక్షులుగా ఆత్రం గంగాధర్ రాజ,జిల్లా అధ్యక్షులు కుమ్ర జంగు పటేల్,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వెడ్మ కొద్దు పటేల్,ప్రధాన కార్యదర్శి గెడం నిరంజన్,ఉపాధ్యక్షులు కుమ్రా రాజు, సోయం రాందాస్,కోశాధికారి అర్క శేషారావు, సంయుక్త కార్యదర్శి చిక్కడ్కర్ జనార్ధన్, నైతం శేఖర్,ప్రచార కార్యదర్శి గుడిపల్లి భీమన్న, సంస్కృతీ కార్యదర్శి ఆత్రం గోవిందరావు, మరప పురుషోత్తం,సభ్యులు కొడప భీమ్ రావు, పరచాకి ఆనందరావు ,కొడప రాధాబాయి, కుమ్రా లక్ష్మీబాయి, ముకుడే విష్ణు, జిల్లా సలహాదారులు కొడప సోనేరావు,ఈ కార్యక్రమంలో రాజ్ గోండు సేవ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంగం విషం రావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు షెడమకి ఆనందరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మెస్రం హన్ను పటేల్ , ఉట్నూర్ డివిజన్ గౌరవ అధ్యక్షులు పూర్కా గజనంద్, ఉట్నూర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి మడవి బాలాజీ, ఉట్నూర్ మండల అధ్యక్షులు ఆత్రం వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేట్ శక్తులకు దేశ సంపదను దోచిపెడుతున్న కేంద్ర ప్రభుత్వం

### సిపిఎం మండల కార్యదర్శి ఎస్.కే.యాకూబ్





**అక్షర విజేత గరిడేపల్లి :** గరిడేపల్లి మండలంలోని ఒక గ్రామంలో నిర్వహించిన సిపిఎం పార్టీ జనరల్ బాడీ సమావేశంలో మండల కార్యదర్శి ఎస్.కే. యాకూబ్ మాట్లాడుతూ, కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కొత్త ఆర్థిక విధానాల పేరుతో దేశ సంపదను కార్పొరేట్ శక్తుల చేతిలోకి నెట్టేస్తోందని తీవ్రంగా విమర్శించారు. వికసిత్ భారత్ అంటూ ప్రజలను మోసం చేస్తూ, నిత్యావసర వస్తువుల ధరలను విపరీతంగా పెంచి పేదలను మరింత కష్టాల్లోకి నెట్టేస్తున్నారని ఆయన తెలిపారు. 11 ఏళ్ల బీజేపీ పాలనలో లక్ష మందికి పైగా రైతులు ఆత్మహత్యలకు పాల్పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. స్వామినాథన్ కమిషన్ సిఫారసులు పూర్తిగా అమలు చేయకపోవడం రైతు వ్యతిరేక ధోరణికి నిదర్శనమని యాకూబ్ అన్నారు. పంట నష్టాలువచ్చినప్పుడు ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన రైతులకు అందడం లేదని ప్రశ్నించారు. ఈ సమావేశంలో పందిరి వీరారెడ్డి, మార్కపూడి వీరస్వామి, పోలేపల్లి లచ్చయ్య, నాగవల్లి రాంబాబు, చి. వెంకన్న, మంగమ్మ, చిలుక లక్ష్మమ్మ, సైదమ్మ, హుస్సేన్ అమ్మ, రేవూరి సిన్ని, సినపొంగు వెంకన్న, చిలక ఉపేందర్, రాంబాబు, జీలకర్ర పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కార్తీక వనభోజన మహోత్సవం

### సర్వాయి పాపన్నకు ప్రత్యేక పూజలు



**అక్షర విజేత గరిడేపల్లి :** గరిడేపల్లి మండల కేంద్రంలోని మేకపోతుల వారి ఆధ్వర్యంలో ఆదివారం అంగరంగ వైభవంగా కార్తీక వనభోజన మహోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలు, యువకులు, చిన్నారులు, పెద్దలు ఉత్సాహంగా పాల్గొన్నారు. వనం వాతావరణంలో ఆటపాటలతో సందడి చేసిన ఈ వేడుకలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్‌కు ప్రత్యేక పూజలు నిర్వహించి, పూజా కార్యక్రమాలను ఘనంగా జరిపారు. అనంతరం సాంస్కృతిక ప్రదర్శనలు, క్రీడా పోటీలు నిర్వహించి పాల్గొన్న వారందరికీ బహుమతులు అందజేశారు. వీమేకపోతుల కుటుంబానికి చెందిన సుమారు 40 కుటుంబాలు ఈ కార్యక్రమాన్ని సమిష్టిగా నిర్వహించగా, గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. కుల పెద్దలు, మహిళలు, యువత, చిన్నారులు ఆనందంగా పాల్గొని వనం అంతటా ఉత్సాహభరితంగా గడిపారు.

# చిగురుమామిడిలో వీర బ్రహ్మంగారి జయంతినీ పురస్కరించుకొని



కలియుగ దైవం కాలజ్ఞాన కర్త సంఘసంస్కర్త అయిన శ్రీ విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి యొక్క 417 వ జయంతి సందర్భంగా చిగురుమామిడి మండల కేంద్రంలో విశ్వబ్రాహ్మణ మండల కమిటీ ఆధ్వర్యంలో స్వామివారి చిత్రపటానికి పూలమాలలు వేసి భజన కార్యక్రమాలు జరిపారు 400 సంవత్సరాల క్రితమే ఆయన కాలజ్ఞానం ద్వారా భూత,భవిష్య,వర్తమానాలలో జరుగుతున్న వింతలు విశేషాలు ప్రళయాలు అన్ని పామరులకు అర్థమయ్యే విధంగా రచించారన్నారు కుల మతాలకు అతీతంగా సంపత్తి భోజనాలు పెట్టడమే కాకుండా మానవసేవే మాధవసేవ అని తెలిపారు చిన్ననాడే తల్లికి ఆత్మబోధ తెలిపారు బనగానిపల్లె అచ్చమాంబకు, కడప నవాబుకు అన్నాజేయునికి ఇలా ఎంతోమందికి కాలజ్ఞానం తెలిపారు దూదేకుల సిద్దయ్యను శిష్యునిగా చేర్చుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షుడు శ్రీరామోజు రాజ్ కుమార్,అనువోజు బాలకృష్ణచారి,చొప్పదండి సుధాకర్,చందవేని పర్శరాం, నిలిగొండ కిషన్,వడ్లురి నరేష్, కాశవేని రాజు,సత్తయ్య,చొప్పదండి సాయి,లోకిని తిరుపతి,లక్ష్మణచారి,ఓదెలు ఎల్లయ్య కనకయ్యలు పాల్గొన్నారు

# నూతనంగా నిర్మిస్తున్న శ్రీ ఎల్లమ్మ దేవాలయ గుడి నిర్మాణానికి విరాళం అందజేసిన సంఘ సేవకులు!

### తాజా మాజీ జెడ్పీటిసి పబ్బ మహేష్ గుప్తా!!





**అక్షర విజేత, శివంపేట :** శివంపేట్ మండల కేంద్రంలోని ఏదుల్లాపూర్ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ ఎల్లమ్మ దేవాలయం గుడి నిర్మాణ కార్యక్రమానికి హాజరైన ప్రముఖ సంఘ సేవకులు తాజా మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్త. అనంతరం తన వంతు సహాయంగా 75 వేల రూపాయలు గుడికి విరాళంగా అందజేశారు . ఈ కార్యక్రమంలో భూ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, భూ రెడ్డి సుదర్శన్ రెడ్డి, భూ రెడ్డి యాదిరెడ్డి ,భూ రెడ్డి అంజిరెడ్డి, భూ రెడ్డి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


# నాగారం నూతన మద్యం దుకాణం పై గెలుపు ఎవరిది

### కాలనీ మహిళల పోరాటం.. యాజమాన్యాల ఆరాటం..

### ప్రభుత్వ నిబంధనలతో ముందుకే యాజమాన్యం పవన్ రెడ్డి జీవన్ రెడ్డి..







SRI SATYANARAYANA COLONY WELFARE ASSOCIATION

(Regd. No. 1301/2014)

Joint Secretary: Sri B. Ramakrishna, Smt K. Kaveri, Sri B. Sathish, Sri K. Malla Reddy

Organising Secretary: Sri M. Bhadru Naik, Sri T. Thirupati Reddy, Sri R. Alivani, Sri T. Venkat

Executive Members: Sri P. Janaiah, Sri Srinivas, Sri K. Venkatesh, Sri G. Ravikanth, Sri Vinay Kumar

Date : 01-11-2025



SRI SATYANARAYANA COLONY WELFARE ASSOCIATION

Date : 01-11-2025

**అక్షర విజేత, కీసర నాగారం :** మేడ్చల్ జిల్లా కీసర మండలం నాగారం మున్సిపాలిటీ పరిధిలో నీ నాగారం నుండి రాంపల్లి మెయిన్ రోడ్డు లోని సత్యనారాణ కాలనీ రోడ్ నెంబర్ 1,2 లలో వై జంక్షన్ నందు నూతన మద్యం షాపు ఏర్పాటు విషయంలో పెద్ద ఎత్తున మెయిన్ రోడ్డు సత్యనారాయణ కాలనీ లో నీ 400 పై చిలుకు కుటుంబాలు నిరసన వ్యక్తం చేశారు. చుట్టుపక్కల నివాస ప్రాంతాలు, మరియు శుక్రవారం మార్కెట్ జరుగుతున్న నేపథ్యం లో ఈ ప్రదేశం లో మద్యం దుకాణం పై సత్యనారాయణ కాలనీ వాసులు, మహిళలు తీవ్ర స్థాయి లో అభ్యంతరం తెలిపారు. అలాగే ప్రక్కన చిన్నా పిల్లల దవాఖాన,మరియు కృష్ణవేణి స్కూల్ ఉందని, ఈ మద్యం దుకాణం వల్ల తదనంతరం కాలనీ వాతావరణం చెడిపోతుంది అని కాలనీ మహిళలు, కాలనీ వాసులు అభ్యంతరం తెలిపారు. ఇందులో భాగంగా నాగారం మున్సిపాలిటీ కమిషనర్ కు మరియు ఎక్సైజ్ అధికారులకు మద్యం దుకాణం ఏర్పాటు చేయవద్దు అని దరఖాస్తు చేశామని సత్యనారాయణ కాలనీ వాసులు తెలిపారు. నూతన మద్యం దుకాణం ఏర్పాటు తథ్యంపవన్ రెడ్డినూతన మద్యం దుకాణం యాజమాన్య దారులు పవన్ రెడ్డి,నివాసం బోడుప్పల్.మరియు జీవన్ రెడ్డి,మాట్లాడుతూ.. ప్రభుత్వ నిబంధనలతో పూర్తీ అధికారికంగా నియమ నిబంధనల తో మద్యం దుకాణం ఏర్పాటు చేయడం జరుగుతుంది అని తెలిపారు.ఇదివరకు ఈ నాగారం, రాంపల్లి మెయిన్ రోడ్డు లో మద్యం దుకాణం ఉన్నా మాదిరిగానే ఈ మా నూతన మద్యం దుకాణం నడుపబడుతుంది అని పవన్ రెడ్డి, జీవన్ రెడ్డి తెలిపారు. ఈ నిరసన నేపథ్యం లో కీసర పోలీస్ అధికారులకూ ఫిర్యాదు చేయడం జరిగింది అని పవరెడ్డి తెలిపారు. మద్యం దుకాణం ప్రారంభానికి ఇంకా ఒక నెల రోజుల సమయం ఉన్నా నేపథ్యం లో ఇరు వర్గాలు ప్రభుత్వ నిబంధనలు అనుసరించి నడుచుకోవాలని సంబంధిత పోలీస్ అధికారులు సూచించారు.

# కార్తీక మాస వన భోజన కార్యక్రమంలో శంభీపూర్ క్రిష్ణ






అక్షర విజేత, దుండిగల్ :- కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలోని బాచుపల్లి కాసాని ఫామ్ హౌస్ కార్యాలయంలో కౌసల్య కాలనీ కాపు సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్తీక మాస వన భోజన కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ పాల్గొన్నారు.ఈ సందర్భంగా సంఘం సభ్యులు శంభీపూర్ క్రిష్ణకి స్మారక చిహ్నం (మూమెంట్) అందజేశారు. ఈ వనభోజన కార్యక్రమం ఆహ్లాదకరమైన వాతావరణంలో, భక్తి శ్రద్ధల నడుమ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ మాదాస్ వెంకటేష్, పాక్స్ డైరెక్టర్ జీతయ్య, స్థానిక నాయకులు, కౌసల్య కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు మరియు పలువురు అభిమానులు పాల్గొన్నారు.

# జాంభవ యువజన సంఘం ఉచిత కంటి వైద్య శిబిరం



**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** ఇబ్రహీంపట్నం మండలం తులేకలాన్ (పెతుల్ల) గ్రామంలో ఆది జాంభవ యువజన సంఘం ఆధ్వర్యంలో నైరా హాస్పిటల్ యాజమాన్యం (డాక్టర్స్) దేవదాస్, పూరషోత్తం సహకారంతో ఆదివారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా ఇబ్రహీంపట్నం మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోదూరి రమేష్, పార్టీ సీనియర్ నాయకులు సత్తు శశాంక్ రెడ్డి, హాజరు అయ్యారు. ఈ సందర్భంగా కోదూరి రమేష్ మాట్లాడుతూ ఈ గ్రామంలో ఆది జాంభవ యువజన సంఘ%శ్రీ% పేదల కోసం ఉచిత కంటి వైద్య శిభిరం ఏర్పాటు చేయడం అభినందనీయం, గ్రామ అభివృద్ధి కోసం గ్రామంలో పేదల కోసం ఎన్నో సేవ కార్యక్రమాలు నిర్వహిస్తునందుకు కాంగ్రెస్ పార్టీ తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ యువత చెడు మార్గాన్ని ఏంచుకోకుండా మంచి మార్గంలో నడవాలి మన గ్రామ అభివృద్ధి లో పాల్పంచుకొని యువత సామాజికంగా, హార్థికంగా ఉపాధి పరంగా అభివృద్ధి సాధించే దిశగా పయనించాలి గ్రామ యువత ఆది జాంభవ యువజన సంఘాని ఆదర్శంగా తీసుకొని యువత గ్రామ అభివృద్ధి కోసం సేవ కార్యక్రమాలు నిర్వహించాలి అదేవిధంగా భవిష్యత్ లో కూడా ఎ కార్యక్రమం తీసుకున్న కాంగ్రెస్ పార్టీగా ఎల్లపుడు సహాయ సహకారాలు అందిస్తాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ నాయకులు బోడ విజయ్, బోడ ధర్మాతేజ యువజన సంఘం నాయకులు బోడ సంజీవ, బోడ ప్రభాకర్ మైసయ్య, రమేష్, గణేష్, శివ,సూర్జిత్ పార్టీ నాయకులు కె.కృష్ణ, పి.పాండు, ఎ.శివ, కె.శివ, చింటూ రెడ్డి, ఎ.మల్లేష్, సిద్ధూ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# సిలివేరు నాగరాజుకు ఆర్థిక సహాయం

### శ్రీశ్రీశ్రీ దక్ష ప్రజాపతి శాలివాహన సొసైటీ %ఆ% శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ ఖమ్మం.






**అక్షర విజేత ఖమ్మం:-** ఈనెల 8న గోవాలో జరుగునున్న నేషనల్ యూత్ గేమ్స్ ఛాంపియన్ షిప్ కు ఎంపికైన ఖోఖో ఆటగాడు నాగరాజు కు శ్రీ దక్ష ప్రజాపతి సొసైటీ శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ తరపున ఆర్థిక సహాయం అందించడమైనది ఖమ్మం జిల్లా వైరా మండలం గొల్లెన పాడు గ్రామానికి చెందిన సిలువేరు నాగరాజుకు తండ్రి లేకపోవటం బాధాకరం కాగా విషయం తెలుసుకున్న శ్రీ దక్ష ప్రజాపతి టీం ఆర్థిక సహాయాన్ని అందించి ఖోఖో ఆటలో గెలిచి రావాలని ప్రోత్సహించడమైనది. ఈ కార్యక్రమంలో శ్రీశ్రీశ్రీ దక్ష ప్రజాపతి శాలివాహన సొసైటీ జిల్లా అధ్యక్షులు తిగుళ్ళ వెంకటరమణ గౌరవ అధ్యక్షులు కానుగుల రాధాకృష్ణ వెల్ఫేర్ ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి మొగిలిచర్ల వెంకటేష్ సొసైటీ ట్రెజరర్ కొలిచేలం చిరంజీవి యూత్ విభాగం పొరళ్ళ కృష్ణ తో పాటుగా సిలువేరు శ్రీను గాజులపరపు శ్రీను సిలివేరు సైదులు సిలువేరు శ్రీనివాసరావు గాజులపరపు ఉపేందర్ రావు సిలువేరు నరసింహారావు సిలివేరు సతీష్ సిలువేరు నాగేశ్వరరావు గాజులపరపు రామకోటి గాజులపరపు నాగేశ్వరరావు పాల్గొని తండ్రి లేని నాగరాజు ను ప్రోత్సహించిన వారిని అభినందించారు.

# పిట్టగూడలో దారుణ హత్య

**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా తిర్యాణీ మండలం పిట్టగూడ గ్రామంలో మంత్రాలు చేస్తున్నారనే అనుమానంతో హనుమంతురావు 50 ను అదే గ్రామానికి చెందిన సీడాం వినోద్ గొడ్డలితో దాడి చేసి దారుణంగా హతమార్చాడు అడ్డుకునేందుకు ప్రయత్నించిన హనుమంతురావు భార్య ఊర్వేత బొజ్జబాయిపై కూడా దాడి యత్నం జరిగింది కానీ ఆమె తప్పించుకుంది ఈ ఘటనలో తీవ్ర రక్తస్రావంతో హనుమంతురావు అక్కడికక్కడే మృతి చెందాడు

# మున్నూరుకాపువనసమారాధన

### హాజరైన మున్నూరు కాపు జిల్లా నాయకులు







**అక్షర విజేత ఖమ్మం:-** తోట గణేష్-తోట సుజలారాణి మరియు వారి కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా మున్నూరు కాపు వన భోజనాలు మరియు స్వర్గీయ వంగవీటి మ్మోహన రంగ విగ్రహ ఆవిష్కరణ జరిగింది.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ శాసన సభ్యులు వంగవీటి రాధాకృష్ణ హాజరయ్యారు.. ప్రత్యేక అతిధులుగా స్థానిక శాసన సభ్యులుమట్టా రాగమయు మాజీ శాసన సభ్యులు సండ్ర వెంకట వీరయ్య మున్నూరు కాపు పటేల్స్ రాష్ట్ర అధ్యక్షులు కొండా దేవయ్య పటేల్ హాజరయ్యారు.. అనంతరం జరిగిన సభలో మున్నూరు కాపు రాష్ట్ర-జిల్లా మరియు సత్తుపల్లి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేసారు..మున్నూరు కాపు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ శెట్టి రంగారావు, పసుపులేటి దేవేందర్, కనిశెట్టి నర్సయ్య, పారా నాగేశ్వరరావు, పగడాల మంజుల, గ్రంథాలయ సంస్థ భద్రాద్రి కొత్తగూడెం అధ్యక్షులు పసుపులేటి వీరబాబు, గోవింద్ శ్రీనివాసరావు, తోట గణేష్ దంపతులు , యాసా యుగంధర్,సి హెచ్ విప్లవ్ కుమార్, బి శ్రావ్య మరియు మున్నూరు కాపు లెజెండ్ లీడర్స్, సత్తుపల్లి పుర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్ రోడ్ షో లో పాల్గొన్న బీ ఆర్ ఎస్ నేతలు



**అక్షర్ విజేత, హైదరాబాద్ బ్యూరో:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలు రసవత్తరంగా మారాయి. ఉప్పు ఎన్నికల ప్రచారంలో అన్ని పార్టీలు తమదైన శైలిలో ముందుకు సాగుతున్నారు.బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రోడ్ షో నిర్వహిస్తూ ఓటర్లకు దగ్గరయ్యారు. మరోవైపు స్ట్రీట్ కార్నర్ పేరుతో స్థానిక ప్రజలతో సమావేశమై గులాబీ పార్టీని గెలిపించాలని అభ్యర్థించినట్లు కంటోన్మెంట్ బిఆర్ఎస్ నేతలు తెలిపారు. ఈ రోడ్డు షోలో రహ్మత్ నగర్ డివిజన్ ఇంచార్జి మాజీ ఎమ్మెల్యే వినయ్ భాస్కర్, మాజీ ఎమ్మెల్యే జనార్దన్ రెడ్డి,మాజీ ఛైర్మన్ మార్కెట్ కమిటీ టీ ఎన్ శ్రీనివాస్ జక్కుల మహేశ్వర్ రెడ్డి, పాండు యాదవ్,అనిత ప్రభాకర్, శ్యాం కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రావణి కుటుంబానికి న్యాయం జరిగేంత వరకు జిల్లాలో పోరాటాలు కొనసాగుతాయి రౌండ్ టేబుల్ సమావేశంలో ప్రజాసంఘాల తీర్మాణం



**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-** ఆదివారం రోజు జిల్లా కేంద్రం ఆసిఫాబాద్ లో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో స్థానిక మాలీ సంఘం భవనంలో తలండి శ్రావణి కుటుంబాన్ని ఆదుకోవాలని దుర్గం దినకర్ కుల వివక్షత పోరాట సంఘం కె.వి.పి.ఎస్ జిల్లా కార్యదర్శి అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సమావేశంలో వివిధ సంఘాల నాయకులు మాట్లాడటం జరిగింది వారు మాట్లాడుతూ కుమురం భీం జిల్లాలో దహెగాం మండలం గెర్రె గ్రామానికి చెందిన ఆదివాసీ మహిళ తలండి శ్రావణి 21 సం॥ అదే గ్రామం బీసీ కులానికి చెందిన శివార్ల శేఖర్ 2024 అక్టోబర్ 10న బెల్లంపల్లిలో ప్రేమ వివాహం చేసుకున్నారు శేఖర్ తండ్రి శివార్ల సత్తయ్య వారి కుటుంబ సభ్యులు ఈ కులాంతర వివాహాన్ని అంగీకరించలేదు దీనితో ఈ జంట శ్రావణి తండ్రి చెన్నయ్య ఇంట్లోనే కాపురం ఉంటున్నారు ఈ నెల 18న ఉదయం 11 గంటలకు ఇంట్లో ఎవరూ లేని సమయంలో శ్రావణి మామ శివార్ల సత్తయ్య వారి కుటుంబ సభ్యుల శివార్ల కుమార్ శివార్ల కవిత తో కలిసి 9 నెలల నిండు గర్భిణీ అని కూడా చూడకుండా శ్రావణి కడుపులో మర్మాంగంలో కత్తితో పొడిచాడు ప్రాణభయంతో పరుగెత్తిన శ్రావణిని వెంటాడి గొడ్డలితో తల నరికి నడి వీధిలో హత్య చేశాడు బిడ్డకు జన్మనివ్వకూడదనే తలంపుతోనే ఈ కుల దురహంకార హత్యకు పాల్పడ్డారు ఈ ఘటనలో శ్రావణి భర్త శేఖర్తో సహా హత్యకు పథకం పన్ని శ్రావణి తల్లిదండ్రులను ఉదయాన్నే పొలం పనుల పేరుతో బలవంతంగా వాహనంలో తీసుకెళ్ళాడు ఈ కుల దురహంకార హత్య జరిగి 15 రోజులు గడుస్తున్నా జిల్లా కలెక్టర్ గానీ ఎస్పీ గానీ ఆ గ్రామాన్ని సందర్శించి బాధిత కుటుంబానికి భరోసా కల్పించలేదు ఈ నేపథ్యంలో ఈ నెల 25న నాతో పాటు, మా పార్టీ ప్రతినిధి బృందంతో వెళ్లి బాధిత కుటుంబాన్ని పరామర్శించాం శ్రావణిది ఇల్లు భూమి లేని నిరుపేద కుటుంబం తక్షణమే ఈ ఘటనపై విచారణ జరిపించి శ్రావణి మామ శివార్ల సత్తయ్య భర్త శివార్ల శేఖర్ మరియు కుటుంబ సభ్యులైన శివార్ల కుమార్ శివార్ల కవితలపై ఎస్సీ ఎస్టీ అత్యాచార నిరోదక చట్టం ప్రకారం తల్లీ బిడ్డలను హత్య చేసిన కేసు నమోదు చేయాలి ఫ్రాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి 6 నెలల్లో శిక్షించాలి బాధిత కుటుంబానికి రు.25 లక్షల ఎక్స్రేషియో 5 ఎకరాల భూమితో పాటు ప్రభుత్వమే ఇల్లు నిర్మించి ఇవ్వాలి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం యివ్వాలి అలాగే జిల్లా కలెక్టర్ ఎస్పీ వెంటనే ఆ గ్రామాన్ని సందర్శించి బాధిత కుటుంబానికి రక్షణ కల్పించాలి తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి నేటి వరకు 140 పైగా కుల దురహంకార హత్యలు జరిగాయి ఇవి ఇంకా కొనసాగే ప్రమాదకర పరిస్థితులున్నాయి కావున ఇలాంటి దారుణాలను అరికట్టేందుకు ప్రభుత్వమే అవగాహన సదస్సులు నిర్వహిస్తూ కుల మతాంతర వివాహితుల రక్షణ చట్టం తీసుకరావాలని ఇందుకోసం జిల్లాలో ఉన్న మానవతావాదులు ప్రజాస్వామిక వాదులు మానవ దృక్పథవాదులు బుద్ధి జీవులు అందరూ శ్రావణి కుటుంబాన్ని ఆదుకోవాలని కోరుతూ ఈనెల 4న జిల్లా కలెక్టరేట్లో వినతి పత్రాలు ఇవ్వాలని కోరుతూ మరియు ఈ నెల 10వ తేదీన జిల్లా కలెక్టర్ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా ప్రజాసంఘాల రౌండ్ టేబుల్ సమావేశం కోరింది ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు సోయం చిన్నయ్య నరసింగరావు మిట్టపల్లి జయరాం ఆత్మకూరు చిరంజీవి నంది పద్మ గుడిసెల కార్తీక్ జె రాజేందర్ వెలిశాల క్రిష్ణమాచారి నికోడే రవీందర్ శంకర్ రాజు మారుతి మోతి రామ్ టీకానంద్ రాజకుమార్ మహేష్ నిఖిల్ కోటేశ్వర్ తదితరులు పాల్గొన్నారు

# పి.డి.యస్.యూ ఖమ్మం జిల్లా 23వ మహాసభలను జయప్రదం చేయండి

## ప్రగతిశీల విద్యార్థి ఉద్యమానికి మరో మైలురాయి కానున్న సత్తుపల్లి కేంద్రం
## సమాన విద్యా, సమాన సమాజ స్థాపన ధ్యేయంగా ఽ ఉద్యమిద్దాం.
## జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి వెంకటేష్ పిలుపు









**అక్షర విజేత ఖమ్మం:-** రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగంలో అమలు చేస్తున్న విద్యార్థి వ్యతిరేక విధానాలను అడ్డుకునే దిశగా, సమానత్వ సమాజ స్థాపనకు సంకల్పంగా, నవంబర్ 4వ తేదీన సత్తుపల్లి కేంద్రంగా పి.డి.యస్.యూ ఖమ్మం జిల్లా 23వ మహాసభలను నిర్వహించనున్నట్లు జిల్లా అధ్యక్షుడు తిప్పరపు లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి వంగూరి వెంకటేష్ తెలిపారు. స్థానిక రామనర్సయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన పి.డి.యస్.యూ ముఖ్య నాయకుల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ ఽరాష్ట్రం ఏర్పడ్డాక విద్యా వ్యవస్థలో మార్పులు వస్తాయని ప్రజలు ఆశించినప్పటికీ, బీఆర్ఎస్ పాలనలోనూ, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలోనూ విద్యా రంగం మరింత దెబ్బతిందని విమర్శించారు. ముఖ్యంగా పేద విద్యార్థులకు ఆసరాగా నిలిచిన ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్‌లలో నిర్లక్ష్యం కారణంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. శాస్త్రీయ, ప్రజా విద్యా పరిరక్షణ, ఉద్యోగ%-%ఉపాధి అవకాశాల సాధనకై పి.డి.యస్.యూ నిరంతర పోరాటాలు కొనసాగిస్తోందని తెలిపారు. 1960లలో సామ్రాజ్యవాద వ్యతిరేక ఉద్యమాల ప్రభావంలో ఉస్మానియా విశ్వవిద్యాలయ కేంద్రంగా పుట్టిన పి.డి.యస్.యూ, జార్జ్ రెడ్డి వంటి వీర విద్యార్థుల స్ఫూర్తితో నేటికీ ప్రగతిశీల విద్యార్థి ఉద్యమానికి దిశా నిర్దేశం చేస్తోందని పేర్కొన్నారు. ఈ మహాసభలు విద్యార్థి ఉద్యమ చరిత్రలో మరో మైలురాయి కానున్నాయని, విద్యార్థులు, ఉపాధ్యాయులు, ప్రజాస్వామిక వాదులు విస్తృతంగా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు అశోక్, వెంకటేష్ శ్రీను, స్టాలిన్, నరేందర్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి పట్లోళ్ల రఘువీరా రెడ్డికే కేటాయించాలి

## 25 సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీ ఎదుగుదల కోసం కృషిచేసిన మహెూన్నత వ్యక్తి రఘువీరారెడ్డి
## కష్టకాలంలో కాంగ్రెస్ పార్టీని ఆదుకున్న నాయకుడు
## జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవిని సమర్థవంతంగా నిర్వహించే సత్తా ఉన్న నాయకుడు
## యూత్ కాంగ్రెస్ వికారాబాద్ నియోజకవర్గ వైస్ ప్రెసిడెంట్ పట్లోళ్ల అవినాష్ రెడ్డి



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవిని పట్లోళ్ల రఘువీరా రెడ్డికే కేటాయించాలని యూత్ కాంగ్రెస్ వికారాబాద్ నియోజకవర్గ వైస్ ప్రెసిడెంట్ పట్ల అవినాష్ రెడ్డి అన్నారు. ఆదివారం యూత్ కాంగ్రెస్ వికారాబాద్ నియోజకవర్గం వైస్ ప్రెసిడెంట్ పట్ల అవినాష్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ, సుమారు 25 సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీ ఎదుగుదల కోసం కృషిచేసిన మహెూన్నత వ్యక్తి పట్లోళ్ల రఘువీరా రెడ్డి అని కొనియాడారు. కష్ట కాలంలో పార్టీని విడవకుండా ఆదుకున్న నాయకుడని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఎన్ని ఆఫర్లు వచ్చినా పార్టీ మారని మహెూన్నత వ్యక్తి అని అన్నారు. ధరూర్ మండలంలో రఘువీరా రెడ్డి వల్లనే కాంగ్రెస్ పార్టీ క్యాడర్ ఎక్కువగా ఉందని అన్నారు. వికారాబాద్ ఎమ్మెల్యే, అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ గెలుపు కోసం కృషి చేసిన పట్లోళ్ల రఘువీరా రెడ్డికి వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి ఇవ్వాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ధారూర్ మండలం అధ్యక్షుడిగా పనిచేసిన అనుభవం పట్లోళ్లవిరఘువీరా రెడ్డికి ఉందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర జనరల్ సెక్రెటరీగా పనిచేసిన అనుభవం ఉందని, రఘువీరా రెడ్డికి డిసిసి అధ్యక్ష పదవి ఇస్తే సమర్థవంతంగా నిర్వహిస్తాడని అన్నారు.

# మాజీ మంత్రి హరీష్ రావును పరామర్శించిన కంటోన్మెంట్ నేతలు



**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** మాజీ మంత్రి ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు ను కంటోన్మెంట్ నియోజకవర్గ నాయకులు మాజీ చైర్మన్ గజ్జెల నాగేష్, మాజీ కోఆపరేషన్ నర్సింహ ముదిరాజ్,పనస సంతోష్,వార్డ్ 5 అధ్యక్షుడు కిరణ్ నర్సింహ, కంకయ్య ప్రవీణ్,మాజీ మార్కెట్ కామిటీ చైర్మన్ టిఎన్ శ్రీనివాసులు కలిసి పరామర్శించారు. హరీష్ రావు తండ్రి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళ్ళు అర్పించారు. ఆ దేవుడే వారికి ధైర్యం ఇవ్వనాలి కోరుకున్నారు.

# మేరు సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సంత్ నాందేవ్ మహారాజ్ జయంతి వేడుకలు



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** నగరంలోని వినాయక నగర్ హనుమాన్ జంక్షన్ వద్ద గల మహనీయుల ప్రాంగణంలో సంత్ శిరోమణి సద్గురు శ్రీ నామదేవ మహారాజ్ 756 వ, జయంతి వేడుకలు మేరు సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మేరు సంఘం జిల్లా అధ్యక్షులు సోమ హనుమంతరావు,రాష్ట్ర ఉపాధ్యక్షులు పోల్కం గంగా కిషన్, నగర అధ్యక్షులు మంతెన దశరథ్, జిల్లా ప్రధాన కార్యదర్శి కొట్టురు దేవదాస్ జిల్లా కోశాధికారి కొట్టూరు చంద్రకాంత్, నగర ఉపాధ్యక్షులు గట్ల సత్యం,నగర కోశాధికారి యెన్నుసుదర్శన్, సంయుక్త కార్యదర్శి మాడిశెట్టి లక్ష్మణ్, నగరంలోని పది తర్పాల అధ్యక్షులు వారి కార్యవర్గ సభ్యులు, హరిపాటు భక్తులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి హరీష్ రావు ని పరామర్శించిన రేగళ్ల సతీష్ రెడ్డి

## తెలంగాణ రాష్ట్ర యువజన విభాగం రాష్ట్ర నాయకులు..





**అక్షర విజేత, కాప్రా :** మేడ్చల్ జిల్లా కాప్రా మండలం కాప్రా మున్సిపల్ పరిధిలోని కాప్రా లో నివాసం ఉంటున్న రేగుల సతీష్ రెడ్డి మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు ని రేగళ్ల సతీష్ రెడ్డి, కొప్పుల కుమార్, గిల్బర్ట్ , సురేష్ నాయక్,ప్రవీణ్, పరామర్శించారు. హరీష్ రావు తండ్రి తన్నీరు సత్యనారాయణ మరణించడంతో హైదరాబాద్ లోని వారి నివాసానికి వెళ్లి ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఇలాంటి కష్ట సమయంలో కుటుంబ సభ్యులకు మనో ధైర్యాన్ని ప్రసాదించాలని, సత్యనారాయణ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో బోరబండలో బీజేపీ బూత్ స్థాయి విస్తృత ప్రచారం





**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారం లో భాగంగా బోరబండ డివిజన్ పరిధిలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర, జిల్లా స్థాయి నాయకులు బూత్ వారీగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రజలకు పార్టీ విధానాలు, అభ్యర్థి లక్ష్యాలు తెలియజేస్తూ బీజేపీ తరపున ఓటు వేయాలని కోరారు. ప్రచారం అనంతరం బూత్ కమిటీ అధ్యక్షులు, సభ్యులతో సమావేశం ఏర్పాటు చేసి ప్రచార వ్యూహంపై సూచనలు చేశారు. ప్రతి ఓటరిని వ్యక్తిగతంగా కలసి పార్టీ విజయాన్ని సాధించేందుకు సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి నియోజకవర్గ ఇన్‌చార్జ్, రాష్ట్ర నాయకులు మాధవరం కాంతారావు, శ్రీకర్‌రావు, పద్మయ్య, ఏనుగుల తిరుపతి, సత్యమూర్తి, కృష్ణమోహన్, రాజు యశ్వంత్‌తో పాటు స్థానిక నాయకులు, బూత్ కమిటీ అధ్యక్షులు, సభ్యులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఖమ్మంలో "ప్రజాదర్బార్ "దినపత్రిక పాత్రికేయుల ఆత్మీయ సమావేశం







**అక్షర విజేత ఖమ్మం:-** నగరంలోని బైపాస్ రోడ్డులో రెస్టిన్ హెూటల్లో ప్రజా దర్బార్ దినపత్రిక విలేకరుల సమావేశం జరిగినది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సంస్థ ఎండి వేణుగోపాల్ శర్మ హాజరయ్యారు. వారు మాట్లాడుతూ విలేకరులు జర్నలిజం పట్ల సామర్థ్యం పెంచుకోవాలని ఫేక్ వార్తలు, వ్రాయవద్దని నిజ నిర్ధారణ చేసి వార్తలురాయాలనిపిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి పాత్రికేయులు, మరియు తెలంగాణ కోఆర్డినేటర్ రవికాంత్ ఉమ్మడి ఖమ్మంజిల్లా బ్యూరో దరిపల్లి ప్రసాద్ మొదలైన వారు హాజరయ్యారు .

# అభివృద్ధి పథంలో దూసుకెళ్తున్న బి ఎల్ అర్

## అనునిత్యం సమస్యలపై పోరాడుతున్న మచ్చ శ్రీకాంత్ గౌడ్..





**అక్షర విజేత, కాప్రా :** మేడ్చల్ జిల్లా ఉప్పల్ నియోజకవర్గ కాప్రా మండల పరిధిలోని అన్ని కాలనీ ల అభివృద్ధి కి అన్ని విధాలా కృషి చేస్తా అని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారం కాప్రా డివిజన్ పరిధిలోని కాప్రా చెరువు అలుగు కాప్రా చెరువు అలగు టూ ఎల్లారెడ్డి గూడ సీసీ రోడ్డు అలాగే శ్రీ సాయి శివ నగర్ ఆర్టీసీ కాలనీ కాప్రా ప్రారంభానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరై ప్రారంభించారు. ఈ సందర్భగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. డ్రైనేజీ వ్యవస్థ మరియు సీసీ రోడ్డు నిర్మాణానికి తగిన ప్రణాళికలు సిద్ధం చేసినట్లు తెలిపారు. అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు బైరీ నవీన్ గౌడ్ పలు కాలనీ అధ్యక్షులు , కాలనీ వాసులు వి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సర్పంచ్ కు అల్లోల పరామర్శ...



**అక్షరవిజేత మామడ:** అనారోగ్య కారణంతో కొద్ది రోజులు గా ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న మండలం లోని కమల్కోట గ్రామ మాజీ సర్పంచ్ రావుల ముత్యం రెడ్డి ను ఆదివారం రోజున మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి పరామర్శించారు. డాక్టర్లను అడిగి ఆయన ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. ఆయన తో పాటు పిఎసిఎస్ ఛైర్మెన్ పీవీ రమణ రెడ్డి, ఆత్మ మాజీ చైర్మన్ గంగారెడ్డి, మాజీ ఎంపీటీసీ గంగాధర్, మాజీ కౌన్సిలర్ లక్కాకుల నరహరి, బీసీ సంఘం అధ్యక్షుడు అనుముల భాస్కర్ తదితరులు ఆయన్ను పరామర్శించిన వారి లో తదితరులు ఉన్నారు.

## గాజులరామారంలో ప్రభుత్వ భూమి ఆక్రమణ..
## బిఆర్ఎస్ ఎమ్మెల్యేల పరిశీలన






**అక్షర్ విజేత, హైదరాబాద్ బ్యూరో:** గాజులరామారం సర్వే నంబర్ 307లోని ప్రభుత్వ భూమి ఆక్రమణపై బిఆర్ఎస్ ఎమ్మెల్యేల బృందం తీవ్రంగా స్పందించింది. సుమారు 11 ఎకరాల ప్రభుత్వ భూమిని అక్రమంగా ఆక్రమించినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికపూడి గాంధీపై ఆగ్రహం వ్యక్తమైంది. ఇటీవల హైడ్రా సంస్థ ఈ భూమిని స్వాధీనపరుచుకున్నప్పటికీ, గాంధీ రెండు రోజులకే చుట్టూ రేకులు వేసినట్లు సమాచారం. మొత్తం 300 ఎకరాల ప్రభుత్వ భూమిని హైడ్రా స్వాధీనపరుచుకున్నట్లు అధికారులు చెబుతున్నారు. ఈ భూముల విలువ సుమారు 15 వేల కోట్ల రూపాయలుగా వాళ్ళు అంచనా వేశారు. సర్వే నంబర్ 307లో హైడ్రా కూల్చివేసిన భూభాగంలో అరికపూడి గాంధీ వేసిన రేకులను పరిశీలించిన బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరపు కృష్ణారావు, మాసుధనాచారి, పల్లా రాజేశ్వర్ రెడ్డి, నల్లగొండ ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, వివేక్, షమ్మీపూర్ రాజు తదితరులు పాల్గొన్నారు. "పెద్దలకు ఒక న్యాయం, పేదలకు మరో న్యాయమా?" అంటూ బిఆర్ఎస్ నేతలు ప్రభుత్వాన్ని, హైడ్రా వ్యవహారాన్ని ప్రశ్నించారు. పేదల ఇండ్లను కూల్చివేస్తూ, కోట్ల విలువైన భూములను ఆక్రమించుకునే నాయకులపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.


## విద్యుత్ ఘాతానికి రెండు పాడి ఆవుల మృతి

లక్షన్నర నష్టంతో రైతు ఆవేదన.



**అక్షర విజేత :తుర్కపల్లి :** మండలంలోని వేలుపల్లి గ్రామానికి చెందిన రైతు పిన్నపురెడ్డి సుధీర్ రెడ్డికు చెందిన రెండు పాడి ఆవులు విద్యుత్ ఘాతానికి గురై మృతిచెందిన సంఘటన ఆదివారం చోటుచేసుకుంది. ఈరోజు ఉదయం సుధీర్ రెడ్డి తన వ్యవసాయ పొలం వద్ద పాడి ఆవులను మేతకు తీసుకెళ్లి వస్తుండగా, విద్యుత్ తీగ తగిలి ఆవులు అక్కడికక్కడే చనిపోయాయి. ఒక్కో ఆవు ధర సుమారు ?80,000 కాగా,రెండు ఆవుల మరణంతో రైతు తీవ్ర ఆర్థిక నష్టం జరిగిందని ఆవేదన చెందారు. అధికారులు ఈ ఘటనపై దృష్టి సారించి, రైతుకు తగిన నష్టపరిహారం అందించాలని కోరుతున్నారు.

## నిగ్రహం కోల్పోయి విగ్రహ మార్పు!



తెలంగాణ సాధన కోసం జరిగిన పోరాటం మానవ చరిత్రలో ఓ ప్రత్యేక అధ్యాయం. ప్రజల ఆకాంక్షలను ప్రతిబింబిస్తూ, తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీకగా రూపుదిద్దుకున్న తెలంగాణ తల్లి విగ్రహం.. మలి దశ ఉద్యమంలో అందరిలోనూ గొప్ప స్ఫూర్తిని నింపింది. తెలంగాణ ప్రజల కలలు, భవిష్యత్తును ఆ తల్లి రూపం ఆవిష్కరించింది. అందుకే ప్రాంతీయ సంస్కృతీ, సంప్రదాయాలకు ప్రతిబింబమైన ఆ తల్లి సాక్షిగా కేసీఆర్ నాయకత్వంలో కదన రంగంలోకి దూకిన ప్రజలు తమ కలను సాకారం చేసుకున్నారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడకముందే తెలంగాణ తల్లి విగ్రహ రూపానికి ప్రజలు ఏకగ్రీవంగా మద్దతు తెలిపారు. ఉద్యమ సమయంలోనే ఊరూరా తెలంగాణ తల్లి విగ్రహాలు వెలిశాయి. అందుకే, స్వరాష్ట్రం ఏర్పడ్డాక తెలంగాణ తల్లికి కొత్తగా రూపం ఇవ్వాల్సిన అవసరం రాలేదు. కానీ, నేడు తెలంగాణ ఆవిర్భవించి 11 ఏండ్లు పూర్తికావస్తున్న తరుణంలో ప్రజల భావోద్వేగాలతో కాంగ్రెస్ సర్కార్ ఆటలాడుతున్నది. ప్రజల మనోభావాలను వాడుకోవడానికి కొత్త విగ్రహాన్ని తెరపైకి తీసుకువచ్చింది. ఇది ఏ మాత్రం సబబు కాదు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ తల్లి విగ్రహ రూపంలో మార్పు చేయాలని ప్రతిపాదనను తీసుకొచ్చిన నాటినుంచీ ప్రజలు నిరసన తెలుపుతున్నారు. వాటిని పట్టించుకోకుండా కొత్త విగ్రహాన్ని ఆవిష్కరించడం ఖండనీయం. రాష్ట్ర ప్రజలను ఆకర్షించడానికి ఆరు గ్యారెంటీల వంటి అలవిగాని హామీలిచ్చిన కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో అధికారంలోకి వచ్చి ఏడాది దాటింది. 100 రోజుల్లోనే హామీలన్నీ అమలుచేసి తీరుతామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ.. హామీల అమలుతో పాటు అన్ని రంగాల్లోనూ విఫలమైంది. సాగు ప్రాజెక్టులు, సంక్షేమ పథకాలు, ఉద్యోగాల కల్పన, అభివృద్ధి తదితర అంశాల్లో ఘోరంగా విఫలమైన కాంగ్రెస్.. హైడ్రా, మూసీ ప్రక్షాళన పేరిట పేదల గూళ్లను కూల్చి వ్యతిరేకతను మూటగట్టుకున్నది. ప్రభుత్వంపై ప్రజలు నమ్మకం కోల్పోయి తిరగబడే పరిస్థితి వచ్చింది. అందుకే, ప్రజల దృష్టిని మళ్లించేందుకు ఎప్పటికప్పుడు కొత్త కుట్రలకు తెరలేపుతున్నది. తెలంగాణ తల్లి విగ్రహ రూపం మార్పు కూడా కాంగ్రెస్ పాలకుల అసమర్థతను కప్పిపుచ్చుకోవడానికి చేపట్టిన రాజకీయ వ్యూహంలో భాగమేనని చెప్పక తప్పదు. తెలంగాణ తల్లి అంటే ఒక సాంస్కృతిక చిహ్నం మాత్రమే కాదు, ఉద్యమ సమయంలో నాలుగు కోట్ల మందిలో స్ఫూర్తినింపిన ఆత్మగౌరవ ప్రతీక.. ఉద్యమంలో చరిత్ర సృష్టించిన ప్రతి క్షణానికి గుర్తు.. ఉద్యమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరి త్యాగానికి నివాళి. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి ముందు ఆత్మగౌరవం కోసం పోరాడిన ప్రజలు తమ కలలను తెలంగాణ తల్లి రూపంలో చూశారు. కానీ, కాంగ్రెస్ సర్కార్ తీసుకొచ్చిన కొత్త రూపం రాష్ట్ర ప్రజల కలలను కల్లలుగా చేయడమే కాదు, ఉద్యమ స్ఫూర్తిని పూర్తిగా తుడిచివేసింది. ఎంతో చరిత్ర ఉన్న రూపాన్ని కాదని, ప్రజల అభిప్రాయాలను లెక్క చేయకుండా మొండిగా ముందుకెళ్లడం కాంగ్రెస్ పార్టీ మూర?త్వానికి పరాకాష్ఠ. తెలంగాణ ప్రజల విశ్వాసాన్ని ఎప్పుడో కోల్పోయిన కాంగ్రెస్ పార్టీ.. బీఆర్ఎస్‌ను రాజకీయంగా ఎదుర్కోలేక తెలంగాణ అస్తిత్వం, సాంస్కృతిక చిహ్నాలను కనుమరుగు చేయాలని చూస్తున్నది. కాంగ్రెస్ సర్కార్ రోజురోజుకు నిగ్రహం కోల్పోతున్నది. హస్తం సర్కార్ చేస్తున్నది విగ్రహం రూపంలో మార్పు మాత్రమే కాదు, ఉద్యమ స్ఫూర్తిని కూడా అవమానపరుస్తున్నది. హస్తం పార్టీ పతనానికి ఇదే నాంది పలుకుతుంది. తెలంగాణ ప్రజలు ఎల్లప్పుడూ తమ ఆత్మగౌరవానికి ప్రాధాన్యమిస్తారు. సాంస్కృతిక మూలాలను దెబ్బతీసే ఏ చర్యనైనా వారు తిరస్కరిస్తారు.

# తెలంగాణ మేధావులు ఎటువైపు?



ఉమ్మడి ఏపీలో తెలంగాణ గోస అందరినీ కదిలించింది. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడితే గానీ ఈ బాధలు తీరవని అన్ని వర్గాలు భావించాయి. అందుకే, రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, విద్యార్థి, మేధావి, ఉద్యోగ, ప్రజా సమూహాలు తెలంగాణ సాధన కోసం ఒక్కటయ్యాయి. అయితే ఇదంతా కేసీఆర్ ముందుపడిన తర్వాతే. ఈ సకలజనుల ఐక్యతను పిడికిలిలా ధరించి ఉద్యమాన్ని ముందుకు నడిపింది కూడా ఆయనే. ఎన్నేండ్లు, ఎన్ని ఆందోళనలను చేపట్టినా రాజకీయంగా ఎదుర్కొంటే తప్ప రాష్ట్రం సిద్ధించదన్న సంకల్పంతో కేసీఆర్ నాడు తెలంగాణ రాష్ట్ర సమితిని ఏర్పాటు చేశారు. సుదీర్ఘ కాల ఉద్యమానికి తన రాజకీయ చతురతను జోడించి స్వరాష్ట్రం కల సాకారమయ్యేందుకు ఆయన కృషిచేశారు. ఉద్యమకాలంలో రాజకీయ శక్తులు ఎన్నికల సమరం ద్వారా చట్టసభల్లో ప్రజల కాంక్షను వినిపించగా, మిగతా వర్గాలు జాయింట్ యాక్షన్ కమిటీలుగా ఏర్పడి పాలకులపై ఒత్తిడిని పెంచాయి. మొత్తం కళలన్నీ తెలంగాణ గానం చేశాయి. తెలంగాణ ధూం ధాం, రచయితల వేదికలు ప్రజలను ఒక్క తాటిపైకి రప్పించాయి. తెలంగాణ ఉద్యోగ సంఘాల నాయకులు తెగించి 'జై తెలంగాణ' అన్నారు. యువత, విద్యార్థులు ఆత్మత్యాగాలకు సిద్ధపడ్డారు. మేధావి వర్గం తమ తమ భావజాల రేఖలు దాటి తెలంగాణ చరిత్రను, అస్తిత్వాన్ని తెలుపుతూ రాష్ట్ర ఆవశ్యకతను గట్టిగా వినిపించింది. మేధావులు పత్రికల్లో వరుసగా వ్యాసాలు రాస్తూ, టీవీ ఛానళ్ల చర్చల్లో పాల్గొంటూ, వేదికలపై ప్రసంగాలు చేస్తూ వాస్తవిక పరిస్థితులను ప్రపంచం ముందుంచారు. ప్రభుత్వ ఉద్యోగాలు చేస్తూ కూడా సకలజనుల సమ్మె, మిలియన్ మార్చ్ లాంటి నిరసన కార్యక్రమాల్లోనూ పాల్గొన్నారు. అప్పటి వరకు వీరందరి ఆకాంక్ష ఒక్కటే.. 'తెలంగాణ రావాలె, ప్రజల బతుకులు మారాలె' అని తప్ప సొంత లాభం, పదవుల కాంక్ష వారికి లేదు. విద్యార్థి, ఉద్యోగ దశల్లో కమ్యూనిస్టు భావజాలానికి కట్టుబడి అప్పటికే పలు సామాజిక సమస్యలపై పోరాడుతున్నవారు ఈ మేధావి వర్గంలో ఎక్కువగా ఉన్నారు. అంతవరకు వారిది ప్రజాపక్ష, ప్రతిపక్ష పాత్రనే. ప్రభుత్వాలను నిలదీయడమే తప్ప పాలనలో పాలుపంచుకోలేదు. పాలకులవైపు ఉండటమంటే ప్రజలకు దూరమవడమే అనే భావన కూడా ఉండేది. ప్రగతిశీల ఉద్యమ నేపథ్యంతో ప్రభుత్వ సత్కారాలను సైతం ఎందరో తిరస్కరించేవారు. తెలంగాణ వచ్చాక ఈ మేధావి వర్గంలో చాలామందికి ప్రభుత్వ పదవుల్లో, పాలక మండళ్లలో అవకాశాలు లభించాయి. దొరికినవారు ప్రభుత్వ విధుల్లో సంతోషంగా తమ పాత్రలను పోషించారు. హోదాల వల్ల వారికెంతో సంతృప్తి కూడా దక్కింది. ఊహించని పదవులను కట్టబెట్టిన కేసీఆర్‌కు దండాలు పెట్టారు. పదేండ్ల కేసీఆర్ పాలనను సమర్థిస్తూ, ఆయన ప్రవేశపెట్టిన పథకాలను కీర్తిస్తూ మాట్లాడారు. పత్రికల్లో వ్యాసాలు రాశారు. కొందరు పుస్తకాలు రాశారు. ప్రభుత్వంపై వచ్చే విమర్శలను తిప్పికొట్టారు. ఈ క్రమంలో తమ పూర్వాశ్రమపు కమ్యూనిస్టు భావజాలాన్ని తుడిచేసుకున్నారు. ప్రభుత్వ వాహనం, లక్షల్లో వేతనం, నలుగురిలో గొప్పతనం కొత్త మైకాన్ని ఇచ్చాయి. అధికారం ఇచ్చిన కొత్త రుచులు ఇష్టంగా మారాయి. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి సర్కార్ వచ్చాక గత పాలకుల వద్ద గౌరవం, హోదాలు దక్కనివారిని కాంగ్రెస్ పార్టీ చేరదీయడం మొదలుపెట్టింది. అది ఓ రాజకీయ ఎత్తుగడ. అందులో భాగంగానే అందెశ్రీని కాంగ్రెస్ అక్కున చేర్చుకుంది. కోదండరాం ఎమ్మెల్సీ అయ్యారు. ఇందులో ఎవరినీ తప్పుబట్టాల్సిన అవసరం లేదు. పెట్టే అమ్మను వదులుకొమ్మని ఎవరూ చెప్పరు. అయితే, కేసీఆర్ పాలనను విమర్శించినవారిలో రెండు రకాల వారున్నారు. కొందరేమో పదవులకు ఆశపడి, ఇవ్వని కారణంగా విమర్శించినవారు, మరికొందరేమో తమ సహజ ప్రవృత్తితో విమర్శించినవారు. ప్రస్తుత ముఖ్యమంత్రి మొదటి రకాన్ని సంతృప్తిపరచి కేసీఆర్‌పై వారు విరుచుకుపడేలా వారిని తయారు చేసుకుంటున్నారు. వీరిలో రచయితలు, జర్నలిస్టులు, కళాకారులు ఉన్నారు. తెలంగాణ వచ్చిందనే తృప్తి కన్నా కేసీఆర్ తమకు ఏ పదవి ఇవ్వలేదన్న కసి వారి విమర్శల్లో కనబడుతుంది. అదంతా వారి వ్యక్తిగతం. కేసీఆర్ హయాంలో ఎందరో రచయితలు, మేధావులు పదవులు పొందారు. వారి పదవీకాలం కూడా పూర్తయింది. కొందరికి తిరిగి పదవులు దక్కాయి, కొందరికి దక్కలేదు. దక్కనివారిలో కొందరు వెంటనే విమర్శాపర్వం ఎత్తుకున్నారు. కొందరేమో మరో అవకాశం కోసం ఆశగా ఎదురుచూస్తున్న సమయంలో రాష్ట్రంలో ప్రభుత్వం మారింది. తప్పనిసరి పరిస్థితుల్లో అకాడమీ, కార్పొరేషన్లకు పెద్దలుగా ఉన్నవారు రాజీనామా చేయక తప్పలేదు. బీఆర్ఎస్ తిరిగి గెలిస్తే వీరి పదవులకు ఢోకా ఉండేది కాదు. కేసీఆర్ వీళ్లను కావాలని దూరం చేసుకోలేదు. ఈ లెక్కన పదవులు దక్కినవారైనా అన్నివేళలా కేసీఆర్‌కు అనుయాయులుగా ఉండాలి. తెలంగాణ వచ్చాక పదవులు వద్దనుకొన్నవారిని ఏమనలేం. పదవులు దక్కనివారిని కూడా తప్పుబట్టలేం. కానీ, తెలంగాణ రాకతో కేసీఆర్ హయాంలో పదవులు, గౌరవాలు పొందినవారు కాంగ్రెస్ పంచన చేరడమే ఆక్షేపణీయం. నిజానికి, బీఆర్ఎస్ హయాంలో పదవుల్లో ఉన్నవారు కేసీఆర్, రేవంత్ పాలనల మధ్య వ్యత్యాసాలపై, మంచి చెడులపై బహిరంగంగా మాట్లాడాలి. కానీ, చాలామంది వ్యూహాత్మకంగా మౌనంగా ఉంటున్నారు. హామీలు నెరవేర్చడంలో కాంగ్రెస్ విఫలమైనా నోరెత్త డం లేదు. రేవంత్‌రెడ్డి చేపడుతున్న తెలంగాణ చిహ్నాల మార్పుపై మాట్లాడటం లేదు. తెలంగాణ తల్లిని అప్పుడు మెచ్చుకున్న నోళ్లే ఇప్పుడు కొత్త విగ్రహాన్ని కూడా మెచ్చుకోవడం విడ్డూరం. ఇదే అదనుగా ముఖ్యమంత్రి ఒక్కొక్కరిని చేరదీసి తమవైపు తిప్పుకొంటున్నారు. ఇప్పుడు భావజాలాలు ఉత్త ముచ్చట్లే. కాంగ్రెస్ చరిత్ర కూడా అవసరం లేదు. ప్రజా యుద్ధనౌక బిడ్డకు కాంగ్రెస్ ఇచ్చిన పదవే ముఖ్యం. విప్లవ సాంస్కృతిక సంస్థ సారథి కాంగ్రెస్ మంత్రితో వేదిక పంచుకుంటారు. కవులు, కళాకారులకు దక్కే సత్కారాలు వారి హక్కు. అయితే ఎవరు ఇస్తే వారి భజన చేయడం వారికి శోభనివ్వదు. ఎన్ని ప్రభుత్వాలు మారినా ఎప్పుడూ ప్రతిపక్షంగా, ప్రజాపక్షంగా ఉండే తెలంగాణ రచయితలు, కళాకారులు, మేధావుల సంఖ్య తగ్గిపోతున్నది. ఇది తెలంగాణ స్ఫూర్తికి విరుద్ధం.

# శివ శివా ఏమిటీ దారుణం?



రాజకీయ కక్ష సాధింపులతోనే ఏడాది గడిపిన కాంగ్రెస్ పాలకులు, పాలనను గాలికి వదిలేశారు. దీంతో రాష్ట్రంలో అన్నిరంగాలూ సమస్యలతో నీల్గుతున్నాయి. రేవంత్ సర్కారు నిర్లక్ష్యానికి వేములవాడ ఆలయ కోడెల అక్రమ తరలింపు తాజా ఉదాహరణ. దక్షిణకాశీగా పేరుపొందిన వేములవాడ క్షేత్రంలో కొలువైన రాజరాజేశ్వరస్వామిని భక్తులు అభిమానంతో 'ఎములాడ రాజన్న'గా పిలుచుకుంటారు. పేదల దేవుడైన రాజన్నకు కోడెను కట్టేసే సంప్రదాయం అనాదిగా వస్తున్నది. శివుడి వాహనం నంది కనుక రాష్ట్ర నలుమూలల నుంచి భక్తులు పెద్దసంఖ్యలో (ముఖ్యంగా రైతులు) కోల్లాగెలను తెచ్చి, రాజన్న సన్నిధిలో కట్టేసి వెళ్తారు. ఇలా కోడెల సంఖ్య ఏటికేడు పెరిగిపోతుండటంతో ఆలయాధికారులు వాటిని గుర్తింపు పొందిన గోశాలలకు, రైతులకు అందజేసేవారు. ఈ విధానం అక్రమార్కులకు ఆయుధంగా మారింది. అంతే వాటిని పక్కదారి పట్టించడం వారికి షరామామూలైంది. తప్పుడు పత్రాలు, తప్పుడు లెక్కలతో కోడెలు పక్కదారి పట్టడం, ఆలయ సిబ్బందే అక్రమార్కులకు సహకరించడం మరీ దారుణం. కాంగ్రెస్ అధికారం చేపట్టిన ఈ ఏడాది కాలంలో ఇలాంటి అక్రమాలు వెలుగుచూస్తూనే ఉన్నాయి. ఈ సమస్య నుంచి భక్తులను పక్కదారి పట్టించేందుకు ప్రభుత్వం కోడెలను రైతులకే ఇవ్వాలనే నాటకాన్ని తెరపైకి తీసుకు వచ్చింది. ఇందుకోసం ఓ కమిటీ వేయడం, ఆ కమిటీ నామ మాత్రంగా వ్యవహరించడంతో ఈ నిబంధన నిర్వీర్యమైపోయింది. అయితే ఈ వివాదంలో ఓ మంత్రి పేరు తెరమీదకు రావడం అనేక అనుమానాలకు తావిస్తున్నది. ఆ మంత్రి సిఫారసు మేరకే కోడెల కేటాయింపు జరిగినట్టు వార్తలు సైతం వెలుగుచూశాయి. నిందితులు బినామీ పేర్లతో కోడెలను సేకరించి, ఆ తర్వాత కబేళాకు అమ్మేస్తుండటం దిగ్భ్రాంతి కలిగిస్తున్నది. ఈ గోల్‌మాల్‌పై సదరు మంత్రి సొంత జిల్లా వరంగల్‌లోని గీసుగొండలో కేసు నమోదు కావడమే అందుకు నిదర్శనం. ఈ ఘటనలో పోలీసులు ముగ్గురినీ అరెస్టు చేశారు. ఈ నిందితులు నకిలీ గోశాలలను సృష్టించడమే కాకుండా, రైతుల పేరిట పశువులను కబేళాలకు తరలించడం భక్తులను విస్మయ పరుస్తున్న విషయం. ఈ తతంగాన్ని ప్రభుత్వ యంత్రాంగం చూసీచూడనట్టుగా వ్యవహరించడం నిర్లక్ష్యానికి పరాకాష్ఠ. కోడెల సంరక్షణా బాధ్యతలను చూసుకోవాల్సిన ప్రభుత్వం, అధికారులు ఉదాసీనంగా వ్యవహరించడమే కాకుండా తాజా ఘటనలపై ప్రశ్నిస్తే జవాబులు చెప్పలేక నీళ్లు నములుతుండటం గమనార్హం. అక్రమాలపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకునే ఉద్దేశం వారిలో ఏ కోశా నా కనిపించడం లేదు. విషయం బయటపడటంతో ఈ వ్యవహారాన్ని మసిపూసి మారేడుకాయ చేసే ప్రయత్నాలూ చేస్తున్నారు. తనపై వచ్చిన ఆరోపణలకు జవాబు చెప్పకుండా సదరు మంత్రి తప్పించుకోచూడటం, విషయాన్ని బయటపెట్టిన సమాచార సాధనాలపై పోలీసులకు ఫిర్యాదు చేయడం విచిత్రం. ఏదేమైనప్పటికీ కోడెల తరలింపు వెనుక ఉన్న నిజానిజాలు బయటకురావాల్సి ఉన్నది. ప్రభుత్వం నిష్పాక్షికంగా దర్యాప్తు జరిపించి బాధ్యులను వెంటనే శిక్షించాలి. తద్వారా భక్తుల విశ్వాసాల పట్ల తమకు ఏపాటి గౌరవం ఉన్నదో చాటుకోవాలి.

# భారం వారిపైనే



వాతావరణ మార్పులు.. ఈ భూమ్మీద ప్రతి ఒక్కరినీ ఏదో ఓ రకంగా ప్రభావితం చేస్తాయి. అయితే.. ఆ ప్రభావం అందరిమీదా సమానంగా ఉండటం లేదట. పురుషులతో పోలిస్తే, ఆడవాళ్లపైనే వాతావరణ ప్రభావం ఎక్కువగా కనిపిస్తున్నదని పలు సర్వేలు చెబుతున్నాయి. పర్యావరణ మార్పుల వల్ల నేరుగా ప్రభావితమయ్యే వాటిలో మహిళలు నిర్వహించే పనులే ఎక్కువ. గ్రామీణ ప్రాంతాల్లో కుటుంబాలకు ఆహారం, నీరు, ఇతర సదుపాయాలను కల్పించడంలో మహిళలే కీలకంగా ఉంటారు. కరువులు, వరదలతో వనరుల కొరత ఏర్పడినప్పుడు.. మహిళలపై పనిభారం గణనీయంగా పెరుగుతుంది. ఇదేసమయంలో వారి ఆదాయం తగ్గడంతోపాటు అమ్మాయిల చదువులకూ తీవ్రమైన ఆటంకాలు ఎదురవుతుంటాయి. ఇక ఇంటిలోనూ అత్యంత కాలుష్యాన్ని కలుగజేసే పని ప్రదేశాల్లో మగ్గేదీ మహిళలే! ముఖ్యంగా.. వంటింట్లో తీవ్రమైన పొగ, కలుషిత ఇంధనాలను ఉపయోగించడం స్త్రీల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతున్నది. వంటింట్లో పేలవమైన గాలి నాణ్యత కూడా వారిని ఇబ్బంది పెడుతున్నది. దీనివల్ల.. మహిళల్లో ముందస్తు కాన్పులు, తక్కువ బరువుండే పిల్లలు పుట్టడం లాంటి సమస్యలూ ఎదురవుతున్నాయి. వాతావరణ మార్పుల వల్ల 2050 నాటికి 15.8 కోట్లమంది మహిళలు, బాలికలు మరింత పేదరికంలోకి దిగజారుతారని యునైటెడ్ నేషన్ నివేదిక పేర్కొంది. 23.2 కోట్లమంది ఆహార భద్రతపై ప్రభావం పడుతుందనీ ఆందోళన వ్యక్తం చేసింది.

## అక్రమమని తెలిసే అనుమతులిచ్చారా నిర్మాణాలను
## కూల్చివేస్తే అధికారులే నష్టపరిహారం చెల్లించాలి

చెరువులు, కుంటలు వంటి జలవనరుల పరిధిలో భవన నిర్మాణాలకు ముందుగా అనుమతులిచ్చి.. ఇప్పుడు అవి అక్రమ నిర్మాణాలంటూ కూల్చివేస్తే ఎలాగని రాష్ట్ర ప్రభుత్వాన్ని హైకోర్టు నిలదీసింది. అక్రమమని తెలిసి కూడా అనుమతులు ఇచ్చి, ఇప్పుడు వాటిని కూల్చివేస్తే వాటికి నష్టపరిహారాన్ని అధికారులే చెల్లించాల్సి ఉంటుందని ఉన్నత న్యాయస్థానం హెచ్చరించింది. అక్రమ నిర్మాణాలకు అనుమతులిచ్చిన అధికారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆదేశించింది. ఇక మీదట అక్రమ నిర్మాణాల కూల్చివేతల వ్యవహారంలో వాటికి అనుమతులు ఇచ్చిన సంబంధిత అధికారుల ఆస్తుల జప్తునకు ఆదేశాలు జారీ చేయాల్సి ఉంటుందని పేర్కొంది. అనుమతులు ఉన్న వాటిని అక్రమ నిర్మాణాలని కూల్చివేస్తే వాటి బాధితులకు నష్టపరిహారాన్ని ప్రభుత్వం చెల్లించాల్సిన అవసరంలేదని స్పష్టంచేసింది. ప్రభుత్వం ప్రజా ధనాన్ని బాధితులకు పరిహారంగా చెల్లించడానికి వీల్లేదని చెప్పింది. అధికారుల తప్పులకు ప్రభుత్వ ధనాన్ని ఎందుకు చెల్లించాలని ప్రశ్నించింది. అక్రమ నిర్మాణాలకు అనుమతులిచ్చిన అధికారుల నుంచే పరిహారం మొత్తాన్ని రాబట్టాలని, వారి ఆస్తులను జప్తుచేస్తే జేజమ్మలు దిగొస్తారని వ్యాఖ్యానించింది. అధికారుల ఆస్తులను జప్తు చేస్తే అప్పుడు వాళ్లకు తాతలు కనిపిస్తారని కూడా వ్యాఖ్యానించింది. చెరువులు, కుంటలు వంటి జలవనరుల సంరక్షణ ముఖ్యమేనని, అయితే వాటి పరిధిలో, అదీ అధికారుల అనుమతులతో నిర్మాణాలు చేశాక ఇప్పుడు వాటిని అక్రమమని నోటీసులు ఇవ్వడంపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. భవనాలకు అనుమతులిచ్చి తీరా అకడ నిర్మాణాలు పూర్తయ్యాక బఫర్‌జోన్, ఎఫ్‌టీఎల్ పరిధిలో అవి ఉన్నాయని, కూల్చివేస్తామని నోటీసులు జారీ చేయడంలో అధికారుల ఆంతర్యం ఏమిటని మండిపడింది.

**అనుమతులిచ్చిన అధికారుల మాటేమిటి?**

రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం మంగర్షికుంట బఫర్‌జోన్, ఎఫ్‌టీఎల్ పరిధిలో నిర్మాణాల తొలగింపునకు నీటిపారుదల శాఖ అధికారులు ఇచ్చిన నోటీసులను సవాలు చేస్తూ సచిన్ జైస్వాల్ సహా ముగ్గురు పిటిషన్ దాఖలు చేశారు. వీటిపై జస్టిస్ సీవీ భాసర్‌రెడ్డి బుధవారం విచారణ చేపట్టారు. పిటిషనర్ తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ, నీటిపారుదల శాఖ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు నోటీసులు జారీచేస్తూ.. ఏడు రోజుల్లో బఫర్‌జోన్, ఎఫ్‌టీఎల్ పరిధిలోని నిర్మాణాలను తొలగించాలని ఆదేశించారని తెలిపారు. అనుమతులు తీసుకొని నిర్మించుకున్న రేకుల ఇండ్లను కూల్చివేసేందుకు చర్యలు తీసుకోనున్నారని చెప్పారు. వాదనల తర్వాత హైకోర్టు స్పందిస్తూ.. అధికారుల అనుమతులతో నిర్మించుకున్న ఇండ్లను కూల్చివేస్తామంటే ఎలాగని ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. బఫర్‌జోన్, ఎఫ్‌టీఎల్ పరిధి తొమ్మిదో లేదా పదో మీటర్లు ఉంటుందని, నీటిపారుదల, పురపాలక శాఖలు, గ్రామ పంచాయతీ అధికారుల అనుమతులు తీసుకొని నిర్మించిన తర్వాత ఇప్పుడు అక్రమ నిర్మాణాలంటే ఎలాగని ప్రశ్నించింది. చెరువులను పరిరక్షించాలని సుప్రీంకోర్టు కూడా చెప్పిందని, అదే సమయంలో అన్ని అనుమతులతో కట్టుకున్న నిర్మాణాలను కూల్చివేస్తే, మరి అనుమతులు ఇచ్చిన అధికారుల మాటేమిటని నిలదీసింది.



# డాలర్లకు భారీ డిమాండ్ ఆల్‌టైమ్ కనిష్ఠానికి రూపీ విలువ

84.88 వద్దకు పతనం

మరో 5 పైసలు క్షీణించిన విలువ



డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ అంతకంతకూ పడిపోతూనే ఉన్నది. గురువారం మరో 5 పైసలు దిగజారి ఫారెక్స్ మార్కెట్‌లో ఆల్‌టైమ్ కనిష్ఠాన్ని తాకుతూ 84.88 వద్దకు క్షీణించింది. అంతర్జాతీయంగా ముడి చమురు ధరల్లో పెరుగుదల, విదేశీ పెట్టుబడుల ఉపసంహరణలు, దేశీయ స్టాక్ మార్కెట్ల నష్టాలు.. రూపీని ఒత్తిడికి గురిచేశాయి. ఈ క్రమంలోనే విదేశీ బ్యాంకులు, దిగుమతిదారుల నుంచి డాలర్లకు భారీగా డిమాండ్ కనిపించింది. నిజానికి అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డొనాల్ట్ ట్రంప్ విజయం సాధించిన దగ్గర్నుంచి కరెన్సీ మార్కెట్‌లో డాలర్ పరుగులు మొదలయ్యాయి. ఇదే సమయంలో ఇతర దేశాల కరెన్సీల పతనం కూడా ఆరంభమైంది. ముఖ్యంగా ఆసియా దేశాల్లోని అన్ని కరెన్సీల విలువ క్రమేణా పడిపోతున్నదని ఫారెక్స్ ట్రేడర్లు గుర్తుచేస్తున్నారు. బ్రిక్ (బ్రెజిల్, రష్యా, ఇండియా, చైనా) సభ్య దేశాలపై 100 శాతం సుంకాల పెంపు ఉంటుందని ట్రంప్ హెచ్చరించడమే కారణం అంటున్నారు.

**మూడు రోజుల్లో 27 పైసలు..**

గడిచిన 4 రోజుల్లో 3 రోజులూ రూపీ నష్టాలకే పరిమితమైంది. మిగతా ఆ ఒక్కరోజు ఎక్కడిదక్కడే ఉన్నది. ఇక ఈ మూడు రోజుల ట్రేడింగ్‌లో డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ 27 పైసలు కోల్పోవడం గమనార్హం. సోమవారం ఒక్కరోజే 20 పైసలు క్షీణించగా, బుధ, గురువారాల్లో మరో 7 పైసలు పతనమైంది. భారతీయ క్యాపిటల్ మార్కెట్ల నుంచి తరలిపోతున్న విదేశీ పెట్టుబడులు సైతం మార్కెట్ సెంటిమెంట్‌ను దెబ్బతీస్తున్నట్టు ఫారెక్స్ ట్రేడర్లు చెప్తున్నారు. మరోవైపు కరిగిపోతున్న దేశంలోని ఫారెక్స్ రిజర్వులు సైతం పరిస్థితుల్ని మరింతగా దిగజార్చుతున్నాయి. ఈ ఏడాది సెప్టెంబర్ 28న 704.885 బిలియన్ డాలర్లతో ఆల్‌టైమ్ హైలో ఉన్న ఫారెక్స్ రిజర్వులు.. గత నెల 22న 656.582 బిలియన్ డాలర్లకు క్షీణించాయి. దాదాపు రెండు నెలల్లో 48.30 బిలియన్ డాలర్లు హరించుకుపోయాయి.

**ఇట్లయితే ఎదురు దెబ్బే...**

జీడీపీ వృద్ధిరేటు పతనం.. రూపాయి మారకం విలువ క్షీణత.. పెట్టుబడుల ఉపసంహరణలు.. దేశంలో ప్రమాద ఘంటికల్నే మోగిస్తున్నాయి. రూపాయి నష్టాలు.. దేశీయ దిగుమతుల్ని భారం చేస్తుండగా, ద్రవ్యోల్బణాన్ని కూడా ఎగదోస్తున్నది. ఇప్పటికే ఆర్బీఐ వడ్డీరేట్లను గరిష్ఠ స్థాయిల్లోనే ఉంచుతున్నది. ఇప్పుడు రూపీ తీరు.. ఇకపైనా వడ్డీరేట్ల కోతలకు వీల్లేకుండా చేస్తున్నది. ఇదే జరిగితే ఆయా రంగాల్లో వృద్ధి క్షీణించినట్లే.

# పడకేసిన పారిశ్రామికోత్పత్తి

## అక్టోబర్‌లో 3.5 శాతానికే పరిమితమైన వృద్ధి




దేశీయ పారిశ్రామిక రంగం మళ్లీ పడకేసింది. గనులు, విద్యుత్, తయారీ రంగాలు నిరాశాజనక పనితీరు కనబర్చడంతో అక్టోబర్ నెలలో పారిశ్రామిక వృద్ధి 3.5 శాతానికి పరిమితమైంది. క్రితం ఏడాది ఇదే నెలలో నమోదైన 11.9 శాతంతో పోలిస్తే భారీగా తగ్గినట్లు కేంద్ర గణాంకాల మంత్రిత్వ శాఖ తాజాగా వెల్లడించింది. దేశవ్యాప్తంగా గనుల్లో ఉత్పత్తి గణనీయంగా పడిపోవడంతో మొత్తం పారిశ్రామిక ప్రగతిపై ప్రతికూల ప్రభావం చూపింది. క్రితం ఏడాది ఇదే నెలలో 13.1 శాతం వృద్ధిని నమోదు చేసుకున్న గనుల రంగం అక్టోబర్ నెలకుగాను 0.9 శాతానికి పరిమితమైంది. అలాగే తయారీ రంగం కూడా 10.6 శాతం నుంచి 4.1 శాతానికి పరిమితమైంది. దీంతోపాటు విద్యుత్ ఉత్పత్తి కూడా 20.4 శాతం నుంచి 2 శాతానికి పడిపోయింది. 2023 అక్టోబర్ నెలలో 21.7 శాతం వృద్ధిని నమోదు చేసుకున్న క్యాపిటల్ గూడ్స్ రంగం ఈసారికిగాను 3.1 శాతానికి పరిమితమైంది. కన్స్యూమర్ నాన్-డ్యూరబుల్ రంగ వృద్ధి 2.7 శాతానికి పరిమితమైంది. క్రితం ఏడాది ఇది 9.3 శాతంగా నమోదైంది. కానీ, వినియోగదారుల మన్నికైన వస్తువుల ఉత్పత్తి విభాగం 5.9 శాతం వృద్ధిని కనబరిచింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్-అక్టోబర్ మధ్యకాలంలో పారిశ్రామిక వృద్ధి 4 శాతంగా నమోదైంది. క్రితం ఏడాది ఇది 7 శాతంగా ఉన్నది.

**శాంతించిన ధరల సూచీ...**

గత కొన్ని నెలలుగా రికార్డు స్థాయిలో దూసుకుపోయిన ధరల సూచీ ఎట్టకేలకు శాంతించింది. నవంబర్ నెలలకుగాను రిటైల్ ద్రవ్యోల్బణం 5.48 శాతంగా నమోదైంది. అక్టోబర్ నెలలో నమోదైన 6.21 శాతంతో పోలిస్తే తగ్గుముఖం పట్టింది. ఆహార పదార్థాలు తగ్గుముఖం పట్టడం, ముఖ్యంగా కూరగాయలు చౌక కావడం వల్లనే రిటైల్ ధరల సూచీ తగ్గుముఖం పట్టిందని కేంద్రం తాజాగా వెల్లడించింది. ఆహార పదార్థాల ధరల సూచీ 9.04 శాతానికి తగ్గింది. క్రితం ఏడాది ఇదే నెలలో నమోదైన 8.70 శాతంతో పోలిస్తే పెరగగా, అక్టోబర్‌లో నమోదైన 10.87 శాతంతో పోలిస్తే భారీగా తగ్గింది.

## రిటైల్ ద్రవ్యోల్బణంలో కాసింత రిలీఫ్

# ఆహార ఉత్పత్తుల ధరల తగ్గుదల ఎఫెక్ట్



అక్టోబర్ నెలతో పోలిస్తే నవంబర్ నెలలో రిటైల్ ద్రవ్యోల్బణం కాస్త రిలీఫ్ ఇచ్చింది. అక్టోబర్‌లో 6.21 శాతంగా ఉన్న చిల్లర ద్రవ్యోల్బణం.. నవంబర్ నెలలో 5.48 శాతానికి దిగి వచ్చింది. ఆహార వస్తువులు, ప్రధానంగా కూరగాయల ధరలు తగ్గడం వల్లే నవంబర్ రిటైల్ ద్రవ్యోల్బణం తగ్గిందని కేంద్ర ప్రభుత్వ సంస్థ నేషనల్ స్టాటిస్టిక్స్ ఆఫీస్ (ఎన్‌ఎస్‌ఓ) విడుదల చేసిన వినియోగదారుల ధరల సూచీ (సీపీఐ) పేర్కొంది. అక్టోబర్ నెలలో ఉన్న 10.87 శాతంగా ఆహార ద్రవ్యోల్బణం.. నవంబర్‌లో 9.04 శాతానికి దిగి వచ్చింది. గతేడాది నవంబర్ నెలలో 8.70 శాతంగా ఆహార ద్రవ్యోల్బణం నమోదైంది. కూరగాయలు, పప్పులు-పప్పు అనుబంధ ఉత్పత్తులు, చక్కెర, ఫలాలు, కోడిగుడ్లు, పాలు-పాల ఉత్పత్తులు, మసాలా దినుసులు, కమ్యూనికేషన్స్, రవాణా, పర్సనల్ కేర్ వస్తువుల ధరలు గణనీయంగా తగ్గాయని ఎన్‌ఎస్‌ఓ తెలిపింది. గత జూలై-ఆగస్టుల్లో 3.6 శాతంగా ఉన్న రిటైల్ ద్రవ్యోల్బణం.. సెప్టెంబర్ నెలలో 5.5, అక్టోబర్ కల్లా 6.2 శాతానికి చేరుకున్నది. గతేడాది సెప్టెంబర్ ద్రవ్యోల్బణం కంటే 2024 అక్టోబర్ ద్రవ్యోల్బణం చాలా ఎక్కువ. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ద్రవ్యోల్బణం 4.8 నుంచి 4.5 శాతానికి తగ్గుతుందని గత వారం ఆర్బీఐ అంచనా వేసింది. అయితే డిసెంబర్ త్రైమాసికంలో ఆహార వస్తువుల ధరలు పెరగకుండా ఉండాలంటే ఆహార వస్తువులపై ధరల ఒత్తిళ్లను నియంత్రించాలని నిపుణులు సూచిస్తున్నారు.

# ఒకే ఒక్కడు సంపదలో ఎలాన్ మస్క్ అరుదైన ఘనత

ఈ ఘనతను సాధించిన తొలి వ్యక్తిగా టెస్లా సారథి రికార్డు

మస్క్ సంపద 400 బిలియన్ డాలర్లపైనే

బ్లూంబర్గ్ తాజా నివేదిక

బ్లూంబర్గ్ బిలియనీర్స్ ఇండెక్స్ జాబితా

165 బిలియన్ డాలర్ల సంపదతో 7వ స్థానంలో బిల్‌గేట్స్

144 బిలియన్ డాలర్లతో వారెన్ బఫెట్‌కు 10వ స్థానం

టాప్-10 ప్రపంచ సంపన్నులలో 8మంది టెక్నాలజీ ఇండస్ట్రీకి చెందినవారే

భారత్ నుంచి ముకేశ్ అంబానీకి 17వ స్థానం, గౌతమ్ అదానీకి 19వ స్థానం

టాప్-50లో నలుగురు భారతీయులకు చోటు

10.1 బిలియన్ డాలర్లతో తెలుగు వ్యాపారవేత్త మురళీ దివీ



అమెరికా బహుళజాతి ఆటోమోటివ్ దిగ్గజ సంస్థ టెస్లా సీఈవో ఎలాన్ మస్క్ పేరిట నయా రికార్డు నమోదైంది. ఇప్పటికే ప్రపంచ కుబేరుడిగా విరాజిల్లుతున్న మస్క్.. ఓ అరుదైన ఘనతను సాధించారు. మస్క్ సంపద ఏకంగా 400 బిలియన్ డాలర్ల మార్కును దాటేసింది మరి. ఇప్పటిదాకా ఈ మైలురాయిని ఎవరూ అధిగమించలేదు. దీంతో ఈ రికార్డును సొంతం చేసుకున్న తొలి వ్యక్తిగా మస్క్ నిలిచారు. బ్లూంబర్గ్ బిలియనీర్స్ ఇండెక్స్ తాజా వివరాల ప్రకారం మస్క్ సంపద విలువ 447 బిలియన్ డాలర్లకు చేరింది.

**ట్రంప్‌తో కిక్కు...**

ఇటీవలి అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డొనాల్డ్ ట్రంప్ విజయం సాధించిన దగ్గర్నుంచి మస్క్ సంపద క్రమేణా పెరుగుతూపోతూనే ఉన్నది. ఎన్నికల్లో ట్రంప్ కోసం మస్క్ పనిచేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే ట్రంప్ గెలుపు.. స్టాక్ మార్కెట్లలో మస్క్‌కు చెందిన కంపెనీల షేర్లకు విపరీతమైన ఊపును తెచ్చిపెట్టింది. ఇక టెస్లా, స్పేస్‌ఎక్స్ షేర్లలో ర్యాలీ మస్క్ సంపదను అంతకంతకూ పెంచేస్తున్నాయి. పెరిగిన డిమాండ్ నడుమ ఈ షేర్లను ఇన్వెస్టర్లు ఎగబడిమరీ కొనేస్తున్నారు. మస్క్ తన ప్రైవేట్ అంతరిక్ష అన్వేషణ సంస్థ స్పేస్‌ఎక్స్ షేర్లతో 50 బిలియన్ డాలర్ల సంపదను పెంచుకోగలిగారు. దీనంతటికీ ఇన్‌సైడర్ షేర్ సేల్ కారణమంటున్నారు. ప్రస్తుతం షేర్ ధర 135 డాలర్లదాకా ఉన్నది. ఇంకోవైపు టెస్లా షేర్ల విలువ ఆల్‌టైమ్ హైని తాకింది. ఒక్కో షేర్ 425 డాలర్లు పలుకుతున్నది.

**రెండు రోజుల్లోనే..**

గత నెల రోజుల్లో దాదాపు 136 బిలియన్ డాలర్లు మస్క్ సంపద పెరగగా.. కేవలం రెండు రోజుల్లోనే 58 బిలియన్ డాలర్లు పుంజుకోవడం గమనార్హం. మంగళవారం నాటికి ప్రపంచ కుబేరుల జాబితాలో రెండో స్థానంలో ఉన్న జెఫ్ బెజోస్‌కు, మస్క్‌కు మధ్య సంపదలో తేడా 140 బిలియన్ డాలర్లే. కానీ గురువారం ఇది 198 బిలియన్ డాలర్లకు పెరిగింది. ప్రస్తుతం అమెజాన్ అధిపతి జెఫ్ బెజోస్ సంపద విలువ 249 బిలియన్ డాలర్లుగా ఉన్నది. ఇక తాజా జాబితా ప్రకారం టాప్-5లో నలుగురు అమెరికన్లే. ఒక్కరే ఫ్రాన్స్ (బెర్నార్డ్ ఆర్నాల్ట్)కు చెందినవారున్నారు. కాగా, గురువారం నాటికి ప్రపంచవ్యాప్తంగా ఉన్న టాప్-500 శ్రీమంతులతో ఈ జాబితాను బ్లూంబర్గ్ ఇచ్చింది. ఇందులో 26మంది భారతీయులున్నారు.

# భారత్ మార్కెట్లోకి వివో ప్రీమియం ఫోన్లు

## వివో ఎక్స్200 ప్రో, వివో ఎక్స్200 ఇవీ డిటెయిల్స్




ప్రముఖ స్మార్ట్ ఫోన్ల తయారీ సంస్థ వివో తన వివో ఎక్స్200 (%200), వివో ఎక్స్200 ప్రో ఫోన్లను గురువారం భారత్ మార్కెట్లో ఆవిష్కరించింది. వివో ఎక్స్ 200ప్రో ఫోన్‌లో వీ3ం ఇమాజిన్ చిప్‌తోపాటు రెండు ఫోన్లలోనూ ట్రిపుల్ రేర్ కెమెరా సెటప్ ఉంటుంది. వివో ఎక్స్200 ఫోన్ లో 5800 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీ, వివో ఎక్స్200 ప్రో ఫోన్ లో 6000 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీ ఉంటుంది. గత అక్టోబర్ నెలలో చైనా మార్కెట్లో ఈ ఫోన్ ఆవిష్కరించారు. వివో ఎక్స్200 ప్రో ఫోన్ 16 జీబీ ర్యామ్ విత్ 512 జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.94,999 పలుకుతుంది. కాస్మోస్ బ్లాక్, టైటానియం గ్రే రంగుల్లో లభిస్తుందీ ఫోన్. వివో ఎక్స్200 ఫోన్ 16 జీబీ ర్యామ్ విత్ 256 జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.65,999, 16 జీబీ ర్యామ్ విత్ 512 జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.71,999 పలుకుతుంది. కాస్మోస్ బ్లాక్, నేచురల్ గ్రీన్ కలర్ షేడ్స్‌లో లభిస్తుంది. ప్రస్తుతం రెండు ఫోన్లు ప్రీ బుకింగ్ చేసుకోవచ్చు. ఈ నెల 19 నుంచి సేల్స్ ప్రారంభం అవుతాయి. తొమ్మిది నెలల వరకూ నో-కాస్ట్ ఈఎంఐ ఆప్షన్ ఉంటది. రూ.9,500 వరకూ ఇన్ స్టంట్ డిస్కౌంట్, రూ.9,500 ఎక్స్ఛేంజ్ బోనస్ పొందొచ్చు. ఏడాది వారంటీ పెంచుకోవచ్చు. వివో ఎక్స్200, వివో ఎక్స్200 ప్రో ఫోన్లు ఆండ్రాయిడ్ 15 బేస్డ్ ఫన్ టచ్ ఓఎస్ 15 వర్షన్ పై పని చేస్తాయి. వివో ఎక్స్200 ప్రో ఫోన్ 120 హెర్ట్జ్ రీఫ్రెష్ రేటుతోపాటు 6.78 అంగుళాల 1.5 కే రిజొల్యూషన్ (1,260ఐ2,800 పిక్సెల్స్) ఎల్టీపీఓ అమోలెడ్ డిస్ ప్లే కలిగి ఉంటుంది. ఇక వివో ఎక్స్200 ఫోన్ 120 హెర్ట్జ్ రీఫ్రెష్ రేటుతోపాటు 6.67 అంగుళాల 1.5 కే రిజొల్యూషన్ (1280ఐ2800 పిక్సెల్స్) అమోలెడ్ 8టీ ఎల్టీపీఎస్ డిస్ ప్లే కలిగి ఉంటుంది. రెండు ఫోన్లూ 4,500 నిట్స్ పీక్ బ్రైట్ నెస్ కలిగి ఉంటాయి. వివో ఎక్స్200 సిరీస్ ఫోన్లు మీడియాటెక్ డైమెన్సిటీ9400 ప్రాసెసర్, జీస్ బ్రాండెడ్ ట్రిపుల్ రేర్ కెమెరాలు ఉంటాయి. వివో ఎక్స్200 ప్రో ఫోన్ 50-మెగా పిక్సెల్ సోనీ ఎల్వైటీ-818 సెన్సర్ విత్ ఓఐఎస్ సపోర్ట్, 50-మెగా పిక్సెల్ వైడ్ యాంగిల్ కెమెరా విత్ ఆటో ఫోకస్, 200-మెగా పిక్సెల్ టెలిఫోటో ఐసో సెల్ హెచ్పీ9 సెన్సర్ విత్ ఓఐఎస్ సపోర్ట్ అండ్ 3.7 ఎక్స్ ఆప్టికల్ జూమ్ ఉంటాయి. ఇందులో వీ3ం ఇమేజింగ్ చిప్ ఉంటుంది. వివో ఎక్స్200 ఫోన్ 50-మెగా పిక్సెల్ సోనీ ఐఎంఎక్స్921 1/1.56అంగుళాల సెన్సర్ విత్ ఓఐఎస్ సపోర్ట్, 50-మెగా పిక్సెల్ జేఎన్1 సెన్సర్, 50-మెగా పిక్సెల్ సోనీ ఐఎంఎక్స్882 టెలిఫోటో సెన్సర్ విత్ 3ఎక్స్ ఆప్టికల్ జూమ్ ఫోన్లు ఉంటాయి. రెంటిలోనూ సెల్ఫీలూ వీడియో కాల్స్ కోసం 32 మెగా పిక్సెల్ కెమెరా ఉంటాయి. 5జీ, వై-ఫై, బ్లూటూత్ 5.4, ఎన్ఎఫ్‌సీ, జీపీఎస్, బైదూ, గ్లోనాస్, క్యూజడ్ఎస్ఎస్, నేవిల్ సీ, ఏ-జీపీఎస్, ఓటీజీ, యూఎస్బీ టైప్ సీ-పోర్ట్ కనెక్టివిటీ ఉంటుంది. యాక్సెలరో మీటర్, అంబియెంట్ లైట్ సెన్సర్, కలర్ టెంపరేచర్ సెన్సర్, ప్రాగ్జిమిటీ సెన్సర్, ఈ-కంపాస్, ఫ్లిక్కర్ సెన్సర్, గైరో స్కోప్, లాటర్ ఫోకస్ సెన్సర్, ఇన్‌ఫ్రా రెడ్ బ్లాస్టర్ ఉంటాయి. అథంటికేషన్ కోసం రెండు ఫోన్లలోనూ ఇన్ డిస్ ప్లే ఫింగర్ ప్రింట్ సెన్సర్ ఉంటది. వివో ఎక్స్200 ప్రో ఫోన్ 90వాట్ల వైర్డ్ ఫాస్ట్ చార్జింగ్, 30 వాట్ల వైర్ లెస్ చార్జింగ్ మద్దతుతో 6000 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీ, వివో ఎక్స్200 ఫోన్ 90 వాట్ల వైర్డ్ ఫాస్ట్ చార్జింగ్ మద్దతుతో 5800 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీ ఉంటాయి.

# కేవలం రూ.50 పెట్టుబడితో చేతికి రూ.35 లక్షలు అద్భుతమైన ప్లాన్!



ప్రజలు తమ డబ్బును సురక్షితమైన, మెరుగైన రాబడి పథకాలలో పెట్టుబడి పెట్టవచ్చు. పోస్ట్ ఆఫీస్ అటువంటి పథకం గ్రామ సురక్ష యోజన. ఈ పథకంలో మీరు రోజుకు కేవలం.. ఇండియా పోస్ట్ ఆఫీస్ అనేక రకాల పొదుపు పథకాలను నిర్వహిస్తోంది. పోస్టాఫీసు పథకాల్లో పెట్టుబడి పెట్టి లక్షలాది మంది మంచి రాబడులు పొందుతున్నారు. అందుకే ప్రజలు పోస్టాఫీసు పథకాల్లో డబ్బును పెట్టుబడి పెడతారు. పోస్టాఫీసులో డబ్బు పెట్టుబడి పెట్టడం రిస్క్ ఫ్రీగా పరిగణిస్తారు.

ఇండియా పోస్ట్ ఆఫీస్ అనేక రకాల పొదుపు పథకాలను నిర్వహిస్తోంది. పోస్టాఫీసు పథకాల్లో పెట్టుబడి పెట్టి లక్షలాది మంది మంచి రాబడులు పొందుతున్నారు. అందుకే ప్రజలు పోస్టాఫీసు పథకాల్లో డబ్బును పెట్టుబడి పెడతారు. పోస్టాఫీసులో డబ్బు పెట్టుబడి పెట్టడం రిస్క్ ఫ్రీగా పరిగణిస్తారు.

**1 / 5**

ప్రజలు తమ డబ్బును సురక్షితమైన, మెరుగైన రాబడి పథకాలలో పెట్టుబడి పెట్టవచ్చు. పోస్ట్ ఆఫీస్ అటువంటి పథకం గ్రామ సురక్ష యోజన. ఈ పథకంలో మీరు రోజుకు కేవలం రూ. 50 ఆదా చేయడం ద్వారా రూ. 35 లక్షల రాబడిని పొందవచ్చు. ప్రజలు తమ డబ్బును సురక్షితమైన, మెరుగైన రాబడి పథకాలలో పెట్టుబడి పెట్టవచ్చు. పోస్ట్ ఆఫీస్ అటువంటి పథకం గ్రామ సురక్ష యోజన. ఈ పథకంలో మీరు రోజుకు కేవలం రూ. 50 ఆదా చేయడం ద్వారా రూ. 35 లక్షల రాబడిని పొందవచ్చు.

**2 / 5**

గ్రామ్ సురక్ష యోజన గ్రామీణ పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ పథకంలో ఒక భాగం. ఈ బీమా పాలసీ దేశంలోని గ్రామీణ ప్రజల కోసం 1995 సంవత్సరంలో ప్రారంభించారు. గ్రామ్ సురక్ష యోజన గ్రామీణ పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ పథకంలో ఒక భాగం. ఈ బీమా పాలసీ దేశంలోని గ్రామీణ ప్రజల కోసం 1995 సంవత్సరంలో ప్రారంభించారు.

**3 / 5**

గ్రామ సురక్ష యోజనలో 19 నుండి 55 సంవత్సరాల మధ్య ఉన్నవారు పెట్టుబడి పెట్టవచ్చు. ఈ పథకంలో 10 వేల రూపాయల నుండి 10 లక్షల రూపాయల వరకు పెట్టుబడి పెట్టవచ్చు. ప్రీమియం చెల్లించడానికి అనేక ఎంపికలు అందుబాటులో ఉన్నాయి. గ్రామ సురక్ష యోజనలో 19 నుండి 55 సంవత్సరాల మధ్య ఉన్నవారు పెట్టుబడి పెట్టవచ్చు. ఈ పథకంలో 10 వేల రూపాయల నుండి 10 లక్షల రూపాయల వరకు పెట్టుబడి పెట్టవచ్చు. ప్రీమియం చెల్లించడానికి అనేక ఎంపికలు అందుబాటులో ఉన్నాయి.

**4 / 5**

మీరు ప్రీమియంను నెలవారీ, త్రైమాసికం, అర్ధ సంవత్సరం, వార్షికంగా చెల్లించవచ్చు. గ్రామ సురక్ష యోజన గురించి అందించిన సమాచారం ప్రకారం, ఈ పథకంలో ఒక వ్యక్తి నెలకు రూ. 1,515 అంటే రోజుకు కేవలం రూ. 50 పెట్టుబడి పెడితే, అతను రూ. 35 లక్షల వరకు పొందవచ్చు. మీరు 19 సంవత్సరాల వయస్సులో గ్రామ సురక్ష యోజనను కొనుగోలు చేస్తే, 60 సంవత్సరాల వయస్సు వరకు పెట్టుబడి పెట్టడం వలన మీకు 34.60 లక్షల రాబడి లభిస్తుంది. మీరు ప్రీమియంను నెలవారీ,







త్రైమాసికం, అర్ధ సంవత్సరం, వార్షికంగా చెల్లించవచ్చు. గ్రామ సురక్ష యోజన గురించి అందించిన సమాచారం ప్రకారం, ఈ పథకంలో ఒక వ్యక్తి నెలకు రూ. 1,515 అంటే రోజుకు కేవలం రూ. 50 పెట్టుబడి పెడితే, అతను రూ. 35 లక్షల వరకు పొందవచ్చు. మీరు 19 సంవత్సరాల వయస్సులో గ్రామ సురక్ష



యోజనను కొనుగోలు చేస్తే, 60 సంవత్సరాల వయస్సు వరకు పెట్టుబడి పెట్టడం వలన మీకు 34.60 లక్షల రాబడి లభిస్తుంది.

# ఆడవాళ్లలోనే ఆ ముప్పు



పురుషులతో పోలిస్తే మహిళల్లో గుండెపోటు వచ్చే అవకాశం ఎక్కువని అనేక అధ్యయనాలు తేల్చాయి. అమెరికన్ హార్ట్ అసోసియేషన్‌తోపాటు యురోపియన్ సొసైటీ ఆఫ్ కార్డియాలజీ సంస్థ కూడా.. ఈ విషయాన్ని బలపరుస్తున్నాయి. ఆధునిక జీవనశైలి, చెడు ఆహారపు అలవాట్ల కారణంగా.. మహిళల్లో ఈ హృద్రోగ కేసులు పెరుగుతున్నాయి. వయసు పైబడటం, హార్మోన్ల ప్రభావం అతివల గుండెను బలహీనపరుస్తున్నాయి. అధిక రక్తపోటు, డయాబెటిస్ లాంటి దీర్ఘకాలిక రుగ్మతలు.. మహిళల్లో గుండెపోటు ప్రమాదాన్ని పెంచుతున్నదట. రక్తంలో చక్కెర స్థాయులు పెరగడం వల్ల రక్త నాళాలు దెబ్బతింటాయి. ఫలితంగా రక్త సరఫరాలో ఆటంకం ఏర్పడి స్ట్రోక్ వచ్చే అవకాశం పెరుగుతుంది. 55 ఏళ్లు దాటినవాళ్లలో గుండెజబ్బుల ముప్పు ఎక్కువగా ఉంటున్నదట. మెనోపాజ్ సమయంలో వచ్చే హార్మోన్ మార్పుల వల్ల.. రక్తంలో చక్కెర స్థాయులు పెరుగుతాయి. ఈస్ట్రోజన్ హార్మోన్ లెవెల్స్ తగ్గడం కూడా.. రక్తనాళాల్లో వాపు, అధిక రక్తపోటుకు కారణం అవుతుంది. ఇక.. పురుషులతో పోలిస్తే మహిళల రక్త ధమనులు ఇరుకుగా ఉంటాయట. ఫలితంగా వారిలో బీపీ పెరిగి.. గుండెపోటుకు దారి తీస్తుంది. వీటితోపాటు ఊబకాయం, మానసిక ఒత్తిడి, నిరాశ వంటివి కూడా ఆడవాళ్లలో హార్ట్ ఎటాక్స్ రావడానికి కారణం అవుతున్నాయి. అలాగే బ్రోకెన్ హార్ట్ సిండ్రోమ్, గర్భధారణ సమస్యలు లాంటి పరిస్థితులు కూడా.. గుండె జబ్బుల ప్రమాదానికి దోహదం చేస్తున్నాయి.

### లక్షణాలు వేరుగా..

పురుషులతో పోలిస్తే.. మహిళల్లో గుండెపోటు లక్షణాలు వేరుగా ఉంటున్నాయని హృద్రోగ నిపుణులు అంటున్నారు. సాధారణంగా ఛాతీలో నొప్పి, శ్వాస ఆడకపోవడం, వికారం, తల తిరగడం, చలి చెమటలు పట్టడం.. కామన్‌గా కనిపించే లక్షణాలు. వీటితోపాటు ఆడవాళ్లలో మెడ, దవడ, గొంతు, కడుపుతోపాటు వీపుసహా వివిధ భాగాల్లో నొప్పిలాంటి లక్షణాలు ఉంటున్నాయట. వాంతులు, వికారం వంటివీ కనిపిస్తున్నాయట. అందుకే, ఈ లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచిస్తున్నారు.

# అధిక బరువును తగ్గించే సూపర్ ఫుడ్స్ ఇవి తప్పక తినండి




అధిక బరువును తగ్గించుకునేందుకు చాలా మంది అనేక రకాలుగా ప్రయత్నిస్తుంటారు. కానీ బరువు తగ్గలేకపోతుంటారు. బరువు తగ్గడం కోసం డైట్ పాటించడం, యోగా లేదా వ్యాయామం చేయడం వంటివి చేస్తుంటారు. అయితే కొందరు ఎంత చేసినా బరువు తగ్గడం లేదని వాపోతుంటారు. కానీ అలాంటి వారు ఇప్పుడు చెప్పబోయే పలు ఆహారాలను తరచూ తింటుంటే దాంతో బరువు తగ్గడం తేలికవుతుంది. ఈ ఆహారాలు మీ శరీర మెటబాలిజంను పెంచుతాయి. దీంతో క్యాలరీలు వేగంగా ఖర్చవుతాయి. ఫలితంగా శరీరంలో ఉండే కొవ్వు కరుగుతుంది. ఇక అధిక బరువును తగ్గించే ఆ ఆహారాలు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం. రాత్రి పూట నీటిలో ఖర్జూరాలను నానబెట్టాలి. గుప్పెడు మోతాదులో తీసుకుని నానబెట్టి మరుసటి రోజు ఉదయం బ్రేక్‌ఫాస్ట్‌లో తినాలి. ఇలా ఖర్జూరాలను ఉదయమే తింటుంటే శక్తి లభించడమే కాదు మెటబాలిజం కూడా పెరుగుతుంది. దీంతో క్యాలరీలు వేగంగా ఖర్చయి బరువు తగ్గుతారు. ఉదయం ఖర్జూరాలను తినడం వల్ల బరువు తగ్గవచ్చు. అధిక బరువు తగ్గాలనుకునే వారికి ఖర్జూరాలు ఎంతో మేలు చేస్తాయి. అలాగే ఇవి శరీరంలో వేడిని పెంచుతాయి కనుక చలికాలం తింటే శరీరాన్ని వెచ్చగా ఉంచుకోవచ్చు. అధిక బరువును తగ్గించడంలో బాదంపప్పు, వాల్ నట్స్ కూడా ఎంతో మేలు చేస్తాయి. బాదంపప్పు, వాల్ నట్స్‌లో ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు ఉంటాయి. ఇవి అనేక రకాలుగా మనకు ఉపయోగపడుతాయి. శరీర మెటబాలిజంను పెంచి అధిక బరువును తగ్గిస్తాయి. కంటి చూపును మెరుగు పరుస్తాయి. కనుక బాదం పప్పు లేదా వాల్ నట్స్‌ను గుప్పెడు మోతాదులో తీసుకుని రాత్రి పూట నానబెట్టి మరుసటి రోజు ఉదయం తినాలి. ఇలా రోజూ తింటుంటే ఎంతగానో ప్రయోజనం ఉంటుంది. ఈ సీజన్‌లో మనకు చిలగడదుంపలు కూడా అధికంగానే లభిస్తాయి. ఇతర దుంపలకు ఇది పూర్తిగా భిన్నమైందని చెప్పవచ్చు. ఇతర దుంపలు బరువును పెంచుతాయి. కానీ చిలగడదుంపలు బరువును తగ్గిస్తాయి. ఎందుకంటే ఈ దుంపల్లో ఫైబర్ సమృద్ధిగా ఉంటుంది. ఇది బరువును తగ్గించడంలో సహాయం చేస్తుంది. అలాగే అటుకులతో చేసిన ఆహారం తింటున్నా కూడా బరువు తగ్గవచ్చు. ఇవి తేలిగ్గా జీర్ణమవుతాయి. వీటిల్లో ఉండే ఫైబర్ బరువును తగ్గించేందుకు సహాయం చేస్తుంది. నిమ్మజాతికి చెందిన పండ్లను తినడం వల్ల కూడా అధిక బరువును తగ్గించుకోవచ్చు. ఇలా పలు రకాల ఆహారాలను ఈ సీజన్‌లో తీసుకుంటే బరువును తగ్గించుకోవడం ఎంత మాత్రం కష్టం కాదు. చాలా సులభంగానే కొవ్వును కరిగించుకోవచ్చు.

# విద్యార్థుల మీద ప్రభుత్వం పెట్టేది ఖర్చు కాదు ఓ పెట్టుబడి: రేవంత్ రెడ్డి





తెలంగాణ వ్యాప్తంగా ప్రభుత్వ స్కూళ్లతోపాటు సంక్షేమ హాస్టళ్లు, గురుకుల పాఠశాలల్లో కామన్ డైట్ మెనూ ప్రారంభించారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. రంగారెడ్డి జిల్లా చిలుకూరులో స్కూళ్లు, హాస్టల్స్‌లో కామన్ డైట్ ప్రారంభించిన తెలంగాణ సీఎం కీలక వ్యాఖ్యలు చేశారు. గురుకులాల్లో విద్యార్థులకు సరికొత్త డైట్ ప్లాన్ అమలు చేస్తున్నట్లు సీఎం రేవంత్ ప్రకటించారు. ఇప్పటివరకు ప్రైవేట్ స్కూల్స్‌లో చదివితేనే విద్యార్థులు రాణిస్తారనే అపోహ ఉండేదని, సంక్షేమ హాస్టల్స్‌లోని విద్యార్థుల్లో విశ్వాసం పెంచేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. మాజీ ప్రధాని పీవీ నరసింహారావు తొలిసారి సర్వేల్‌లో సంక్షేమ పాఠశాలను ప్రారంభించారని సీఎం గుర్తు చేశారు. సర్వేల్‌లో చదివిన అనేక మంది కీలక పదవులు నిర్వహిస్తున్నారు. గత ప్రభుత్వం 8 ఏళ్లుగా డైట్ ఛార్జీలు పెంచలేదన్న సీఎం రేవంత్, డైట్ ఛార్జీలు పెంచి విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందిస్తున్నామన్నారు. కాస్మోటిక్ ఛార్జీలు కూడా పెంచి విద్యార్థులకు అండగా ఉన్నామని భరోసా ఇచ్చారు. ఎక్కువ ఫీజులు ఉన్న ప్రైవేట్ స్కూల్స్‌లో ఎక్కువ మంది చదువుతున్నారు. ఇలా ఎందుకు జరుగుతుందో ప్రభుత్వ ఉపాధ్యాయులు ఆలోచించాలి. విద్యార్థుల మీద ప్రభుత్వం పెట్టేది ఖర్చు కాదు.. ఓ పెట్టుబడి అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలోనే సంక్షేమ హాస్టల్స్‌పై ఫోకస్ పెట్టింది తెలంగాణ ప్రభుత్వం. తనిఖీల పేరుతో ఇవాళ హాస్టల్స్ బాటపట్టింది. ముఖ్యమంత్రి, మంత్రులతోపాటు ప్రభుత్వ యంత్రాంగం అంతా హాస్టల్స్, గురుకులాల్లో తనిఖీలు చేపట్టారు. విద్యార్థులతో మాట్లాడి.. వాళ్లతో కలిసి భోజనాలు చేశారు. రంగారెడ్డి జిల్లా చిల్కూర్‌లో సోషల్? వెల్ఫేర్ ?రెసిడెన్షియల్ ?స్కూల్‌ను సీఎం రేవంత్‌రెడ్డి పరిశీలించారు. అక్కడి నుంచే రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ హాస్టళ్లు, గురుకులాల్లో కామన్ డైట్ ప్లాన్ ప్రారంభించారు. అనంతరం, విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించి సమస్యల్ని అడిగి తెలుసుకున్నారు. ఇక నుంచి ప్రతినెల 10న గురుకులాలు,హాస్టల్స్ బకాయిల చెల్లింపు జరుపుతామని ముఖ్యమంత్రి ప్రకటించారు. గ్రీన్‌ఛానల్ ద్వారా నేరుగా అకౌంట్లలో జమ చేస్తామన్నారు. ఇకపై ప్రతినెలా కలెక్టర్లు, ఎమ్మెల్యేలు, మంత్రులు గురుకులాలు, హాస్టల్స్‌ను విధిగా పరిశీలిస్తారని సీఎం స్పష్టం చేశారు. గురుకులాలు, సంక్షేమ హాస్టల్స్‌కు ఉచిత విద్యుత్ అందించాలని నిర్ణయించినట్లు ముఖ్యమంత్రి తెలిపారు. అలాగే, విద్యార్థుల్లో స్కిల్స్ కోసం టాటాగ్రూప్‌తో ఒప్పందం కుదుర్చుకున్నామని, ఇందులో భాగంగానే 75 ఐటీఐలను ఏటీసీలుగా అప్‌గ్రేడ్ చేస్తున్నామని సీఎం ప్రకటించారు. ఐటీఐలో చేరితే ఉద్యోగం వస్తుందనే నమ్మకం కల్పిస్తామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. అటు ఉమ్మడి ఖమ్మం జిల్లా బోనకల్‌లో బీసీ గురుకుల పాఠశాలను సందర్శించారు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క. విద్యార్థులతో మాట్లాడి సమస్యల్ని అడిగి తెలుసుకున్నారు. నిర్మల్ జిల్లా ఖానాపూర్‌లోని గిరిజన వెల్ఫేర్ ఆశ్రమ పాఠశాలలో పిల్లలతో కలిసి భోజనం చేశారు మంత్రి సీతక్క. అనంతరం, మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. భోజనాల్లో క్వాలిటీ తగ్గితే సహించేది లేదని.. నిర్లక్ష్యంగా వ్యవహరించే ఉద్యోగులను సర్వీస్ నుంచి తొలగిస్తామని హెచ్చరించారు.

# నమ్మిన ప్రజలను నట్టేట ముంచి పండుగలా!



ఓ ఊరిలో పాముకాటుతో ఒకాయన చనిపోయాడట. కొందరు సావు కాడికిపోయి.. 'పాము ఏడ కరిచింది? కన్ను కింద కరిచిందా.. ఇంకా నయం కన్ను మీద కరవలేదు. కన్నుపోతుండె' అని వారు అన్నరట. మనిషే సచ్చిపోయిండు. ఇక పాము ఏడ కరిస్తే ఏంది? ఆడ కరిస్తే కన్ను పోతుండె.. ఈడ కరిస్తే కాలుపోతుండె అనడంలో అర్థం ఉందా? కేసీఆర్ అప్పట్లో చెప్పే ఈ కథ లెక్కనే ఉన్నది కాంగ్రెస్ పాలకుల పనితీరు. ఇంకా చెప్పాలంటే సంపినోడే సావుకాడికి పోయి సావు డప్పు కొట్టినట్టు ఉంది. మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన నాటినుంచీ పాలమూరును నిర్లక్ష్యం చేసిందే కాంగ్రెస్ పార్టీ. పక్కనే కృష్ణా నది ప్రవహిస్తున్నా సాగు నీళ్లు అందించలేని అసమర్థత కాంగ్రెస్ పాలకులది. ఉమ్మడి ఏపీని 40 ఏండ్లకు పైగా పాలించిన కాంగ్రెస్ పార్టీ.. ప్రాజెక్టులు నిర్మించి పాలమూరుకు నీళ్లివ్వలేకపోయింది. ఏటికేడు ప్రాజెక్టుల నిర్మాణాన్ని సాగదీసే చరిత్ర ఉన్న హస్తం పాలకులు నేడు పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు నిర్మాణంలో మిగిలిన 10 శాతం పనులను కూడా పూర్తి చేయలేకపోతున్నారు. నాటి కాంగ్రెస్ పాలకుల చేతకాని పాలనే పాలమూరుకు వలసల జిల్లా అనే పేరు తెచ్చిపెట్టింది. నేటి పాలకులు కూడా అదే బాటలో నడుస్తున్నారు. అంతేకాదు, 'పాలమూరు మాదిగలు డప్పులు కొట్టాలె.. మనది మాదిగల జిల్లా' అంటూ ముఖ్యమంత్రి వారి ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తున్నారు. ఇదిలా ఉంటే.. ఎన్ని జన్మలెత్తినా కాంగ్రెస్ పార్టీ పాలమూరుకు చేసిన అన్యాయానికి ప్రాయశ్చిత్తం లభించదు. సకలజనుల వనరులను సర్వనాశనం చేసి, జలహారతులిచ్చి 'మా నీళ్లు తీసుకుపోండి' అని నీళ్ల దోపిడీకి సహకరించిన పార్టీ మళ్లీ అందలమెక్కడం మన ఖర్మ. నాటి పరాయి పాలనలో జరిగిన విధ్వంసాన్ని రూపుమాపి, జల వనరులు సృష్టించిన మనీషి కేసీఆర్. సాగు, తాగునీరు అందించడమే కాకుండా రైతుబంధు ఇచ్చి రైతన్నల మోములో చిరునవ్వులు పూయించింది కేసీఆర్ సర్కార్. కేసీఆర్ హయాంలో పాలమూరు జిల్లా వ్యాప్తంగా ప్రతీ గ్రామంలో గ్రామ దేవతలను కొలుస్తూ దాదాపు 40 ఏండ్ల తర్వాత పెద్దావర పండుగను రైతాంగం ఘనంగా జరుపుకొన్నది. ఆ సంబరాలు ఎంతో కాలం ఉండవంటూ మార్పు అనే పేరుతో వచ్చిన కాంగ్రెస్ సకల విధ్వంసాలు సృష్టిస్తున్నది. ఆనాటి రోజులు తెస్తామని చెప్పినట్టే నాటి నిర్లక్ష్యపు పాలన మళ్లీ తీసుకొచ్చింది నయవంచక కాంగ్రెస్. తాను పాలమూరు బిడ్డనని, పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా తెస్తానని చెప్పి ఉన్న ప్రాజెక్టును పడావు పెట్టిన్రు. అంతేకాదు, నారాయణపేట- కొడంగల్ ప్రాజెక్టు పేరుతో సగం పాలమూరును మళ్లీ ఎడారి చేసే ప్రయత్నం చేస్తున్నారు. రైతాంగాన్ని సకల విధాలుగా ధ్వంసం చేసి రైతు పండుగలంటూ హడావుడి చేస్తున్నారు. అసలెందుకు రైతు పండుగలు జరుపుతున్నట్టు? పచ్చబడ్డ పాలమూరును ఎండబెట్టినందుకా? జాతీయ హోదా తీసుకొస్తానని చెప్పి ప్రాజెక్టును పడావు పెట్టినందుకా? రైతు భరోసా ఇస్తనని చెప్పి కనీసం రైతుబంధు ఇవ్వలేకపోతున్నందుకా? బోనస్‌ను బోగస్ చేసినందుకా? పాలమూరు బిడ్డకు ఒకింత ప్రేమ ఎక్కువ ఉంటదని నమ్మిన ప్రజలను నట్టేట ముంచినందుకా? పండుగలను దండుగ చేసి ప్రచార ఆర్భాటాల కోసం పండుగలు చేస్తే నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరు. పుట్టిన గడ్డకు సేవ చేసే అవకాశం కోసం చాలామంది ఎదురుచూస్తుంటారు. కానీ, పాలమూరు బిడ్డ మాత్రం వచ్చిన అవకాశాన్ని కృష్ణానది పాల్జేశారు. ఈ ఏడాదికాలంలో పాలమూరుకు ఒరిగిందేమిటి? ఇప్పటికైనా ప్రచార ఆర్భాటాలు మానుకొని, పాలనపై దృష్టిపెడితే కనీసం పాలమూరు ఆత్మగౌరవాన్ని నిలబెట్టినవారు అవుతారు.

# నచ్చినోళ్లపైనే దోమల దాడి



రాజమౌళి సినిమాలో.. విలన్‌ను టార్గెట్ చేసిన 'ఈగ'ను తెగ ఎంజాయ్ చేశాం! ఆ 'ఈగ'కు మేమేం తక్కువ కాదంటున్నాయి దోమలు. నలుగురిలో ఒకరిని టార్గెట్ చేయడం వాటికి సరదా! రక్తం రుచి నచ్చితే.. ఎంత అదరగొట్టినా అవి బెదరవు. మన శరీరం నుంచి వెలువడే వాసనలు దోమలకు స్వాగత గీతికలు అవుతాయి. అపరిశుభ్రతే వాటికి మన శరీరంపై దాడిచేసేలా ప్రోత్సహిస్తాయి. అందుకే, ఒకేచోట నలుగురు ఉన్నా.. దోమలు అందరినీ ఒకేలా కుట్టవు. ఒకరిద్దరిపైనే తెగ దాడి చేస్తుంటాయి.

### వాసనలు పసిగట్టి..

ఒక్కొక్కరి నుంచి వచ్చే చెమటను బట్టి వారి చర్మం వాసన ఒక్కోరకంగా ఉంటుంది. వీటిని బట్టికూడా దోమలు ఆకర్షితమవుతాయి. శరీరం ఎక్కువగా చెమట పడితే.. చర్మంపై ఉండే బ్యాక్టీరియా యాక్టివేట్ అవుతుంది. అది కార్బాక్సిలిక్ యాసిడ్‌ను విడుదల చేస్తుంది. ఈ యాసిడ్ దోమలను ఎక్కువగా ఆకర్షిస్తుందని పలు అధ్యయనాల్లో తేలింది. కాబట్టి, వ్యాయామం, శారీరక శ్రమ ఎక్కువగా చేసిన తర్వాత స్నానం చేయడం అవసరం. దీనివల్ల శరీరం శుభ్రపడి, చెమట వాసన తగ్గి.. దోమలు దరిచేరే అవకాశాలు తగ్గుతాయి.

### బ్లడ్ గ్రూప్‌ను బట్టి..

వాటికి నచ్చిన బ్లడ్‌గ్రూప్ ఉన్నవారినే దోమలు ఎక్కువగా కుడతాయని అమెరికన్ జర్నల్ ఆఫ్ ఎంటమాలజీ నిర్వహించిన ఓ అధ్యయనం తేల్చింది. ఓ పాజిటివ్, ఓ నెగటివ్ బ్లడ్‌గ్రూప్ వ్యక్తులనే దోమలు ఎక్కువగా కుడతాయట. ఆ తర్వాతి స్థానం.. ఏ బ్లడ్ గ్రూప్ వ్యక్తులది. ఈ మూడు బ్లడ్ గ్రూప్‌లు ఉన్నవారితో పోలిస్తే.. మిగతా వారికి దోమల బెడద కాస్త తక్కువగానే ఉంటుందట. అందుకే.. ఓ, ఏ బ్లడ్ గ్రూప్ ఉన్నవారు దోమల నుంచి తప్పించుకోవడానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలి. 'చలి'తోపాటే దోమలూ విజృంభిస్తాయి. చర్మాన్ని సూదుల్లా గుచ్చి.. రక్తాన్ని పీల్చేస్తుంటాయి. లేనిపోని అనారోగ్యాలకు గురిచేస్తుంటాయి. దోమల్లో 3,500 కన్నా ఎక్కువ జాతులున్నా.. కేవలం ఆడ దోమలు మాత్రమే మనిషిని కుడతాయి. ఎందుకంటే.. ఆడ దోమల్లో గుడ్లు ఎదగాలంటే.. ప్రోటీన్లు అవసరం అవుతాయి. అవి మనిషి రక్తం నుంచే లభిస్తాయి. ఇక్కడ గమనించాల్సిన విషయం ఏమిటంటే.. దోమలు కొందరినే టార్గెట్ చేసి వారినే ఎక్కువగా కుడుతుంటాయి. ఇందుకు ప్రత్యేక కారణాలు ఉన్నాయని శాస్త్రవేత్తలు చెబుతున్నారు.

### కాక్‌టెయిల్ రుచి మరిగి..

మనిషి మనిషికీ శరీరతత్వంలో కొన్నిమార్పులు కనిపిస్తాయి. శరీరం నుంచి వెలువడే వాసనలు, ఉష్ణోగ్రతలు వేర్వేరుగా ఉంటాయి. వీటితోపాటు వాళ్లు వేసుకునే దుస్తుల రంగులను బట్టికూడా దోమలు మనుషులను టార్గెట్‌గా చేసుకుంటాయని సెయింట్ లూయిస్ (అమెరికా)లోని ట్రైసన్ రీసెర్చ్ సెంటర్ పరిశోధకులు చెబుతున్నారు. కొన్నిజాతుల దోమలు ఈ విషయంలో ఆచితూచి వ్యవహరిస్తాయట! వాటి ప్రవర్తన కూడా చాలా వింతగా ఉంటుందని పరిశోధకులు తేల్చారు. మనిషి చర్మం.. కొన్ని రసాయనాలతో కూడిన ప్రత్యేకమైన కాక్‌టెయిల్‌ను వాయు రూపంలో అతి స్వల్పంగా బయటికి విడుదల చేస్తుందట. ఈ కాక్‌టెయిల్ వాసన భిన్నంగా ఉన్నవారి వైపు దోమలు ఎక్కువగా ఆకర్షితం అవుతుంటాయట.

### కార్బన్ డయాక్సైడ్‌తో జాడ..

మనిషి శ్వాస ద్వారా బయటికి వదిలే కార్బన్ డయాక్సైడ్ కణాలు.. దోమలను ఎక్కువగా ఆకర్షిస్తాయి. వీటిద్వారా 30 అడుగుల దూరం నుంచే.. దోమలు మనిషి జాడను గుర్తిస్తాయి. అంతేకాదు.. కార్బన్ డయాక్సైడ్ విడుదలయ్యే రేటును బట్టికూడా ఆకర్షణ ఆధారపడి ఉంటుందట. గర్భిణులు, వ్యాయామాలు ఎక్కువగా చేసేవారు, జీవక్రియ రేట్లు అధికంగా ఉండేవారి నుంచి ఎక్కువ మొత్తంలో కార్బన్ డయాక్సైడ్ విడుదల అవుతుంటుంది. అందుకే.. వారిని దోమలు ఎక్కువగా కుట్టే అవకాశం ఉంటుంది.

### ముదురు రంగులేస్తే.. మూడినట్టే!

ఓ అధ్యయనం ప్రకారం.. నారింజ, ఎరుపు రంగుల తరంగ దైర్ఘ్యాలకు దోమలు ఎక్కువ ఆకర్షితం అవుతుంటాయని తేలింది. దోమలకు స్పష్టమైన చూపు ఉండదనీ, అందుకే కొన్ని ప్రత్యేక రంగులను మాత్రమే అవి గుర్తించగలుగుతాయని నిపుణులు చెబుతున్నారు. అందుకే, లేత రంగుల దుస్తులను ధరిస్తే.. దోమల బెడద నుంచి తప్పించు కోవచ్చని సూచిస్తున్నారు

### వేడివేడిగా..

దోమలు వేడి వాతావరణాన్ని ఇష్టపడతాయి. మనిషి శరీర ఉష్ణోగ్రతను బట్టికూడా వారిని కుట్టాలా? వద్దా? అనేది దోమలు నిర్ణయించుకుంటాయట. ఇక సువాసనలు వెదజల్లే సబ్బులు వాడేవాళ్లను కూడా దోమలు ఎక్కువగా కుడుతాయి. ఆ సబ్బుల్లోని సువాసనల ప్రభావం.. చర్మంపై చాలాసేపటి వరకు ఉంటుంది. అది దోమలను ఎక్కువగా ఆకర్షిస్తుంది. అందుకే.. చలికాలంలో అలాంటి సబ్బులను వాడకుండా ఉంటే మంచిదని ఆరోగ్య నిపుణులు సలహా ఇస్తున్నారు.

# రాజస్థాన్?లో ఈ ప్రదేశాలు ఔరా అనిపిస్తాయి ఒక్కసారైన చూడాలి



దేశంలో అత్యధిక వేడి ప్రాంతం రాజస్థాన్.. థార్ ఎడారి లో ఉన్న ఈ ప్రాంతం అత్యంత ఉష్ణోగ్రత కలిగి అయినప్పటికీ.. రాజస్థాన్ సహజ సౌందర్యం చాలా మంది ప్రయాణికులను ఆకర్షిస్తుంది. రాజస్థాన్‌లోని కొన్ని ప్రదేశాలు వర్షాకాలం లేదా శీతాకాలంలో మరింత అందంగా మారుతాయి. వాటి గురించి ఇప్పుడు తెలుసుకుందాం రండి. మౌంట్ అబూ: రాజస్థాన్‌లోని మౌంట్ అబూ రాష్ట్రంలోని ఆకర్షణీయమైన ప్రదేశం. ఈ ప్రదేశము హనీమూన్ డెస్టినేషన్‌గా కూడా పరిగణించబడుతుంది. ఈ ప్రదేశం ఎల్లవేళలా పచ్చదనం ఉన్నప్పటికీ, వర్షాకాలంలో ఈ ప్రదేశం మరింత అందంగా కనిపిస్తుంది.

మౌంట్ అబూ: రాజస్థాన్‌లోని మౌంట్ అబూ రాష్ట్రంలోని ఆకర్షణీయమైన ప్రదేశం. ఈ ప్రదేశము హనీమూన్ డెస్టినేషన్‌గా కూడా పరిగణించబడుతుంది. ఈ ప్రదేశం ఎల్లవేళలా పచ్చదనం ఉన్నప్పటికీ, వర్షాకాలంలో ఈ ప్రదేశం మరింత అందంగా కనిపిస్తుంది.

1 / 5

భంగర్ కోట: చిన్న పర్వతాల మధ్య ఉన్న భంగర్ కోట వర్షం కారణంగా పచ్చదనంతో కనుల విందు చేస్తుంది. దెయ్యాల కోటగా గుర్తింపు పొందిన ఈ కోట అందాలు చాలా ఆకర్షణీయంగా ఉంటాయి.

భంగర్ కోట: చిన్న పర్వతాల మధ్య ఉన్న భంగర్ కోట వర్షం కారణంగా పచ్చదనంతో కనుల విందు చేస్తుంది. దెయ్యాల కోటగా గుర్తింపు పొందిన ఈ కోట అందాలు చాలా ఆకర్షణీయంగా ఉంటాయి.

2 / 5

ఉదయపూర్ సిటీ: అనేక చారిత్రాత్మక కట్టడాలు ఉన్న ఉదయపూర్ రాచరిక శైలికే కాకుండా పచ్చదనానికి కూడా పేరుగాంచింది. ఉదయపూర్‌లో అనేక పర్వతాలు ఉన్నాయి. వర్షాకాలం తర్వాత వాటి అందం మరింత పెరుగుతుంది.

ఉదయపూర్ సిటీ: అనేక చారిత్రాత్మక కట్టడాలు ఉన్న ఉదయపూర్ రాచరిక శైలికే కాకుండా పచ్చదనానికి కూడా పేరుగాంచింది. ఉదయపూర్‌లో అనేక పర్వతాలు ఉన్నాయి. వర్షాకాలం తర్వాత వాటి అందం మరింత పెరుగుతుంది.

3 / 5

జైపూర్ సిటీ: రాజస్థాన్‌లో చూడదగ్గ ప్రదేశాల విషయానికి వస్తే, జైపూర్ నగరాన్ని బెస్ట్ ఎంపిక. దీనిని పింక్ సిటీ అని కూడా పిలుస్తారు. జైపూర్‌లోని అంబర్ ఫోర్ట్‌తో సహా అనేక చారిత్రక ప్రదేశాల అందాలను పర్యాటకులు ఇష్టపడతారు.

జైపూర్ సిటీ: రాజస్థాన్‌లో చూడదగ్గ ప్రదేశాల విషయానికి వస్తే, జైపూర్ నగరాన్ని బెస్ట్ ఎంపిక. దీనిని పింక్ సిటీ అని కూడా పిలుస్తారు. జైపూర్‌లోని అంబర్ ఫోర్ట్‌తో సహా అనేక చారిత్రక ప్రదేశాల అందాలను పర్యాటకులు ఇష్టపడతారు.


4 / 5

జాలోర్: దీన్ని సిటీ అఫ్ గ్రానైట్ అండ్ గ్రాండ్యుర్ అని పిలుస్తారు. జలోర్ కోటలోని 'టోప్ ఖానా' లేదా ఫిరంగి ఫౌండ్రీ జలోర్‌లోని ప్రముఖ పర్యాటక ఆకర్షణ. ఈ నగరం దాదాపు 900 సంవత్సరాల క్రితం నిర్మించబడిన సుంధ మాత ఆలయానికి కూడా ప్రసిద్ధి చెందింది మరియు దేవత చాముండ దేవి భక్తులకు పవిత్రమైనది.

జాలోర్: దీన్ని సిటీ అఫ్ గ్రానైట్ అండ్ గ్రాండ్యుర్ అని పిలుస్తారు. జలోర్ కోటలోని 'టోప్ ఖానా' లేదా ఫిరంగి ఫౌండ్రీ జలోర్‌లోని ప్రముఖ పర్యాటక ఆకర్షణ. ఈ నగరం దాదాపు 900 సంవత్సరాల క్రితం నిర్మించబడిన సుంధ మాత ఆలయానికి కూడా ప్రసిద్ధి చెందింది మరియు దేవత చాముండ దేవి భక్తులకు పవిత్రమైనది.







## భారత్ మార్కెట్లోకి టయోటా క్రమీ

# మైలేజీ ఇలా రూ.48 లక్షల నుంచి షురూ



ప్రముఖ కార్ల తయారీ సంస్థ టయోటా కిర్లోస్కర్ తన సెడాన్ మోడల్ కారు క్రమీ అప్ డేటెడ్ వర్షన్ ను భారత్ మార్కెట్లోకి తీసుకొచ్చింది. దీని ధర రూ.48 లక్షల నుంచి ప్రారంభం అవుతుంది. సేఫ్టీతోపాటు అదనపు ఫీచర్లు, న్యూ ఇంటీరియర్ లే ఔట్, ఆల్ న్యూ డిజైన్లు ఉన్నాయి. గత మోడల్ క్రమీ కారు కంటే మైలేజీ ఎక్కువ కావడంతోపాటు ధర కూడా 1.83 లక్షలు ఎక్కువ. ఆసక్తిగల కస్టమర్లు తమకు సమీప డీలర్ వద్ద గానీ, టయోటా ఆన్ లైన్ లోగా ప్రీ బుకింగ్స్ నమోదు చేసుకోవాలని సూచించింది. తక్షణం కార్ల డెలివరీ ప్రారంభం కానున్నట్లు టయోటా కిర్లోస్కర్ తెలిపింది. న్యూ టయోటా క్రమీ 9-జనరేషన్ కారు టీఎన్జీఏ-కే ప్లాట్‌ఫామ్‌పై రూపుదిద్దుకున్నది. లెక్సస్, అల్ ఫార్డ్, స్లెన్నా, వెంజా, లెక్సస్ ఈఎస్, లెక్సస్ ఆర్ఎక్స్ తదితర మోడల్ కార్ల స్ఫూర్తితో డిజైన్ చేశారు టయోటా న్యూ క్రమీ కారు. ఫిఫ్త్ జనరేషన్ హైబ్రీడ్ సిస్టమ్ (టీహెచ్ఎస్ -5)తోపాటు 2.5 లీటర్ల పెట్రోల్ ఇంజిన్ ఉంటుంది. ఈ ఇంజిన్ గరిష్టంగా 230 హెచ్పీ పవర్ వెలువరించడంతోపాటు లీటర్ పెట్రోల్ మీద 25 కి.మీ మైలేజీ ఇస్తుంది. ఈ-సీవీటీ గేర్ బాక్స్‌తోనూ వస్తుందీ కారు. న్యూ టయోటా క్రమీ 9-జనరేషన్ కారు ఫ్రంట్‌లో న్యూ హెడ్ ల్యాంప్ డిజైన్ ఇంటిగ్రేటెడ్ విత్ బ్లాక్ ఎలిమెంట్, హానీ కాంబ్ ప్యాటర్న్ గ్రిల్లె, మోర్ స్లోప్డ్ రూఫ్ లైన్స్, రీడిజైన్డ్ టెయిల్ ల్యాంప్స్, రేర్ బంపర్ ఉంటాయి. ఇంటీరియర్‌గా 7.0 అంగుళాల డిజిటల్ ఇన్‌స్ట్రుమెంట్ క్లస్టర్, ఫ్లోటింగ్ 12.3 అంగుళాల టచ్ స్క్రీన్ ఇన్ఫోటైన్మెంట్ సిస్టమ్, నైన్ స్పీకర్ జేబీఎల్ ఆడియో సిస్టమ్, వెంటిలేటెడ్ సీట్స్, 360 డిగ్రీ కెమెరా, వైర్ లెస్ ఆపిల్ కార్ ప్లే, ఆండ్రాయిడ్ ఆటో, హెచ్‌యూడీ డిస్ ప్లే, త్రీ జోన్ క్లైమేట్ కంట్రోల్, 10-వే పవర్డ్ ఫ్రంట్ సీట్స్ విత్ హీటెడ్ అండ్ వెంటిలేటెడ్ ఫంక్షన్, ఎలక్ట్రిక్ సన్ రూఫ్ తదితర ఫీచర్లు ఉన్నాయి. టయోటా క్రమీ 9-జనరేషన్ కారులో సేఫ్టీ సెన్స్ 3.0 అడాస్ సూట్, ప్రీ కొల్లిషన్ అసిస్ట్ విత్ పెడెస్ట్రియన్ డిటెక్షన్, అడాప్టివ్ క్రూయిజ్ కంట్రోల్, లేన్ కీప్ అసిస్ట్, రోడ్ సైన్ రికగ్నిషన్, ఆటోమేటిక్ హై బీమ్, 9-ఎయిర్ బ్యాగ్స్ తోపాటు ఫ్రంట్ అండ్ బ్యాక్ పార్కింగ్ సెన్సర్లు, 360-డిగ్రీ కెమెరా ఉంటాయి. స్కోడా సూపర్బ్ మోడల్ కారుతోపాటు ఆడి ఏ4, మెర్సిడెజ్ సీ-క్లాస్, బీఎండబ్ల్యూ3 సిరీస్ గ్రాన్ లిమౌసిన్ కార్లతో టయోటా క్రమీ 9- జనరేషన్ కారు పోటీ పడుతుంది.

# మళ్లీ 80 వేలపైకి పసిడి



బంగారం ధరలు మళ్లీ పుంజుకుంటున్నాయి. ఆభరణాల వర్తకులు, స్టాకిస్ట్‌లు అత్యధికంగా కొనుగోళు జరుపుతుండటంతో బంగారం మళ్లీ 80 వేల పైకి చేరుకున్నదని ఆల్ ఇండియా సరాఫా అసోసియేషన్ వెల్లడించింది. ఢిల్లీ బులియన్ మార్కెట్లో 99.9శాతం స్వచ్ఛత కలిగిన పదిగ్రాముల బంగారం ధర రూ.620 ఎగబాకి మూడు వారాల గరిష్ఠ స్థాయి రూ.80,400 పలికింది. అంతకుముందు ఇది రూ.79, 780గా ఉన్నది. 99.5 శాతం స్వచ్ఛత కలిగిన బంగారం ధర 80 వేలకు చేరుకున్నది. బంగారంతోపాటు వెండి పరుగులు పెట్టింది. పారిశ్రామిక వర్గాలు, నాణేల తయారీదారుల నుంచి కొనుగోళ్లు ఊపందుకోవడంతో కిలో వెండి ఏకంగా రూ.1,450 పెరిగి నెల గరిష్ఠ స్థాయి రూ.96,300కి చేరుకున్నది. అంతర్జాతీయ మార్కెట్లో ఔన్స్ గోల్డ్ ధర 2,700 డాలర్లకు చేరుకోవడం వల్లనే దేశీయంగా ధరలు పెరుగుతున్నాయని వర్తకులు వెల్లడించారు.

# 'న్యూ ఇయర్ వెల్కమ్ ప్లాన్'




టెలికం దిగ్గజం రిలయన్స్ జియో..నూతన సంవత్సరం 2025 సందర్భంగా ప్రత్యేక ఆఫర్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. వచ్చే నెల 11 వరకు అందుబాటులో ఉండనున్న ఈ ప్రత్యేక రీచార్జ్ ప్లాన్‌తో వినియోగదారులు భారీగా ప్రయోజనాలు పొందవచ్చునని తెలిపింది. రూ.2,025 పేరుతో ప్రకటించిన ఈ ప్లాన్ 200 రోజుల పాటు అన్‌లిమిటెడ్ 5జీ సేవలు, రోజుకు 2.5 జీబీ డాటా చొప్పున 500 జీబీ డాటా, అన్‌లిమిటెడ్ వాయిస్ కాల్స్-ఎస్ఎంఎస్‌లు, దీంతోపాటు రూ.2,150 పార్టనర్ కూపన్ల రూపంలో ప్రయోజనాలు పొందవచ్చునని తెలిపింది. వీటిలో ఆజియోలో రూ.2,500 లేదా అంతకంటే ఎక్కువ కొనుగోలుపై రూ.500 కూపన్‌తోపాటు రూ.499 స్విగ్గీ ఆర్డర్‌పై రూ.150 తగ్గింపు, ఈజ్ మై ట్రిప్‌పై రూ.1,500 తగ్గింపును పొందవచ్చునని తెలిపింది.

# క్విక్ కామర్స్‌లోకి అమెజాన్

### తేజ్ పేరుతో బెంగళూరులో పైలట్ సేవలు ప్రారంభం




భారత్‌లో శరవేగంగా వృద్ధి చెందుతున్న క్విక్ కామర్స్ విభాగంలోకి అమెజాన్ సైతం ప్రవేశించింది.. బ్లింకిట్, జెప్టో వంటి క్విక్ కామర్స్ ప్లాట్‌ఫామ్స్‌కు పోటీగా అమెజాన్ తేజ్ పేరుతో 15 నిమిషాల్లోపు నిత్యావసరాల డెలివరీ సేవలను తొలుత పైలట్ ప్రాజెక్ట్‌గా బెంగళూరులో ప్రారంభించింది. మంగళవారం ఢిల్లీలో ప్రారంభించిన సంభవ్ కార్యక్రమంలో అమెజాన్ ఇండియా కంట్రీ మేనేజర్ సమీర్ కుమార్ ఈ విషయాన్ని వెల్లడించారు. ప్రస్తుతం 610 కోట్ల డాలర్ల (రూ.51,758 కోట్లు) స్థాయిలో ఉన్న క్విక్ కామర్స్ మార్కెట్ 2030 నాటికి 4,000 కోట్ల డాలర్లకు (రూ.3.40 లక్షల కోట్లు) చేరుకోవచ్చని దాతుమ్ ఇంటెలిజెన్స్ తాజా నివేదిక అంచ నా వేసింది. క్విక్ కామర్స్ విభాగంలో 46 శాతం మార్కెట్ వాటాతో బ్లింకిట్ అగ్రస్థానంలో ఉండగా.. జెప్టో 29 శాతం మార్కెట్ వాటాను చేజిక్కించుకుంది. స్విగ్గీ ఇన్‌స్టామార్ట్ 25 శాతం మార్కెట్ వాటా కలిగి ఉంది. 2030 నాటికి 8,000 కోట్ల డాలర్ల ఎగుమతులు: భారత్ నుంచి తమ ఎగుమతులను 2030 నాటికి 8,000 కోట్ల డాలర్లకు పెంచాలన్న లక్ష్యానికి కట్టుబడి ఉన్నామని అమెజాన్ ఇండియా పునరుద్ఘాటించింది. 2025 నాటికల్లా 2,000 కోట్ల డాలర్లకు చేర్చాలనుకుంటున్నట్లు అమెజాన్ ఎమర్జింగ్ మార్కెట్స్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ అమిత్ అగర్వాల్ వెల్లడించారు.

# చైనా మార్కెట్లోకి రియల్‌మీ నియో 7 ఇవీ స్పెషిఫికేషన్స్




ప్రముఖ స్మార్ట్ ఫోన్ల తయారీ సంస్థ రియల్‌మీ తన రియల్‌మీ నియో 7 ఫోన్‌ను చైనా మార్కెట్లో ఆవిష్కరించింది. మీడియాటెక్ డైమెన్సిటీ 9300 ం చిప్ సెట్ తో వస్తున్న రియల్‌మీ నియో 7 ఫోన్ 50-మెగా పిక్సెల్ మెయిన్ సెన్సర్ తో కూడిన డ్యుయల్ రేర్ కెమెరా ఉంటుంది. 80 వాట్ల ఫాస్ట్ చార్జింగ్ మద్దతుతో 7,000 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీతోపాటు మూడు రంగుల్లో లభిస్తుంది. త్వరలో గ్లోబల్ మార్కెట్లతోపాటు భారత్ మార్కెట్లోనూ ఆవిష్కరిస్తారని తెలుస్తోంది. రియల్‌మీ నియో 7 ఫోన్ 12 జీబీ ర్యామ్ విత్ 256 జీబీ స్టోరేజీ వేరియంట్ సుమారు రూ.24 వేలు (2099 చైనా యువాన్లు), 12 జీబీ ర్యామ్ విత్ 512 జీబీ స్టోరేజీ వేరియంట్ దాదాపు రూ.29 వేలు (2499 చైనా యువాన్లు), 16 జీబీ ర్యామ్ విత్ 512 జీబీ స్టోరేజీ వేరియంట్ సుమారు రూ.32 వేలు (2799 చైనా యువాన్లు), 16 జీబీ ర్యామ్ విత్ ఒక టిగా బైట్ స్టోరేజీ వేరియంట్ దాదాపు రూ.38 వేలు (3299 చైనా యువాన్లు) పలుకుతుంది. 16 జీబీ ర్యామ్ విత్ 256 జీబీ స్టోరేజీ వేరియంట్ దాదాపు రూ.26 వేలకు (2299 చైనా యువాన్లు) లభిస్తుంది. మీటరైట్ బ్లాక్, స్టార్ షిప్, సబ్ మెర్సిబుల్ కలర్ ఆప్షన్లలో అందుబాటులో ఉంటుంది. రియల్‌మీ నియో 7 ఫోన్ ఆండ్రాయిడ్ 15 బేస్డ్ రియల్‌మీ యూఐ 6.0 వర్షన్ పై పని చేస్తుంది. 6,000 నిట్స్ పీక్ బ్రైట్ నెస్, 6.78 అంగుళాల 1.5 కే (1264ఐ2780 పిక్సెల్స్) 8టీ ఎల్టీపీఓ డిస్ ప్లే కలిగి ఉంటుంది. 120 హెర్ట్జ్ రీఫ్రెష్ రేట్, 2160 హెర్ట్జ్ హై ఫ్రీక్వెన్సీ డీడబ్ల్యూఎం డిమ్మింగ్ తోపాటు 100 శాతం డీసీఐ-పీ3 కలర్ గమట్, 2600 హెర్ట్జ్ టచ్ శాంప్లింగ్ రేట్, ఒక్టాకోర్ మీడియాటెక్ డైమెన్సిటీ 9300 ం ప్రాసెసర్ కలిగి ఉంటుంది. ఈ ఫోన్ ర్యామ్ కెపాసిటీ వర్చువల్‌గా 16 జీబీ వరకూ, ఒక టిగా బైట్ స్టోరేజీ వరకూ పెంచుకోవచ్చు. రియల్‌మీ నియో 7 ఫోన్ 50-మెగా పిక్సెల్ సోనీ ఐఎంఎక్స్882 కెమెరా విత్ ఓఐఎస్ సపోర్ట్, 8-మెగా పిక్సెల్ సెకండరీ వైడ్ యాంగిల్ కెమెరా, సెల్ఫీలూ వీడియో కాల్స్ కోసం 16-మెగా పిక్సెల్ కెమెరా ఉంటాయి. 7700 ఎంఎం స్క్వేర్ వీసీ హీట్ డిసిపేషన్ ఏరియాతోపాటు మెరుగైన నెట్‌వర్క్ కనెక్టివిటీ కోసం స్కై కమ్యూనికేషన్ సిస్టమ్ 2.0 ఫీచర్ ఉంటుంది. 5జీ, బైదూ, బ్లూటూత్ 5.4, జీపీఎస్, గెలీలియో, గ్లోనాస్, క్యూజడ్ఎస్ఎస్, నేవిల్ సీ, ఎన్ఎఫ్‌సీ, వై-ఫై802.11 ఏ/బీ/జీ/ఎన్/ఏసీ/బీఈ కనెక్టివిటీ కలిగి ఉంటుంది. యాక్సెలరో మీటర్, కలర్ టెంపరేచర్ మీటర్, డిస్టెన్స్ సెన్సర్, లైట్ సెన్సర్, జియో మ్యాగ్నటిక్ సెన్సర్, గైరోస్కోప్ సెన్సర్, ఇన్ ఫ్రా రెడ్ రిమోట్ కంట్రోల్, అండర్ స్క్రీన్ ఫింగర్ ప్రింట్ సెన్సర్ ఉంటాయి. డ్యుయల్ స్పీకర్స్ విత్ ఓరియాల్టీ ఆడియో సపోర్ట్ ఉంటుంది. 80వాట్ల ఫాస్ట్ చార్జింగ్ మద్దతుతో 7000 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీతో వస్తోంది. సింగిల్ చార్జింగ్ సాయంతో 21 గంటల వీడియో ప్లే బ్యాక్ టైం, 14 గంటల వీడియో కాలింగ్ టైం ఉంటుంది.

# ఈసారి వృద్ధి 6.5 శాతమే
# భారత జీడీపీ అంచనాలకు ఏడీబీ కోత



### భారత జీడీపీ అంచనాల్ని తగ్గించిన ఏడీబీ
### దేశ, విదేశీ ప్రతికూల పరిస్థితుల దెబ్బ

భారత ఆర్థిక వ్యవస్థ వృద్ధిరేటు అంచనాకు ఆసియా అభివృద్ధి బ్యాంక్ (ఏడీబీ) కోత పెట్టింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2024-25) దేశ జీడీపీ వృద్ధి 6.5 శాతానికే పరిమితం కావచ్చని బుధవారం పేర్కొన్నది. గతంతో పోల్చితే ఈ అంచనా అర శాతం తక్కువ కావడం గమనార్హం. మునుపు ఈ ఆర్థిక సంవత్సరం భారత్ జీడీపీ 7 శాతం వృద్ధి చెందగలదని అంచనా వేసింది మరి. ఈ మేరకు ఏషియన్ డెవలప్‌మెంట్ ఔట్‌లుక్ (ఏడీవో) తాజా ఎడిషన్‌లో ఏడీబీ స్పందించింది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) కూడా దేశ జీడీపీ అంచనాల్ని భారీగా తగ్గించిన విషయం తెలిసిందే. ఈసారి 7.2 శాతం కాదు 6.6 శాతమేనన్నది. అంతేగాక ఈ ఆర్థిక సంవత్సరానికి ద్రవ్యోల్బణం అంచనాను సైతం 4.8 శాతానికి పెంచింది. మందగించిన ఆర్థిక పరిస్థితులు, అధిక ఆహారోత్పత్తుల ధరలే కారణమని వివరించింది. ఈ నేపథ్యంలో ఏడీబీ అంచనాలు మిక్కిలి ప్రాధాన్యాన్ని సంతరించుకుంటున్నాయి.

### వచ్చేసారీ నిరాశే

వచ్చే ఆర్థిక సంవత్సరానికి (2025-26)గాను దేశ జీడీపీ వృద్ధిరేటు అంచనాల్ని సైతం ఏడీబీ తగ్గించేసింది. 7 శాతానికి మించి నమోదు కాకపోవచ్చన్న అభిప్రాయాన్ని వెలిబుచ్చింది. గతంలో 7.2 శాతం వృద్ధిరేటు ఉండొచ్చని అంచనా వేసిన సంగతి విదితమే. అలాగే ఆసియా-పసిఫిక్ దేశాల జీడీపీ కూడా 4.9 శాతానికి తగ్గవచ్చన్నది. సెప్టెంబర్‌లో దీన్ని 5 శాతంగా అంచనా వేసింది. కాగా, ఈ జూలై-సెప్టెంబర్‌లో భారత జీడీపీ వృద్ధి 7 త్రైమాసికాల కనిష్ఠాన్ని తాకుతూ 5.4 శాతం వద్దే నిలిచింది. నిజానికి ఆర్బీఐ అంచనా 7 శాతంగా ఉన్నది. మరోవైపు ఎస్అండ్‌పీ తదితర గ్లోబల్ రేటింగ్ ఏజెన్సీలు కూడా భారత జీడీపీ వృద్ధి అంచనాలకు కత్తెర వేస్తున్నాయి.

### ఇదీ సంగతి..

ఈసారైనా.. వచ్చేసారైనా దేశ జీడీపీ వృద్ధి తగ్గిపోవచ్చని అంచనా వేయడానికి కారణం ప్రైవేట్ పెట్టుబడులు, హౌజింగ్ డిమాండ్‌లో ఆశించిన స్థాయిలో ప్రగతి లేకపోవడమేనని ఏడీబీ ఈ సందర్భంగా తెలియజేసింది. అమెరికా వాణిజ్యం, ఆ దేశ ఆర్థిక వ్యవస్థ, దాని వలస విధానాల్లో చోటుచేసుకోబోయే మార్పులూ.. భారత్‌కు ప్రతికూలంగా మారవచ్చని ఏడీబీ అభిప్రాయపడింది. వచ్చే ఏడాది జనవరిలో అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ బాధ్యతలు చేపట్టనున్నది తెలిసిందే. ఇక అభివృద్ధి చెందుతున్న ఆసియా దేశాలతోపాటు, పసిఫిక్ దేశాల్లో ఎగసిపడుతున్న ద్రవ్యోల్బణం కూడా జీడీపీ వృద్ధికి అవరోధమేనని ఏడీబీ తమ తాజా రిపోర్ట్‌లో వ్యాఖ్యానించింది. అయితే ఖరీఫ్‌లో పంట దిగుబడి పెరిగితే ద్రవ్యోల్బణం శాంతించవచ్చని, బ్రెంట్ ముడిచమురు ధరలూ తక్కువగానే ఉంటే భారత్‌కు లాభిస్తుందన్న అభిప్రాయాన్ని వెలిబుచ్చింది.

# జూబిలెంట్ భార్తియా గ్రూప్ చేతికి

### కోకా-కోలాలో 40% వాటా
### డీల్ విలువ రూ.10,000 కోట్లు!?

భారత బాట్లింగ్ వ్యాపారం 'హిందుస్థాన్ కోకా-కోలా బెవరేజెస్ ప్రైవేట్ లిమిటెడ్'లో (హెచ్‌సీసీబీఎల్) 40 శాతం వాటాను జూబిలెంట్ భార్తియా గ్రూప్‌నకు విక్రయిస్తున్నట్లు అంతర్జాతీయ శీతల పానీయాల దిగ్గజం కోకా-కోలా బుధవారం ప్రకటించింది. డీల్ విలువను మాత్రం వెల్లడించలేదు. అయితే, ఈ ఒప్పందం విలువ రూ.10,000 కోట్ల స్థాయిలో ఉండవచ్చని మార్కెట్ వర్గాల అంచనా. హెచ్‌సీసీబీఎల్ మాతృసంస్థ హిందుస్థాన్ కోకా-కోలా బెవరేజెస్ హోల్డింగ్స్ ప్రైవేట్ లిమిటెడ్‌లో (హెచ్‌సీసీహెచ్) వ్యూహాత్మక పెట్టుబడి ద్వారా 40 శాతం వాటా కొనుగోలు చేసేందుకు విధిగా కట్టుబడి ఉండే ఒప్పందం కుదుర్చుకున్నట్లు భార్తియా గ్రూప్ తన ప్రకటనలో వెల్లడించింది. ఈ ఏడాది అక్టోబరులో ఏర్పాటు చేసిన జూబిలెంట్ బెవరేజెస్ లిమిటెడ్ సంస్థ ద్వారా ఈ కొనుగోలు జరుపుతున్నట్లు తెలిపింది. భారత మార్కెట్లో హెచ్‌సీసీబీ తన విజయ ప్రస్థానాన్ని కొనసాగించడంతోపాటు తన స్థానాన్ని మరింత బలోపేతం చేసుకునేందుకు ఈ పెట్టుబడులు దోహదపడనున్నాయని భార్తియా గ్రూప్ పేర్కొంది. నియంత్రణ మండళ్ల ఆమోదానికి లోబడి ఈ లావాదేవీ పూర్తి కానుంది. పార్లే బిస్లెరీకి చెందిన రమేశ్ చౌహాన్ నుంచి థమ్సప్ సహా పలు బ్రాండ్ల కొనుగోలు ద్వారా కోకా-కోలా కంపెనీ 1993లో భారత మార్కెట్లోకి పునః ప్రవేశించింది. అంతర్జాతీయంగా కీలకేతర ఆస్తులను తగ్గించుకునే వ్యూహంలో భాగంగా కోకా-కోలా భారత బాట్లింగ్ బిజినెసలోనూ వాటా విక్రయించింది. హెచ్‌సీసీబీఎల్ ఏపీ, తెలంగాణ సహా దేశవ్యాప్తంగా 13 ప్రాంతాల్లో బాట్లింగ్ యూనిట్లను కలిగి ఉంది. కోకో కోలా, స్ప్రైట్, థమ్సప్, లిమ్కా, మాజా, ఫాంటా, మినిట్ మెయిడ్, కిన్లే వాటర్ వంటి ప్రముఖ బ్రాండ్లతో సహా మొత్తం 8 విభాగాల్లో 37 భిన్న ఉత్పత్తులను తయారు చేసి విక్రయిస్తోంది. కోకా-కోలాకు భారత్ ఐదో అతిపెద్ద మార్కెట్. జూబిలెంట్ భార్తియా గ్రూప్‌నకు చెందిన జూబిలెంట్ ఫుడ్‌వర్క్స్ దేశంలోని అతిపెద్ద క్యూఎసఆర్ చైన్ ఆపరేటర్లలో ఒకటి. డామినోస్ పిజ్జా, పాప్‌ఐస్, డంకిన్, హాంగ్స్ కిచెన్, కెఫే బ్రాండ్ కాఫీ సైతం ఈ గ్రూప్‌నకు చెందినవే. భారత్‌తోపాటు ఇతర దేశాలకూ వ్యాపారాన్ని విస్తరించింది. ఇండియా, టర్కీ, బంగ్లాదేశ్, శ్రీలంక, అజర్‌బైజాన్, జార్జియా మార్కెట్లలో మొత్తం 3,130 స్టోర్లను నిర్వహిస్తోంది.




# వన్‌ప్లస్ కమ్యూనిటీ సేల్‌లో ఆకర్షణీయ
# ఆఫర్లు ఆరో తేదీ నుంచి షురూ ఇవీ డిటెయిల్స్

ప్రముఖ స్మార్ట్ ఫోన్ల తయారీ సంస్థ వన్ ప్లస్ స్మార్ట్ ఫోన్లు, ఇయర్ బడ్స్, టాబ్లెట్స్ తదితర డివైజ్‌లతో కూడిన కమ్యూనిటీ సేల్ ప్రకటించింది. ఈ నెల ఆరో తేదీన మొదలై 17వ తేదీ వరకూ కొనసాగుతుంది. ఈ కమ్యూనిటీ సేల్‌లో డిస్కౌంట్లు ఆఫర్ చేస్తున్నది. సాధారణ డిస్కౌంట్లతోపాటు ఐసీఐసీఐ బ్యాంక్, వన్ కార్డ్, ఆర్బీఎల్ బ్యాంక్ క్రెడిట్ కార్డులపై రాయితీలు ఉన్నాయి. సెలెక్టెడ్ ప్రొడక్ట్స్ మీద 12 నెలల వరకూ నో కాస్ట్ ఈఎంఐ ఆప్షన్లు అందుబాటులో ఉంటాయి. వన్ ప్లస్ అధికారిక వెబ్ సైట్ ద్వారా కొనుగోలు చేసిన వారికి ఆఫర్లు వర్తిస్తాయి. వన్ ప్లస్ ఎక్స్‌పీరియన్స్ స్టోర్స్, అమెజాన్, ఫ్లిప్ కార్ట్, మైంత్రా వంటి ఈ-కామర్స్ ప్లాట్ ఫామ్స్‌లతోపాటు రిలయన్స్ డిజిటల్, క్రోమా, విజయ్ సేల్స్ వంటి ఆఫ్ లైన్ రిటైల్ స్టోర్లలో కొనుగోలు చేసిన వారికి ఆఫర్లు లభిస్తాయి.

### స్మార్ట్ ఫోన్లపై డీల్స్ ఇలా

వన్ ప్లస్ 12 ఫోన్ 12 జీబీ ర్యామ్ విత్ 256 జీబీ స్టోరేజీ వేరియంట్ ఫోన్ రూ.64,999లకు లాంచ్ చేసింది. తాజా కమ్యూనిటీ సేల్‌లో రూ.6,000 ధర తగ్గింపు ఉంటుంది. ఐసీఐసీఐ బ్యాంక్, వన్ కార్డ్, ఆర్బీఎల్ క్రెడిట్ కార్డు యూజర్లకు రూ.7,000 డిస్కౌంట్‌తో రూ.59,999లకు లభిస్తుంది. వన్ ప్లస్ 12ఆర్ ఫోన్ ధరపై రూ.6,000, బ్యాంకు డిస్కౌంట్ రూ.3,000 లభిస్తుంది. దీంతో ఫోన్ ధర రూ.35,999 పలుకుతుంది. వన్ ప్లస్ నార్డ్ 4 సెలెక్టెడ్ వేరియంట్లపై రూ.3,000 ధర తగ్గింపు, ఇన్ స్టంట్ బ్యాంకు డిస్కౌంట్ రూ.2,000 లభిస్తుంది. వన్ ప్లస్ నార్డ్ సీఈ4 ఫోన్ మీద కమ్యూనిటీ సేల్ డిస్కౌంట్ రూ.2000, ఇన్ స్టంట్ బ్యాంకు డిస్కౌంట్ రూ.1,000తో రూ.24,999 నుంచి రూ.22,999లకు దిగి వస్తుంది. దీంతోపాటు వన్ ప్లస్ నార్డ్ బడ్స్ 2ఆర్ పొందొచ్చు. వన్ ప్లస్ ఓపెన్ ఫోన్ ధర రూ.1,49,999కి బదులు రూ.1,34,999లకు సొంతం చేసుకోవచ్చు. వన్ ప్లస్ పాడ్ గో రూ.37,999 నుంచి రూ.27,999లకు తగ్గించారు. వన్ ప్లస్ పాడ్ 2, వన్ ప్లస్ నార్డ్ సీఈ 4 లైట్ మీద రూ.2,000 ధర తగ్గింపు ఉంటుంది. వన్ ప్లస్ నార్డ్ సీఈ 4 లైట్ కొనుగోలు దారులకు రూ.1000 ఇన్ స్టంట్ బ్యాంకు డిస్కౌంట్ తోపాటు వన్ ప్లస్ బుల్లెట్స్ వైర్ లెస్ జడ్ 2 ఇస్తారు.



### ఇలా వన్ ప్లస్ వాచీలు, బడ్స్‌పై డిస్కౌంట్లు

కమ్యూనిటీ సేల్‌లో భాగంగా వన్ ప్లస్ వాచ్ 2, వన్ ప్లస్ వాచ్2ఆర్ లపై రూ.3,000 ధర తగ్గించింది. అదనంగా వన్ ప్లస్ వాచ్2పై రూ.3,000, వన్ ప్లస్ వాచ్2ఆర్ పై రూ.2000 ఇన్ స్టంట్ బ్యాంక్ డిస్కౌంట్ లభిస్తుంది. వన్ ప్లస్ వాచ్2 ధర రూ.24,999 నుంచి రూ.20,999లకు దిగి వచ్చింది. వన్ ప్లస్ బడ్స్ ప్రో3పై రూ.1,000 ధర తగ్గింపుతోపాటు ఇన్ స్టంట్ బ్యాంక్ డిస్కౌంట్ రూ.1,000తో కలిపి దాని ధర రూ.11,999 లకు తగ్గింది. ఇక వన్ ప్లస్ బడ్స్ ప్రో2 లాంచింగ్ ధర రూ.11,999 కాగా రూ.7,999లకే సొంతం చేసుకోవచ్చు.

# స్నేహపర్వం %- 3

రమాయణం



అక్క పదో తరగతి అయిపోగానే వరంగల్‌లోని పింగళి మహిళా కళాశాలలో ఇంటర్‌లో చేరింది. నాన్న వైపుగానీ అమ్మ వైపుగానీ అప్పటికి మా కజిన్స్‌లో ఎవరూ.. పదో తరగతికి మించి చదవలేదు. మా చదువుల కోసం అమ్మా, నాన్నా.. మరీ ముఖ్యంగా అమ్మ మా బంధువుల నుంచి ఎన్నో మాటలు ఎదుర్కోవాల్సి వచ్చిందట. 'ఆడ పిల్లలకు పై చదువులెందుకు?! చదువుకున్న పిల్లలు మన మాటింటరా?! అత్తగారింట్ల అణిగి మణిగి ఉంటరా?! వయసొచ్చినాక ప్రేమలు దోమలు అనకుండ ఉంటరా?! ఏమోనమ్మా.. నేనైతె మా పిల్లకు చదువు బంజేసి ఇంటి పని, వొంట పని నేర్పిస్తున్న. మొగణికి, పిల్లలకు ఒండి పెట్టుకుంటె చాలు. అయినా, మొగోళ్లకు తెల్వకుంటె ఆడోళ్లన్న చెప్పొద్దా?! మందిండ్లల్ల ఉంచి చదివిచ్చుడు ఏంది?!' ఇలా.. నాన్న తరఫువాళ్లు రకరకాల మాటలు అన్నారని అమ్మ చెబుతుండేది. అప్పటికి ఆ కాలేజీలో హాస్టల్ వసతి లేకనో, అమ్మానాన్నలకు హాస్టల్‌లో ఉంచడం ఇష్టం లేకనో, మరెందుకనో గానీ.. అక్కను మా చిన్నాయన కూతురైన లక్ష్మి అక్కయ్య ఇంట్లో ఉంచారు. ఆ బావ ఉస్మానియా యూనివర్సిటీకి అనుబంధంగా ఉన్న ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీలో లెక్చరర్‌గా పనిచేసేవారు. అక్కను ఉంచినందుకు కొంత డబ్బు, కొన్ని బియ్యం ఇచ్చేవారు. ఎటూ మాకు పండినవి, ఇంకేమైనా కావాలంటే తెప్పించి మరీ పంపేవారు. మమ్మల్ని మా ఊరి బడిలో చేర్చడానికి కూడా రాకుండా ఎవర్నో తోడిచ్చి పంపిన నాన్న.. అక్క కోసం మాత్రం ఆ కాలేజికి వెళ్లాడు. "వాండ్ల క్లాసుల మన పిల్లే అందరికంటె చిన్నగ ఉన్నది. ఎప్పుడు, ఎవరింట్ల ఒక్కతి ఉండలేదు. ఎట్లుంటదో ఏందో!" అని అమ్మతో అనడం విన్నాను. అప్పుడు నాన్న కళ్లల్లో నీళ్లు చూశాను. ఆ తరువాత రోజుల్లో నేనూ ఓసారి అక్కతో వాళ్ల కాలేజీ చూడటానికి వెళ్లాను. ఆ పింగళి కాలేజీ ఒక రాజభవనంలా ఉండేది. అప్పటి నిజాం రాజ్యంలో ఉప ముఖ్యమంత్రిగా పనిచేసిన పింగళి వెంకట్రామ రెడ్డి తన తమ్ముళ్లతో కలిసి వరంగల్‌లో మహిళా విద్య కోసం 1965లో తమ స్వంత భవనాన్ని కాలేజీ కోసం ఇచ్చేశారట. అలా కాలేజీకి వాళ్ల పేరు వచ్చింది. ఇప్పుడంతా కలిసిపోయింది గానీ, హనుమకొండను ఆనుకొని ఉన్న వడ్డేపల్లి ఊరిలో ఈ కాలేజీ ఉండేది. మెయిన్ రోడ్‌కు ఉండదు కనుక.. కాలేజీకి కూడా ఆర్టీసీ వాళ్ల స్పెషల్ బస్సులు ఉండేవి. వరంగల్, హనుమకొండల్లో అప్పటికే.. అంటే 1974లోనే లోకల్ బస్సులుండేవి. హైదరాబాద్ తరువాత ఒక్క వరంగల్‌లోనే సిటీ బస్సులు ఉన్నాయని అందరూ చెప్పుకొనేవారు. అక్క వాళ్ల కాలేజీ చాలా అందంగా ఉండేది. తెల్లగా, సినిమాల్లో చూపించే రాజ ప్రాసాదంలా ఉండేది. పెద్ద పెద్ద తరగతి గదులు, పొడవాటి వరండాలు, క్యాంటీను, ఆవరణలో చెట్లు %% నాకైతే భలే నచ్చింది. అక్కకు అక్కడ సరోజ, విజయ, సంధ్య, ఉష.. ఇలా ఎందరో కొత్త స్నేహితులయ్యారు. స్కూల్లో అక్క ఫ్రెండ్ అయిన ఇంద్రాణి కూడా అదే కాలేజీలో చేరి మళ్లీ క్లాస్‌మేట్ అయ్యింది. ఆ తరువాత రోజుల్లో ఆ స్నేహం మరింత బలపడి, ఇంద్రాణి, సరోజ, విజయ, సంధ్య.. ఆ నలుగురు ఒక జట్టు, దేహాలు వేరైనా ప్రాణం ఒక్కటే అన్నట్టు ఉండేవారు. అది కుటుంబ స్నేహంగా మారి, గత యాభై ఏళ్లుగా ఇప్పటికీ చెక్కు చెదరకుండా నిలిచి ఉంది. వాళ్లతో నా స్నేహమూ అలాగే కొనసాగుతూ ఉంది. ఇంద్రాణితో నాకు అప్పటికే ఆరేళ్ల అనుబంధం ఉంది గనుకా.. నేనూ తనూ ఎన్నో ముచ్చట్లూ, జోకులూ చెప్పుకునేవాళ్లం గనుకా.. నేను తనను పేరుతోనే పిలిచేదాన్ని. సరోజక్క కొంచెం పెద్దరికంగా ఉండేది గనుక తనను 'అక్కా' అంటాను. వాళ్లు పక్కా ఆంధ్రావాళ్లు. వాళ్ల నాన్న రైల్వేలో ఎక్స్‌ప్రెస్ గార్డు. వాళ్లు కాజీపేటలోని రైల్వే క్వార్టర్స్‌లో ఉండేవారు. సరోజక్క ఎంతో సౌమ్యురాలు, మృదు స్వభావి. చాలా ప్రేమను పంచుతుంది. ఓసారి హనుమకొండకు వెళ్లినప్పుడు అక్కతో కలిసి సరోజక్కవాళ్ల ఇంటికి వెళ్లాను. ఆ రాత్రి అక్కడే పడుకున్నాం. బంధువులు కాకుండా ఎవరైనా కొత్త వాళ్లింట్లో ఉండటం అదే మొదలు. వాళ్ల మాటలన్నీ నాకు ఎంతో విచిత్రంగా అనిపించేవి. పుస్తకాల్లో, సినిమాల్లో వాడే భాష కాకుండా, రోజూ మన చుట్టూ వినిపించే భాష కాకుండా అదేమిటో కొత్తగా అనిపించేది. "నువ్వు అక్కడ పడుకో! సంధ్యా, రమా ఆ పెద్ద మంచం ఎక్కి పడుక్కుంటారు. వాళ్లకి దుప్పట్లూ, దిళ్లూ ఇవ్వు" అనేది వాళ్లమ్మ. మాకేమో పండుకునుడు, చద్దర్లు, మెత్తలు అనడం అలవాటు. మొదటిసారి పూర్తి ఆంధ్రా కుటుంబాన్ని చూసినందుకు ఆశ్చర్యంగా ఉండేది. వాళ్లమ్మ కొంచెం నిశ్శబ్దంగా ఉండేది గానీ.. సరోజక్క, వాళ్ల నాన్న, తమ్ముడు అందరూ ఎక్కువగా.. అంటే నాన్ స్టాప్‌గా మాట్లాడేవారు. వాళ్ల మాటలన్నీ తమాషాగా అనిపించేవి. సరోజక్క వాళ్ల నాన్న చాలా ఆప్యాయంగా ఉండేవాడు. ఆ తరువాత ఎన్నో ఏళ్లపాటు వాళ్లింటికి చాలాసార్లు వెళ్లామంటే.. ఆ ప్రేమ, ఆప్యాయతలే కారణం. అయితే, నాకో విషయం చాలా ఆశ్చర్యం కలిగించేది. సరోజక్క వాళ్ల నాన్న.. "రాజీ.. కాఫీ ఇవ్వు. రాజీ.. మంచి నీళ్లివ్వు. రాజీ.. వేడి నీళ్లు పెట్టు. రాజీ.. నా దువ్వెనెక్కడ?!" అంటూ, ప్రతి దానికీ భార్యని పిలుస్తుండేవాడు. ఆవిడ ఎక్కడ ఉన్నా, ఏం చేస్తున్నా.. "వస్తున్నానండీ.. తెస్తున్నానండీ.." అంటూ ఎంతో భయభక్తులతో , వినయంగా చేస్తున్న పని వదిలేసి ఆయన్ని అటెండ్ అయ్యేది. ఇలా ఎప్పుడూ చూడని నాకు వింతగా ఉండటమే కాదు.. కొన్ని పనులు ఆయన చేసుకోవచ్చుగా అనిపించేది. అయితే సరోజక్క వాళ్ల తమ్ముడు రాజు మాత్రం వాళ్లమ్మకు పనుల్లో సహాయం చేయడం నాకు నచ్చేది. అతను కూడా జూనియర్ కాలేజీలో ఇంటర్ చదువుతుండేవాడు. పాటలు పాడుతుండేవాడు. తరువాతి రోజుల్లో వరంగల్ ఆర్ఈసీ (ఇప్పుడు ఎన్ఐటీ)లో ఇంజినీరింగ్ చేసి, ఐఐటీ ఖరగ్‌పూర్‌లో ఎంటెక్ చేసి.. ఆ తరువాత అమెరికా వెళ్లాడు. మేము అందరిలా రాజును ముందు జాగ్రత్తగా 'రాజన్నయ్యా!' అనకుండా.. 'రాజూ' అనే పిలిచేవాళ్లం. అతను కూడా మా అందరితో సరదాగా ఉండేవాడు. ఇక సరోజక్క వయసులో నాలుగైదేళ్లు పెద్దది గానీ, ఎంతో పెద్దదానిలా "ఏం కావాలమ్మా?! ఏం తింటావు?" అంటూ అడుగుతుండేది. బాగా గారాబం చేసేది. తను ఆ కాలనీలోనే కాకుండా ఫ్రెండ్స్‌కీ, తెలిసినవాళ్లకీ తోచినంత సహాయం చేస్తూ, తనకు ఇబ్బంది అయినా పైకి చెప్పకుండా ఉండేది. అందుకే.. సరోజక్కకు మేము 'మదర్ థెరిస్సా' అని నిక్‌నేమ్ పెట్టాం. ఆమె ఇప్పటికీ అలాగే ఉంటున్నది కూడా.

## భోజనం చేసేటప్పుడు నీళ్లను తాగాలా వద్దా వైద్య నిపుణులు ఏమంటున్నారు

భోజనం చేసేటప్పుడు నీళ్లను తాగవద్దని కొందరు చెబుతుంటారు. నీళ్లను తాగడం వల్ల జీర్ణ రసాలు సరిగ్గా ఉత్పత్తి కావని, తిన్న ఆహారం సరిగ్గా జీర్ణం కాదని, దీంతో అజీర్తి, గ్యాస్, కడుపు ఉబ్బరం వంటి సమస్యలు వస్తాయని అంటుంటారు. అయితే కొందరు మాత్రం భోజనం చేసేటప్పుడు నీళ్లను తాగితేనే మంచిదని, ఇది ఆహారంతో సరిగ్గా కలుస్తుందని, ఆహారం సులభంగా జీర్ణం అయ్యేందుకు నీళ్లు ఎంతగానో దోహదపడతాయని అంటుంటారు. అయితే వీటిలో ఏది నిజం, ఎవరు చెబుతున్నది అర్థం చేసుకోవాలి, దేన్ని పాటించాలి.. అని చాలా మంది కన్ఫ్యూజ్ అవుతుంటారు. అయితే ఈ విషయంలో డాక్టర్లు ఏమని సమాధానం చెబుతున్నారో ఇప్పుడు తెలుసుకుందాం.

### అర గ్లాసు చాలు..

భోజనం చేసేటప్పుడు నీళ్లను తాగితేనే మంచిదని డాక్టర్లు చెబుతున్నారు. దీంతో మనం తిన్న ఆహారం సులభంగా పేగుల్లో కదులుతుంది. దీని వల్ల ఆహారంలో ఉండే పోషకాలను శరీరం సరిగ్గా శోషించుకుంటుంది. అలాగే మలబద్దకం అన్నది ఉండదు. అయితే భోజనం చేసేటప్పుడు మరీ ఎక్కువ నీటిని తాగకూడదు. అర గ్లాసు నీళ్లను మాత్రమే తాగాలని అంటున్నారు. దీని వల్ల మనం తినే ఆహారం పేగుల్లో సులభంగా కదులుతుంది. అలాగే గొంతు పట్టేయకుండా ఉంటుంది. కాస్త నీటిని తాగితే ఫర్వాలేదు. జీర్ణాశయం అందుకు అనుగుణంగా ఆమ్లాలను ఉత్పత్తి చేస్తుంది. అయితే ఎక్కువ నీటిని మాత్రం తాగకూడదు. అలా చేస్తే కడుపు ఉబ్బరం, గ్యాస్, అజీర్తి వంటి సమస్యలు వస్తాయి.

### 30 నిమిషాల ముందు..

ఇక భోజనం చేయడానికి 30 నిమిషాల ముందు నీళ్లను తాగితే మంచిదని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. ఇలా చేయడం వల్ల మనం తినే ఆహారంలో ఉండే పోషకాలను శరీరం సరిగ్గా గ్రహిస్తుంది. అలాగే మలబద్దకం సమస్య ఉండదు. ఈ విధంగా నీళ్లను తాగడం వల్ల కడుపు నిండిన భావన కలుగుతుంది. దీంతో ఆహారం తక్కువగా తింటారు. ఫలితంగా ఇది బరువు తగ్గేందుకు ఎంతగానో సహాయ పడుతుంది. అలాగే భోజనం చేసిన అనంతరం నీళ్లను 30 నిమిషాలు ఆగాక తాగాలి. దీంతో తిన్న ఆహారం సరిగ్గా జీర్ణమవుతుంది. గ్యాస్ సమస్య ఉత్పత్తి అవకుండా ఉంటుంది. జీర్ణ సమస్యలు ఉండవు.

### కూల్ డ్రింక్స్, సోడాలు..



అయితే చాలా మంది భోజనం చేసే సమయంలో కూల్ డ్రింక్స్, సోడా వంటి పానీయాలను సేవిస్తుంటారు. భోజనం చేసే సమయంలో ఎట్టి పరిస్థితిలోనూ వీటిని తాగరాదు. ఇవి జీర్ణ క్రియకు ఆటంకం కలిగిస్తాయి. మనం తిన్న ఆహారంలో ఉండే పోషకాలను శరీరం శోషించుకోకుండా చూస్తాయి. దీంతో మనకు పోషకాలు సరిగ్గా లభించవు. అలాగే మనం తినే ఆహారం కూడా సరిగ్గా జీర్ణం కాదు. ఫలితంగా అది శరీరంలో కొవ్వుగా పేరుకుపోతుంది. ఇది బరువును పెంచుతుంది. కనుక భోజనం చేసేటప్పుడు సోడాలు, కూల్ డ్రింక్స్ తాగకపోవడమే మంచిది. ఇలా ఆహారం, నీరు విషయంలో నియమాలను పాటిస్తే ఆరోగ్యంగా ఉండవచ్చు. జీర్ణ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది.

# బీజేపీకి దారి చూపుతున్న రేవంత్





సువిశాల భారతదేశంలో తెలంగాణ ఒక రాష్ట్రం మాత్రమే. కానీ, దేశాన్ని పాలిస్తున్న ప్రధాని మోదీకి మన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ దారి చూపుతున్నారు. ఇబ్బంది వచ్చినప్పుడల్లా ఆదుకుంటున్నారు. ఇదేదో వ్యంగ్యంగా చెప్తున్న మాట కాదు, ఇప్పటివరకు దేశంలో జరిగిన వివిధ రాష్ట్రాల ఎన్నికల్లో ఇబ్బందుల్లో ఉన్న బీజేపీని రేవంతే ఆదుకుంటున్నారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న రెండు ప్రధాన రాష్ట్రాలు కర్ణాటక, తెలంగాణ ప్రభుత్వాల పనితీరు దేశవ్యాప్తంగా బీజేపీకి ప్రచారానికి ఉపయోగపడుతున్నది. ఇంకా చెప్పాలంటే, తెలంగాణ ఇంకాస్త ఎక్కువగానే ఉపయోగపడుతున్నది. తెలంగాణలో ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడంతో పాటు 'టీఎస్'ను 'టీజీ'గా మార్చడం, తెలంగాణ తల్లి విగ్రహ మార్పు, తెలంగాణ అస్తిత్వ గుర్తులను చెరిపివేయడం లాంటి చర్యలను దేశవ్యాప్తంగా బీజేపీ బాగానే వాడుకుంటున్నది. ఇప్పటికే ఢిల్లీలోని వీధుల పేర్లను బీజేపీ మార్చేసింది. రాజ్యాంగాన్ని కూడా బీజేపీ మారుస్తుందని కాంగ్రెస్ విమర్శిస్తున్నది. జాతీయ పతాకం.. మూడు రంగుల కాంగ్రెస్ జెండాను పోలి ఉందని, దాన్ని మార్చాలని కాంగ్రెసేతర పక్షాలు గతంలో డిమాండ్ చేశాయి. ఇప్పుడు కూడా మోదీ సర్కార్‌పై ఈగ వాలకుండా ఉండేలా రేవంత్ రెడ్డి చర్యలు కనిపిస్తున్నాయి. తెలంగాణ తల్లిని కాంగ్రెస్ తల్లిలా మార్చిన హస్తం పార్టీ బీజేపీ చేపట్టే మార్పులను ఏమని ప్రశ్నించగలదు? హర్యానా, మహారాష్ట్ర ఎన్నికల్లో ప్రధానంగా తెలంగాణలోని రేవంత్ పాలన గురించే మోదీ ప్రచారం చేశారు. హర్యానాలో ఎగ్జిట్ పోల్స్‌లోనే కాదు, చివరికి ఓట్ల లెక్కింపు ప్రారంభంలో సైతం కాంగ్రెస్ గెలుస్తుందనే అనిపించింది. తీరా బీజేపీ ఘన విజయం సాధించింది. మహారాష్ట్రలోనూ కాంగ్రెస్ కూటమి అధికారంలోకి వస్తుందని మొదటినుంచీ వినిపించగా.. బీజేపీ కూటమి ఏకపక్షంగా విజయం సాధించింది. ప్రత్యేకించి, కర్ణాటక, తెలంగాణల్లోని కాంగ్రెస్ ప్రభుత్వాల పాలన మహారాష్ట్రలో కాంగ్రెస్‌ను బాగా ఇబ్బంది పెట్టింది. ఈ విషయాన్ని కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే మీడియా సమక్షంలో వెల్లడించారు. 'మేమేమో కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో పథకాలు అద్భుతంగా అమలవుతున్నాయని ప్రచారం చేస్తుంటే, మీరేమో ఉచిత బస్సు పథకం అమలు చేయలేకపోతున్నాం, సమీక్షిస్తాం అని చెప్తున్నారు. ఇదేం పద్ధతి' అని సొంత పార్టీ పాలకులను బహిరంగంగా నిలదీశారు. మోదీ కూడా సరిగ్గా ఇదే పని చేశారు. మహారాష్ట్రలో ప్రతి సమావేశంలోనూ కర్ణాటక, తెలంగాణ సర్కార్ల వైఫల్యాలను ఎత్తిచూపారు. ప్రత్యేకించి, ఆరు గ్యారెంటీలంటూ తెలంగాణలో అధికారంలోకి వచ్చి అమలు చేయకుండా ప్రజలను మోసం చేశారని విస్తృతంగా ప్రచారం చేశారు. ఒక దశలో మహారాష్ట్ర ఎన్నికలు కాస్త తెలంగాణ ఎన్నికలు అనుకునేట్టుగా మారిపోయాయి. ముఖ్యమంత్రి రేవంత్‌తో పాటు మంత్రులు మహారాష్ట్రలో బైఠాయించి ప్రచారం చేశారు. ఆరు గ్యారెంటీలను అమలు చేస్తున్నామని కోట్ల రూపాయల తెలంగాణ సొమ్మును వెచ్చించి మహారాష్ట్ర పత్రికల్లో ప్రకటనలు ఇచ్చారు. అయితే, ఆరు గ్యారెంటీల్లో ఉచిత బస్సు మినహా ఏదీ అమలుకు నోచుకోలేదని, మహిళలకు నెలకు రూ.2500, పింఛన్ 4 వేలకు పెంపు, రైతుబంధు తదితర హామీలు అమలు కాలేదని బీజేపీ ప్రచారం చేసింది. ఆ ప్రచారం బాగానే ప్రభావం చూపింది. మహారాష్ట్ర ఎన్నికల ఫలితాలే అందుకు నిదర్శనం. ప్రతిపక్షాలకు ఏమైనా మాట్లాడే అవకాశం ఉంటుంది. కానీ, అధికార పక్షానికి మాత్రం తాము ఇచ్చిన హామీలను నేరవేర్చడం తప్ప విపక్షంపై విమర్శలు చేసే అవకాశం ఉండదు. విమర్శలు చేసినా దాని ప్రభావం తక్కువే. కేంద్రంలో బీజేపీ పదేండ్ల నుంచి అధికారంలో ఉన్నది. నిజానికి, విపక్షాలు చేసే విమర్శలకు సమాధానం చెప్పాల్సిన స్థానంలో బీజేపీ ఉంది. అంతే తప్ప తాను విమర్శించే పరిస్థితిలో లేదు. కానీ, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో వైఫల్యాలను, అమలుకు నోచుకోని హామీలను బీజేపీ అన్ని రాష్ట్రాల్లో ప్రచారం చేస్తున్నది. మహాత్మాగాంధీ స్థానంలోనే సర్దార్ పటేల్‌ను నిలిపిన బీజేపీకి కాంగ్రెస్ గుర్తులను చెరిపేసి కొత్త గుర్తులను తెరపైకి తీసుకురావడం పెద్ద కష్టమేమీ కాదు. ఏమైనా ఇబ్బందులు, విమర్శలు వస్తే తెలంగాణలో కాంగ్రెస్ మార్చిన గుర్తులు బీజేపీకి ఉపయోగపడతాయి. కేసీఆర్‌పై తీవ్రమైన వ్యతిరేకతతో కాంగ్రెస్ పేర్ల మార్పు కార్యక్రమాన్ని ముందటేసుకున్నది. అంతేతప్ప ఈ మార్పుల వల్ల తెలంగాణకు ఒరిగేదేమిటో ఎవరికీ తెలియదు. తనకు ధైర్యం, భవిష్యత్తుపై ఆశ ఉండాలని దేవుడిని అత్యంత బలవంతుడైన రూపంలో మనిషి రూపొందించుకున్నాడు. అందుకే, తనకు లేనటువంటి బంగారు కిరీటాలు, నాలుగు చేతులను దేవుళ్లకు ఉన్నట్టు భావించాడు. శక్తివంతుడైన దేవుడు తనను కాపాడుతాడనేది మనిషి నమ్మకం. అదే విధంగా భరతమాతను, తెలుగుతల్లిని వివిధ రాష్ట్రాలవాళ్లు తమ మాతలను రూపొందించుకున్నారు. కాంగ్రెస్ వాదన, కాంగ్రెస్ అనుకూల కవుల వాదన ప్రకారం సగటు పేద మహిళలా తెలంగాణ మాత విగ్రహం ఉండాలనుకుంటే.. భారతమాత కూడా పేద మాతగానే ఉండాలి కదా? వాస్తవానికి, భారతమాత కిరీటం, బంగారు ఆభరణాలతోనే ఉంది కదా? ఆరు దశాబ్దాల కాంగ్రెస్ పాలనలో దేశంలోని 80 శాతం మంది ఇంకా దారిద్ర్యరేఖకు దిగువనే ఉన్నారు. 80 కోట్ల కుటుంబాలకు ఇప్పటికీ కేంద్రం సబ్సిడీ బియ్యం ఇస్తున్నది. కాంగ్రెస్ వాదన ప్రకారం ఇప్పుడున్న భరతమాత స్థానంలో నిరుపేద మహిళను భరతమాతగా ఎంపిక చేసుకోవాలేమో! రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనకు ఇంకా నాలుగేండ్లు మిగిలి ఉన్నాయి. మహిళలందరినీ కోటీశ్వరులను చేస్తామని ముఖ్యమంత్రి, మంత్రులు పదే పదే చెప్తున్నారు. ఇప్పుడు మామూలుగా ఉన్న తెలంగాణ తల్లి కొత్త విగ్రహం స్థానంలో నాలుగేండ్ల తర్వాత కోటీశ్వరురాలైన తెలంగాణ తల్లి విగ్రహాన్ని తెస్తారా? ఏటా జీడీపీ లెక్కలు వస్తాయి. ఆ లెక్కలను బట్టి తెలంగాణ తల్లి రూపానికి మార్పులు చేస్తారేమో? కొందరు కవులకు కోటి రూపాయలు, హైదరాబాద్‌లో 300 గజాల భూమి నజరానాగా ప్రకటించారు. అయితే, 'ఒకవైపు సాంస్కృతిక విధ్వంసానికి పాల్పడుతూ మరోవైపు నజరానాలా?' అని ప్రముఖ కవి నందిని సిధారెడ్డి ఆ పురస్కారాన్ని తిరస్కరించారు. మరో కవి సుద్దాల అశోక్ తేజ మాత్రం కొత్త విగ్రహంలో తన తల్లి రూపం కనిపించిందని మురిసిపోయారు. ఈ నేపథ్యంలో 'తెలంగాణ ఉద్యమంలో అశోక్ తేజ ఎక్కడ?' అని కొందరు ప్రశ్నిస్తున్నారు. తెలంగాణ ఉద్యమం ఉధృతంగా సాగుతున్న రోజుల్లో చంద్రబాబు నివాసంలో సుద్దాల చాలాసార్లు కనిపించారు. టీడీపీ ప్రచారానికి పాటలు రాశారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత కూడా 'తలుపులు మూసి రాష్ట్రాన్ని విభజిస్తారా?' అని టీడీపీ కోసం ఆయన పాటలు రాశారు. పాటలు రాయడం ఆయన వృత్తి. అయితే, కాంగ్రెస్ ప్రభుత్వ చర్య తెలంగాణ కవుల మధ్య చిచ్చుపెట్టినట్టు అయింది. నజరానాల వల్ల ప్రభుత్వం ఆశించిన ప్రయోజనం కన్నా వ్యతిరేక ప్రభావమే ఎక్కువ కలుగుతుంది. అక్బర్ రోడ్ వంటి పేర్ల మార్పుతో బీజేపీ ఏ ప్రయోజనమైతే ఆశించిందో అది ఆ పార్టీకి దక్కింది. పేర్ల మార్పుపై కాంగ్రెస్ ఎంత వ్యతిరేకిస్తే బీజేపీకి అంత లాభం అది ఫలితాల్లో కనిపించింది కూడా. కానీ, తెలంగాణలో కాంగ్రెస్ చేస్తున్న ఈ పేర్ల మార్పుతో రేవంత్ రెడ్డి ఇగో సంతృప్తి పడవచ్చు. అంతిమంగా కాంగ్రెస్‌కే నష్టదాయకం. పైగా ఈ అంశం దేశవ్యాప్తంగా అన్ని చిహ్నాల మార్పునకు బీజేపీకి ఉపయోగపడుతుంది. కాంగ్రెస్ వాదన, కాంగ్రెస్ అనుకూల కవుల వాదన ప్రకారం సగటు పేద మహిళలా తెలంగాణ మాత విగ్రహం ఉండాలనుకుంటే.. భరతమాత కూడా పేద మాతగానే ఉండాలి కదా? వాస్తవానికి, భారతమాత కిరీటం, బంగారు ఆభరణాలతోనే ఉంది కదా? ఆరు దశాబ్దాల కాంగ్రెస్ పాలనలో దేశంలోని 80 శాతం మంది ఇంకా దారిద్ర్యరేఖకు దిగువనే ఉన్నారు. 80 కోట్ల కుటుంబాలకు ఇప్పటికీ కేంద్రం సబ్సిడీ బియ్యం ఇస్తున్నది. కాంగ్రెస్ వాదన ప్రకారం ఇప్పుడున్న భరతమాత స్థానంలో నిరుపేద మహిళను భరతమాతగా ఎంపిక చేసుకోవాలేమో!

# ఎనిమిది సెకండ్లూ మనసు నిలవడం లేదు





తరాలు మారేకొద్దీ మనుషుల ఆలోచనా సరళిలో ఊహించని పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. ఏ కాలంలో అయినా లోకం పోకడే మనిషి మనుగడను ప్రభావితం చేస్తుంటుంది. సినిమాలు, నవలలు ఆ తరంపై మంచి-చెడు ప్రభావాలు చూపించాయి. ఈ తరానికి వచ్చే సరికి సోషల్ మీడియా ఉచ్చు బిగుసుకుంది. ఈ డిజిటల్ వలయాన్ని ఛేదించి జయకేతనం ఎగురవేస్తున్న విజేతలూ ఉన్నారు. 'నెట్'లో చిక్కుకొని బయటికి రాలేకపోతున్న వాళ్లూ ఉన్నారు. సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతున్న నయా జమానా ఆలోచనా విధానం ఎలా ఉందంటే.. నేటి యువత రోజులో కనీసం ఆరేడు గంటలు సోషల్ మీడియాకు అంకితమవుతుంది. ఇన్నేసి గంటలు సెల్‌తో కాలక్షేపం చేయడం వల్ల వాళ్లకు ఒనగూరేదేమిటి? అన్నది అంతుచిక్కని ప్రశ్న. వందలో పాతిక మంది ప్రయోజనం పొందితే! ముప్పాతిక మంది ఒత్తిడికి గురవుతున్నారని అమెరికాలోని స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీ నిర్వహించిన సర్వేలో వెల్లడైంది. మల్టీటాస్కింగ్ ఈ జనరేషన్ విజయ సూత్రంగా చెబుతున్నది. అరుదైన ఈ కళను వాళ్ల ప్రయోజనానికి ఉపయోగించుకుంటున్నారు అంటే మనం పప్పులో కాలేసినట్టే! ఈతరం ఎంత తెలివి మీరిందంటే.. వారి తెలివితేటలను వీలైనంత ప్రతికూలంగా ఉపయోగిస్తుండటమే బాధాకరం. ఒకే బ్రౌజింగ్‌లో ఐదేసి ట్యాబ్‌లు ఓపెన్ చేసి.. తీరికలేకుండా వాటితో కాలక్షేపం చేస్తున్నారంటే.. వీళ్ల మల్టీటాస్కింగ్ ఎటు దారితీసేదో అర్థం చేసుకోవచ్చు. చదువుల్లో నేటి పిల్లలు వాళ్ల పెద్దల కన్నా ముందుంటున్నారు. ఆలోచనలను పక్కదారి పట్టించే అంశాలు చుట్టూ ఎన్ని ఉన్నా.. చదువుల్లో మాత్రం కాస్త పద్ధతిగానే ఉంటున్నారని సర్వే సారాంశం. అయితే, చదివేస్తే ఉన్నమతి పోయిందన్న నానుడి వీళ్లకు బాగా నప్పుతుందని కూడా సర్వేకారులు అభిప్రాయపడుతున్నారు. మార్కులు కొల్లగొట్టడంలో, ర్యాంకులు సాధించడంలో ముందుంటున్న జెన్ జీ.. తాము చదివిన అంశాలపై లోతైన అవగాహన కలిగి ఉండటం లేదట. క్యాంపస్ దాటొచ్చాక పట్టాలు చేతపట్టి ఉద్యోగాన్వేషణ చేయడం ఈతరానికి అస్సలు నచ్చని అంశాల్లో ఒకటి. కాలేజీ రోజుల నుంచే వాళ్లు స్వయం ప్రతిపత్తి కోరుకుంటున్నారు. అందుకు తగ్గట్టు రకరకాల స్టార్టప్ ఐడియాలు తమ అమ్ములపొదిలో భద్రపరుచుకుంటున్నారు. ఇలా ఆలోచించేవాళ్లు దాదాపు 72శాతం వరకూ ఉంటున్నారట. తమ స్టార్టప్‌ను స్టార్ట్ చేయడానికి అవసరమైన మూలధనం సమకూర్చుకోవడానికి కొందరు ఉద్యోగాలు చేస్తున్నారు. వాళ్ల ఐడియాను అమలు చేయడానికి సరైన ఇన్వెస్టర్ దొరికే వరకే కొలువులో కుదురుగా ఉంటున్నవారు మరికొందరు. మొత్తంగా ఉద్యోగం జీవిత లక్ష్యం కాదన్న భావనలోనే చాలామంది ఉంటున్నారు. నేటి యంగ్ తరంగాలు సోషల్ మీడియాపై చూపిస్తున్న ఆసక్తి ఇతర అంశాల్లో కనబర్చడం లేదని సర్వేకారులు చెబుతున్నారు. సామాజిక మాధ్యమాలు మినహా మరే ఇతర విషయంపైనా గరిష్ఠంగా ఎనిమిది సెకండ్ల కన్నా ఎక్కువ సేపు దృష్టి నిలపడం లేదట. ఆర్థిక విషయాల్లోనూ నేటి తరం కాస్త ఏమరుపాటుగా వ్యవహరిస్తున్నది. సంపాదన మార్గాలను అన్వేషించకముందే.. ఖర్చు చేసే దారులు కనిపెడుతున్నారట. అయితే, సంపాదనలో ఉన్నవాళ్లు మాత్రం దానిని జాగ్రత్త చేయడంలో బుద్ధిగా వ్యవహరిస్తున్నారట. ఈతరం మొహమాటాలకు తావు ఇవ్వడం లేదు. పదిమందితో కలవడం మంచిదనే భావన చాలామందిలో ఉంది. అయితే, చాలా పరిచయాలు డిజిటల్ ప్లాట్‌ఫామ్స్ వేదికగానే పురుడుపోసుకున్నవే కావడం విశేషం. ఎదుటివారిని బుట్టలో వేసుకునేందుకు తమకు లేని తెలివితేటలను ప్రదర్శించడానికి కూడా వీళ్లు వెనుకాడటం లేదట.

## పుట్ట గొడుగులు.. పుట్టెడు మేలు



శీతాకాలంలో వచ్చే అనేక ఆరోగ్య సమస్యలకు పుట్టగొడుగులు చెక్ పెడతాయని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. రోగనిరోధక శక్తిని పెంచడంతోపాటు గుండె, జీర్ణ సమస్యలు, మధుమేహం వంటి దీర్ఘకాలిక సమస్యల నుంచి పుట్టగొడుగులు కాపాడతాయి. ఈ చలికాలం పుట్టగొడుగులతో రకరకాల పదార్థాలు చేసుకొని, ఆరగించినట్లయితే.. రుచితోపాటు ఆరోగ్యాన్నీ పొందొచ్చు. పుట్టగొడుగుల్లో యాంటి ఆక్సిడెంట్లు, బీటా %-% గ్లూకాన్ వంటి పోషకాలు ఎక్కువ. ఇవి రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తాయి. చలికాలంలో ఎదురయ్యే ఇన్‌ఫెక్షన్ల నుంచి పోరాడే శక్తినిస్తాయి. ఇందులో ఉండే సెలీనియం లాంటి శక్తివంతమైన యాంటి ఆక్సిడెంట్లు.. శరీరంలోని ఫ్రీరాడికల్స్‌ను తగ్గిస్తాయి. వీటిల్లో కేలరీలు, కొలెస్ట్రాల్ తక్కువగా ఉంటాయి. ఫలితంగా, గుండె జబ్బుల నివారణలో కీలకంగా పనిచేస్తాయి. మానసిక ఒత్తిడి, కీళ్ల నొప్పులు, మధుమేహం లాంటి దీర్ఘకాలిక సమస్యల నుంచి పుట్టగొడుగులు గట్టెక్కిస్తాయి. పుట్టగొడుగుల్లో లభించే పాలీశాకరైడ్స్.. శరీరంలో క్యాన్సర్ కణాల పెరుగుదలను నిరోధిస్తాయని వివిధ పరిశోధనల్లో వెల్లడైంది. ముఖ్యంగా.. రొమ్ము క్యాన్సర్, ప్రొస్టేట్, పెద్దపేగు క్యాన్సర్ నుంచి కాపాడటంలో పుట్టగొడుగులు ముందుంటాయి. సోడియం తక్కువగా ఉండటంతో కొలెస్ట్రాల్ స్థాయులను తగ్గించడంలోనూ ముందుంటాయి. బరువు తగ్గించేందుకు, జీర్ణ సమస్యల నుంచి బయట పడేందుకూ పుట్టగొడుగులు సాయపడుతాయి. పేగుల ఆరోగ్యాన్ని కాపాడి.. జీర్ణ సమస్యల నుంచి విముక్తికల్పిస్తాయి. మష్రూమ్స్‌లో రిబోఫ్లేవిన్, నియాసిన్, పాంటోథినిక్ యాసిడ్‌లు, విటమిన్లూ.. ఎక్కువే! ఇవి జీవక్రియ ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో కీలకంగా వ్యవహరిస్తాయి.

## ట్రంప్ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి అమెజాన్ భారీ విరాళం



అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి, మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే. వచ్చే ఏడాది జనవరి 20వ తేదీన అమెరికాకు 47వ అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేయబోతున్నారు. ఈ నేపథ్యంలో ట్రంప్ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి భారీగా విరాళాలు అందుతున్నాయి. ఇప్పటికే మెటా సీఈవో మార్క్ జుకర్‌బర్గ్.. ట్రంప్‌కు 1 మిలియన్ డాలర్లు అంటే రూ.8.3 కోట్లు విరాళంగా ఇచ్చిన విషయం తెలిసిందే. తాజాగా ఈ జాబితాలోకి ప్రముఖ ఇ-కామర్స్ ప్లాట్‌ఫామ్ అమెజాన్ వచ్చి చేరింది. ట్రంప్ ప్రమాణ స్వీకార నిధికి అమెజాన్ 1 మిలియన్ డాలర్లు విరాళం ఇచ్చేందుకు సిద్ధమైంది. అంతేకాదు కంపెనీ తన ప్రైమ్ వీడియో సర్వీస్ లో కార్యక్రమాన్ని కూడా ప్రసారం చేయనున్నట్లు అమెజాన్ ప్రతినిధి గురువారం తెలిపారు. ఇందుకోసం అమెజాన్ మరో 1 మిలియన్ డాలర్లు ఖర్చు చేయనున్నట్లు తెలిపారు. వచ్చే వారం అమెజాన్ వ్యవస్థాపకులు జెఫ్ బెజోస్ ట్రంప్‌తో సమావేశం కానున్నట్లు తెలుస్తోంది.

# పెట్టుబడుల వరద



డాటా సెంటర్లలోకి రెండేండ్లలో 100 బిలియన్ డాలర్లు: సీబీఆర్ఈ

న్యూఢిల్లీ, డిసెంబర్ 14: పెట్టుబడులను ఆకర్షించడంలో డాటా సెంటర్లు దూసుకుపోతున్నాయి. 2027 నాటికి డాటా సెంటర్ల విభాగంలోకి 100 బిలియన్ డాలర్ల మేర పెట్టుబడులు వచ్చే అవకాశం ఉన్నదని సీబీఆర్ఈ అంచనావేస్తున్నది. అలాగే డాటా సెంటర్ల కెపాసిటీ 2070 మెగావాట్లకు చేరుకుంటుందని తెలిపింది. ప్రస్తుతం 1,255 మెగావాట్ల స్థాయిలో ఉన్న డాటా సెంటర్ల సామర్థ్యం..ఈ ఏడాది చివరినాటికి 1,600 మెగావాట్లకు చేరుకుంటుందని తెలిపింది. గడిచిన ఆరేండ్లలో 60 బిలియన్ డాలర్ల పెట్టుబడులను ఆకర్షించిన దేశీయ డాటా సెంటర్ల విభాగం..వచ్చే మూడేండ్లలో 100 బిలియన్ డాలర్లకు చేరుకోనున్నదని సీబీఆర్ఈ సౌత్ ఆసియా ప్రైవేట్ లిమిటెడ్ తాజాగా విడుదల చేసిన నివేదికలో వెల్లడించింది. ప్రస్తుతం 19 మిలియన్ చదరపు అడుగుల విస్తీర్ణంలో డాటా సెంటర్లు నిర్వహిస్తుండగా, వచ్చే ఏడాది చివరినాటికి ఇది 31 మిలియన్ చదరపు అడుగులకు చేరుకునే అవకాశం ఉన్నదని పేర్కొంది. అలాగే 475 మెగావాట్ల డాటా సెంటర్లు నిర్మాణ దశలో ఉన్నాయని, వచ్చే కొన్ని నెలల్లో ఇవి అందుబాటులోకి రాబోతున్నాయని తెలిపింది. బీఎఫ్ఎస్ఐ, టెక్నాలజీ, టెలికం రంగాల నుంచి డాటా సెంటర్లకు డిమాండ్ ఉంటుందని తెలిపింది.

**అంతర్జాతీయ సంస్థలు కూడా..**


దేశీయ డాటా సెంటర్లలోకి అంతర్జాతీయ సంస్థలు భారీగా పెట్టుబడులు పెట్టాయి. వీటితోపాటు రియల్ ఎస్టేట్ డెవలపర్లు, ప్రైవేట్ ఈక్విటీ ఫండ్లు కూడా భారీగా నిధులుచొప్పించడానికి సిద్ధమవుతున్నాయి. డాటా సెంటర్ల నిర్వహణలో ముంబై తొలిస్థానం నిలిచింది. ఆ తర్వాతి క్రమంలో చెన్నై, ఢిల్లీ-ఎన్సీఆర్, బెంగళూరులు ఉన్నాయి.

## టాప్-5 సంస్థల ఎం-క్యాప్ రూ.1.13 లక్షల కోట్లు వృద్ధి భారీగా లబ్ధి పొందిన భారతీ ఎయిర్‌టెల్

గతవారం దేశీయ స్టాక్ మార్కెట్లలో ట్రేడింగ్ ముగిసిన తర్వాత బీఎస్ఈ లిస్టెడ్ కంపెనీల్లో టాప్-10 సంస్థల్లో ఐదు సంస్థల మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.1,13,117.17 కోట్లు వృద్ధి చెందింది. భారతీ ఎయిర్‌టెల్ భారీగా లబ్ధి పొందగా, రిలయన్స్ ఇండస్ట్రీస్, ఎల్ఐసీ నష్టపోయాయి. గతవారం బీఎస్ఈ ఇండెక్స్ సెన్సెక్స్ 623.07 పాయింట్లు, ఎన్ఎస్ఈ సూచీ నిఫ్టీ 90.5 పాయింట్లు వృద్ధి చెందాయి. భారతీ ఎయిర్ టెల్ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.47,836.6 కోట్ల వృద్ధితో రూ.9,57,842.40 కోట్లకు చేరుకున్నది. ఇన్ఫోసిస్ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.31,826.97 కోట్లు పెరిగి రూ.8,30,387.10 కోట్లకు చేరుకున్నది. హెచ్డీఎఫ్సీ బ్యాంక్ రూ.11,887.78 కోట్లు పుంజుకుని రూ.14,31,158.06 కోట్ల వద్ద స్థిర పడింది. ఐసీఐసీఐ బ్యాంకు ఎం-క్యాప్ రూ.11,760.8 కోట్ల లబ్ధితో 9,49,306.37 కోట్లకు చేరింది. టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) ఎం-క్యాప్ రూ.9,805.02 కోట్లు పుంజుకుని రూ.16,18,587.63 కోట్లకు చేరుకున్నది. మరోవైపు, రిలయన్స్ ఇండస్ట్రీస్ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.52,031.98 కోట్ల పతనంతో రూ.17,23,144.70 కోట్ల వద్ద నిలిచింది. భారతీయ జీవిత బీమా సంస్థ (ఎల్ఐసీ) ఎం-క్యాప్ రూ.32,067.73 కోట్ల నష్టంతో రూ.5,89,869.29 కోట్ల వద్ద ముగిసింది. హిందూస్థాన్ యూనీ లివర్ ఎం-క్యాప్ రూ.22,250.63 కోట్లు పతనమై రూ.5,61,423.08 కోట్లకు చేరుకున్నది. ఎస్బీఐ ఎం-క్యాప్ రూ.2,052.66 కోట్లు, ఐటీసీ ఎం-క్యాప్ రూ.1,376.19 కోట్లు కోల్పోయాయి. గతవారం ట్రేడింగ్ ముగిసిన తర్వాత టాప్-10 సంస్థల్లో రిలయన్స్ మొదటి స్థానంలో కొనసాగుతున్నది. తర్వాతీ స్థానాల్లో టీసీఎస్, హెచ్డీఎఫ్సీ బ్యాంకు, భారతీ ఎయిర్ టెల్, ఐసీఐసీఐ బ్యాంక్, ఇన్ఫోసిస్, ఎల్ఐసీ, హిందూస్థాన్ యూనీ లివర్, ఎస్బీఐ, ఐటీసీ నిలిచాయి.

# పెట్టుబడుల వరద

డాటా సెంటర్లలోకి రెండేండ్లలో 100 బిలియన్ డాలర్లు: సీబీఆర్ఈ



పెట్టుబడులను ఆకర్షించడంలో డాటా సెంటర్లు దూసుకుపోతున్నాయి. 2027 నాటికి డాటా సెంటర్ల విభాగంలోకి 100 బిలియన్ డాలర్ల మేర పెట్టుబడులు వచ్చే అవకాశం ఉన్నదని సీబీఆర్ఈ అంచనావేస్తున్నది. అలాగే డాటా సెంటర్ల కెపాసిటీ 2070 మెగావాట్లకు చేరుకుంటుందని తెలిపింది. ప్రస్తుతం 1,255 మెగావాట్ల స్థాయిలో ఉన్న డాటా సెంటర్ల సామర్థ్యం..ఈ ఏడాది చివరినాటికి 1,600 మెగావాట్లకు చేరుకుంటుందని తెలిపింది. గడిచిన ఆరేండ్లలో 60 బిలియన్ డాలర్ల పెట్టుబడులను ఆకర్షించిన దేశీయ డాటా సెంటర్ల విభాగం..వచ్చే మూడేండ్లలో 100 బిలియన్ డాలర్లకు చేరుకోనున్నదని సీబీఆర్ఈ సౌత్ ఆసియా ప్రైవేట్ లిమిటెడ్ తాజాగా విడుదల చేసిన నివేదికలో వెల్లడించింది. ప్రస్తుతం 19 మిలియన్ చదరపు అడుగుల విస్తీర్ణంలో డాటా సెంటర్లు నిర్వహిస్తుండగా, వచ్చే ఏడాది చివరినాటికి ఇది 31 మిలియన్ చదరపు అడుగులకు చేరుకునే అవకాశం ఉన్నదని పేర్కొంది. అలాగే 475 మెగావాట్ల డాటా సెంటర్లు నిర్మాణ దశలో ఉన్నాయని, వచ్చే కొన్ని నెలల్లో ఇవి అందుబాటులోకి రాబోతున్నాయని తెలిపింది. బీఎఫ్ఎస్ఐ, టెక్నాలజీ, టెలికం రంగాల నుంచి డాటా సెంటర్లకు డిమాండ్ ఉంటుందని తెలిపింది.

**అంతర్జాతీయ సంస్థలు కూడా..**

దేశీయ డాటా సెంటర్లలోకి అంతర్జాతీయ సంస్థలు భారీగా పెట్టుబడులు పెట్టాయి. వీటితోపాటు రియల్ ఎస్టేట్ డెవలపర్లు, ప్రైవేట్ ఈక్విటీ ఫండ్లు కూడా భారీగా నిధులుచొప్పించడానికి సిద్ధమవుతున్నాయి. డాటా సెంటర్ల నిర్వహణలో ముంబై తొలిస్థానం నిలిచింది. ఆ తర్వాతి క్రమంలో చెన్నై, ఢిల్లీ-ఎన్సీఆర్, బెంగళూరులు ఉన్నాయి.

# గోల్డ్ ర్యాలీకి బ్రేక్



ఈ ఏడాది జోరుగా పెరిగిన బంగారం ధరలు.. వచ్చే ఏడాదిలో మాత్రం నెమ్మదించవచ్చుని చెప్తున్నది ప్రపంచ స్వర్ణ మండలి .మునుపెన్నడూ లేనివిధంగా దేశంలో పసిడి ధర ఈ సంవత్సరం అక్టోబర్‌లో ఆల్‌టైమ్ హైకి చేరిన విషయం తెలిసిందే. తులం 24 క్యారెట్ (99.9 స్వచ్ఛత) పుత్తడి రేటు గరిష్ఠంగా రూ.82,400 పలికింది. అయితే అక్టోబర్ ఆఖరుదాకా పరుగులు పెట్టిన గోల్డ్ రేట్లు.. గత నెలన్నర (45 రోజులు)గా పడుతూ.. లేస్తూ.. సాగుతున్నాయి. ఈ నేపథ్యంలో డబ్ల్యూజీసీ తాజా అంచనాలు సైతం ప్రస్తుత మార్కెట్ తీరుకు అనుగుణంగానే ఉన్నాయి. కొత్త ఏడాదిలోనూ మార్కెట్ ట్రెండ్ ఇదే రీతిలో ఉండవచ్చున్న అభిప్రాయాన్ని 2025 ఔట్‌లుక్‌లో వ్యక్తం చేసింది.

**30 శాతానికిపైగానే..**

ఈ ఏడాది మొదలు ఇప్పటిదాకా దేశీయ మార్కెట్‌లో బంగారం ధరలు 30 శాతానికిపైగా పుంజుకున్నాయి. సెంట్రల్ బ్యాంకులు, ముఖ్యంగా పీపుల్స్ బ్యాంక్ ఆఫ్ చైనా బంగారం కొనుగోళ్లకు పెద్దపీట వేసింది. ఆర్బీఐ సైతం గోల్డ్ రిజర్వులకు అత్యంత ప్రాధాన్యాన్నిస్తున్న సంగతి విదితమే. అలాగే రష్యా-ఉక్రెయిన్ యుద్ధం, ఇజ్రాయెల్-హమాస్ పోరు, ఫెడ్ రిజర్వ్ ద్రవ్య విధానం వంటివి స్టాక్ మార్కెట్లను కుంగదీశాయి. ఫలితంగా మదుపరులు తమ పెట్టుబడుల రక్షణార్థం ప్రత్యామ్నాయ మార్గమైన పసిడి వైపు చూశారు. దీంతో ఈ ఏడాది గోల్డ్ మార్కెట్‌లో డిమాండ్ ఊహించనివిధంగా పెరిగిపోయింది. ఇది ధరలను పరుగులు పెట్టించింది. మరోవైపు పండుగ సీజన్లు, పెండ్లిళ్ల సీజన్ కొనుగోళ్లు కూడా కలిసొచ్చాయి.

**ఇదీ సంగతి..**

బంగారం ధరలు వచ్చే ఏడాది ఈ స్థాయిలో పెరగకపోవచ్చుని డబ్ల్యూజీసీ తాజాగా పేర్కొన్నది. జీడీపీ వృద్ధిరేటు, ద్రవ్యోల్బణం వంటి అంశాలు గోల్డ్ మార్కెట్ క్రయవిక్రయాలను ప్రభావితం చేయవచ్చుని అంటున్నది. జనవరిలో అమెరికాకు రాబోయే నూతన అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకునే నిర్ణయాలు వాణిజ్య యుద్ధాలకు తెర లేపవచ్చన్న ఆందోళనల్ని కనబర్చింది మరి. పరస్పర సుంకాలతో మదుపరులు, కొనుగోలుదారులు మార్కెట్‌కు దూరం కావచ్చుని, దీంతో ఆయా దేశాల జీడీపీ, విపణిలో డిమాండ్ పడిపోవచ్చుని హెచ్చరించడం గమనార్హం. కానీ ఇప్పటికైతే బంగారం ధరలు అంతర్జాతీయంగా గరిష్ఠ స్థాయిల్లోనే కదలాడుతున్నాయి. ఔన్స్ 2,700 డాలర్ల సమీపంలో ఉన్నది. ఇక గోల్డ్‌మన్ సాచ్స్ గ్రూప్ వచ్చే ఏడాది ఆఖర్లో 3,000 డాలర్లకు పోవచ్చుంటున్నది. యూబీఎస్ ఏజీ అంచనా 2,900 డాలర్లుగా ఉన్నది.

**మరో రూ.1,000 డౌన్**

బంగారం ధరలు శనివారం మరింత తగ్గుముఖం పట్టాయి. హైదరాబాద్‌లో 24 క్యారెట్ 10 గ్రాములు రూ.980 దిగి రూ.77,890గా నమోదైంది. 22 క్యారెట్ రూ.900 పడిపోయి రూ.71,400 పలికింది. మార్కెట్‌లో డిమాండ్ పడిపోవడమే కారణమని వ్యాపారులు చెప్తున్నారు. కాగా, శుక్రవారం కూడా ధరలు బాగా తగ్గిన విషయం తెలిసిందే. ఢిల్లీలో ఒక్కరోజే 24 క్యారెట్ తులం రూ.1,400 క్షీణించింది. ఇక వెండి కిలో ధర ఏకంగా రూ.4,200 పతనమై రూ.92,800 వద్దకు పరిమితమైంది. ఈ ఏడాది కిలో ధర లక్షా 2 వేల రూపాయల ఆల్‌టైమ్ హైని తాకినది తెలిసిందే.

## సుజుకి ఈ-విటారా నుంచి టయోటా అర్బన్ క్రూయిజర్ ఈవీ జనవరిలో భారత్ మార్కెట్లో ఆవిష్కరణ




ప్రముఖ కార్ల తయారీ సంస్థ టయోటా కిర్లోస్కర్.. బ్రిటన్ మార్కెట్లో తన అర్బన్ క్రూయిజర్ ఈవీ కారును ఆవిష్కరించింది. సుజుకి మోటార్స్ ఈ-విటారా బ్యాడ్జితో రూపుదిద్దుకున్నదీ అర్బన్ క్రూయిజర్ ఈవీ. ఈ ఏడాది ప్రారంభంలో సుజుకి ఈ-విటారా ఆవిష్కరించారు. టయోటా, మారుతి సుజుకిల నుంచి వస్తున్న రెండు ఎలక్ట్రిక్ ఎస్‌యూవీ కార్లు వచ్చేనెలలో భారత్ ఎక్స్ పోలో ప్రదర్శించనున్నారు. మారుతి సుజుకి, టయోటా మధ్య టెక్నాలజీ మార్పిడి ఒప్పందం ఉన్న సంగతి తెలిసిందే. సుజుకి ఈవీఎక్స్ కాన్సెప్ట్ ఆధారంగా రూపుదిద్దుకున్నదే టయోటా అర్బన్ క్రూయిజర్ ఈవీ. గుజరాత్ లోని మారుతి సుజుకి ప్లాంట్ లో టయోటా అర్బన్ క్రూయిజర్ ఈవీ / సుజుకి ఈ విటారా తయారవుతాయి. తొలుత భారత్ మార్కెట్లో మారుతి సుజుకి తన ఈ-విటారా కారును ఆవిష్కరిస్తుంది. అటుపై టయోటా తన అర్బన్ క్రూయిజర్ ఈవీ కారును మార్కెట్లోకి తీసుకొస్తుంది. అర్బన్ క్రూయిజర్ ఈవీ, ఈ-విటారా కార్లు బ్యాటరీ ఎలక్ట్రిక్ వెహికల్స్ (బీఈవీ) డెడికెటేడ్ ప్లాట్ ఫామ్ ఆధారంగా రూపుదిద్దుకున్నాయి. హై ఓల్టేజ్ భాగాల నుంచి రక్షణ కల్పిస్తూ ఈ రెండు కార్లను నిర్మించారు. టయోటా అర్బన్ క్రూయిజర్ ఈవీ కారు స్లీక్ ఫ్రంట్, ఎల్ఈడీ డీఆర్ఎల్స్ , ఎల్ఇడీ టెయిల్ ల్యాంప్స్ తోపాటు ఎల్ఈడీ హెడ్ ల్యాంప్స్, మస్క్యులర్ ఫ్రంట్ అండ్ రేర్ బంపర్లు, 18/19 అంగుళాల వీల్స్ ఉంటాయి. బ్లాక్ రూఫ్ తోపాటు డ్యుయల్ టోన్ ఆప్షన్లతో వస్తోంది టయోటా అర్బన్ క్రూయిజర్ ఈవీ. టయోటా అర్బన్ క్రూయిజర్ ఈవీ ఇంటిగ్రేటెడ్ 10.25 అంగుళాల డిజిటల్ ఇన్‌స్ట్రుమెంట్ ప్యానెల్, 10.1 అంగుళాల టచ్ స్క్రీన్ ఇన్ఫోటైన్ మెంట్, వైర్ లెస్ చార్జర్, జేబీఎల్ ప్రీమియం ఆటో సిస్టమ్, 360-డిగ్రీ కెమెరా అండ్ సన్ రూఫ్, ప్రీ కొల్లిషన్ సిస్టమ్, అడాప్టివ్ క్రూయిజ్ కంట్రోల్, లేన్ డిపార్చర్ అల్టర్, లేన్ కీప్ అసిస్ట్ తదితర అడాస్ సేఫ్టీ ఫీచర్లు ఉంటాయి. సింగిల్ చార్జింగ్ తో 500 కిమీ దూరం ప్రయాణిస్తుందని భావిస్తున్నారు. దీని ధర సుమారు రూ.19 లక్షల (ఎక్స్ షోరూమ్) నుంచి ప్రారంభం కానున్నది.

## యూపీఐపై క్రెడిట్ లైన్ ఎలా వాడుకోవాలో తెలుసా?



రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ).. తమ తాజా ద్వైమాసిక ద్రవ్యపరపతి విధాన సమీక్షలో యూనిఫైడ్ పేమెంట్ ఇంటర్‌ఫేస్ (యూపీఐ)పై కస్టమర్లకు 'ప్రీ-శాంక్షన్డ్ క్రెడిట్ లైన్' సౌకర్యాన్ని కల్పించేందుకు స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులకూ అనుమతిచ్చింది. నిజానికి గత ఏడాది సెప్టెంబర్‌లోనే యూపీఐపై క్రెడిట్ లైన్ సదుపాయం మొదలైంది. అయితే ఇప్పటిదాకా షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంకుల్లోనే ఆ సేవలు అందుబాటులో ఉన్నాయి. కానీ ఇప్పుడు చిన్నతరహా బ్యాంకులైన స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులకూ ఆర్బీఐ ఈ వీలు కల్పించింది. ఈ నిర్ణయం యూపీఐ యూజర్లకు మరింత కలిసి రానున్నది. త్వరలోనే ఇందుకు సంబంధించి స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులకు విధివిధానాలను ఆర్బీఐ ప్రకటించనున్నది. కాగా, అసలు ఈ యూపీఐపై 'ప్రీ-శాంక్షన్డ్ క్రెడిట్ లైన్' అంటే ఏమిటి? ఎలా ఈ సౌకర్యాన్ని రుణగ్రహీతలు పొందవచ్చో తెలుసుకుందాం.

**ఇదీ సంగతి..**

నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్పీసీఐ) వివరాల ప్రకారం 'ప్రీ-శాంక్షన్డ్ క్రెడిట్ లైన్ ఆన్ యూపీఐ' అనేది ఆర్బీఐ విజన్‌కు అనుగుణంగా అభివృద్ధిపర్చిన ఓ సరికొత్త ఆర్థిక వెసులుబాటు. దీనిద్వారా బ్యాంకుల నుంచి వ్యక్తులు, వ్యాపారులు తక్షణ రుణాలను పొందవచ్చు. యూపీఐ ద్వారా లావాదేవీల కోసం ఈ రుణాలను వెంటనే వినియోగించుకోవచ్చు. అయితే యూపీఐ యాప్స్ ద్వారా క్రెడిట్ లైన్ సౌకర్యాన్ని వినియోగించుకోవాలనుకుంటే ముందు గా మీకు సేవింగ్స్ ఖాతా (యూపీఐ యాప్స్‌కు లింకై ఉన్న సేవింగ్స్ అకౌంట్) గల బ్యాంక్ నుంచి ఆమోదం పొందాలి. ఇందుకోసం ఓ అప్లికేషన్‌ను బ్యాంక్‌లో సమర్పించాలి. అప్పుడు బ్యాంక్ మీ అర్హత, ఆదాయం, క్రెడిట్ స్కోర్, రుణ చరిత్రను పరిశీలిస్తుంది. ఈ క్రమంలో ఆదాయం, గుర్తింపు, చిరునామా, ఇతరత్రా అవసరమైన డాక్యుమెంట్లను బ్యాంక్‌కు సమర్పించాల్సి ఉంటుంది. అన్నింటినీ పరిశీలించిన తర్వాత బ్యాంక్ ఆమోదిస్తే మీకు క్రెడిట్ లైన్ సౌకర్యం లభిస్తుంది. అవసరం ఉన్నప్పుడు దీన్ని ఉపయోగించుకోవచ్చు.

**ఎలా లింక్ చేసుకోవాలి?**

ఎన్పీసీఐ వెబ్‌సైట్ ప్రకారం తొలుత గూగుల్ ప్లే స్టోర్ నుంచి యూపీఐ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలి. ఒకవేళ మీ స్మార్ట్‌ఫోన్‌లో ఇప్పటికే ఫోన్‌పే, గూగుల్ పే, పేటీఎం తదితర యూపీఐ యాప్‌లు ఉన్నైట్టైతే మళ్లీ ఏ డౌన్‌లోడ్‌లూ అవసరం లేదు. ఉదాహరణకు ఫోన్‌పేలోకి లాగిన్ అయిన తర్వాత పైన కుడివైపు చివర్లో కనిపించే రౌండ్ బాక్స్‌లో ఉన్న కొశ్చన్ మార్క్‌పై క్లిక్‌చేస్తే ఓ కొత్త పేజీ ఓపెన్ అవుతుంది. అందులో ప్రొఫైల్ అండ్ పేమెంట్స్ ఆప్షన్ ఉంటుంది. దానిపై క్లిక్‌చేసి పేమెంట్స్ మెథడ్స్‌ను ఎంచుకోవాలి. అందులో మీకు యూపీఐ క్రెడిట్ లైన్ ఆప్షన్ ఉంటుంది. దాన్ని ఎంచుకొంటే మీకు క్రెడిట్ లైన్ సౌకర్యాన్ని కల్పించిన బ్యాంక్ కనిపిస్తుంది. దానిపై క్లిక్‌చేసి పిన్ నెంబర్ ద్వారా పేమెంట్స్‌ను పూర్తి చేయవచ్చు. అలాగే అమెజాన్, ఫ్లిప్‌కార్ట్, ఫోన్‌పే తదితర యాప్‌ల ద్వారా కూడా బై నౌ-పే లేటర్ సదుపాయాలు లభిస్తున్నాయి.

**గుర్తుంచుకోండి..**

ఈ క్రెడిట్ లైన్ రీపేమెంట్స్.. బ్యాంకునుబట్టి ఒక్కో రకంగా ఉంటాయి. అలాగే మీ ఖాతాలో నగదు నిల్వలు లేకపోయినా రుణం ద్వారా మీ అవసరాలను యూపీఐ పేమెంట్స్‌తో చేసుకుంటున్నందున దీనికి వడ్డీరేట్లు కూడా ఎక్కువే ఉంటాయి. ఇక అప్రమత్తంగా లేకపోతే సైబర్ మోసాలకూ తావుంటుంది.

printed , published and owned by DR.B.ANILKUMAR ,@ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO : 2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079 , cell : 7702866885 ,vijethatelugudaily@gmail.com